# ఐక్య ఉపాధ్యాయ

విద్యా విషయక మాసపత్రిక

**ఫిబ్రవరి - 2017**

సంపుటి- 43 సంచిక : 02


## సంపాదక వర్గం


**ఎన్.కుమార్ రాజా**

ప్రధాన సంపాదకులు

**ఐ.వెంకటేశ్వరరావు**

**పి.బాబురెడ్డి**

**టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు**

**సిహెచ్.శ్రీహరి**


## ఈ సంచికలో...


| | |
|---|---|
| జాతీయం అంతర్జాతీయం | - 04 |
| ప్రైవేటీకరణ దిశగా .... | - 05 |
| విద్యారంగానికి నిరాశ మిగిల్చిన... | - 06 |
| అసర్ రిపోర్టు - 2016 | - 07 |
| ఎస్టిఎఫ్ఐ జాతీయస్థాయి .... | - 08 |
| మున్సిపల్ ఉపాధ్యాయుల .... | - 09 |
| మాతృభాషను కాపాడుకుందాం | - 10 |
| గ్రూప్ ఇన్సూరెన్స్ స్కీమ్.... | - 11 |
| పిల్లలు లెక్కలు ఎలా .... | - 13 |
| ముఖ్యమైన ప్రాతినిధ్యాలు | - 15 |
| కవితలు | - 16 |
| ఫ్యాప్టో ధర్నాలు | - 17 |
| ప్రశ్నోత్తరాలు | - 19 |
| సమస్యలపై ప్రాతినిధ్యాలు | - 22 |
| సదస్సు-సమావేశాలు | -23 |
| ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం | - 26 |
| భవన ప్రారంభోత్సవాలు | -28 |
| మైనేని వర్ధంతి సభలు | - 29 |
| సావిత్రీబాయిపూలే జయంతి | - 31 |
| ప్రభుత్వఉత్తర్వులు | - 34 |



| | | | |
|---|---|---|---|
| దశాబ్దిచందా | : | ₹ | 1250-00 |
| 5 సం॥ చందా | : | ₹ | 650-00 |
| సం॥ చందా | : | ₹ | 150-00 |
| విడిప్రతి | : | ₹ | 15-00 |

**Union Bank Online**
**A/c No. 346402010025027**
**IFSC Code : UBINO534641**

**ఐక్య ఉపాధ్యాయ**

యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారి వీధి,
గవర్నర్‌పేట, విజయవాడ-520002

Ph.No. : 0866-2573763

Website: www.aputf.org

E-mail: ikyopadhyaya1975@gmail.com


# ఉద్యమ నాయకులను ఎమ్మెల్సీలుగా ఎన్నుకొందాం

రాష్ట్ర శాసనమండలిలో 2 ఉపాధ్యాయ, 3 పట్టభద్రుల నియోజక వర్గాలకు మార్చి 9న ఎన్నికలు జరుగనున్నాయి. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల్లో విద్యారంగం పట్ల, ఉపాధ్యాయుల సమస్యల పట్ల స్పష్టమైన అవగాహన కలిగి, పరిష్కారానికి నిజాయితీతో పనిచేసే వారినే ఎమ్మెల్సీలుగా ఎన్నుకోవాల్సిన అవసరం ఉంది.

విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘాలు నిర్వహించే పోరాటాల వాణిని ప్రభుత్వానికి నేరుగా విన్పించేందుకు మండలిని వేదికగా చేసుకోవాలని యుటియఫ్ భావించింది. ఉపాధ్యాయ నియోజక వర్గాలతోపాటు, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం లేని లోటు తీర్చేందుకు పట్టభద్రుల నియోజకవర్గంలో సైతం ప్రాతినిధ్యం సాధించాలని నిర్ణయించింది. ఆ మేరకు 2007 నుండి జరిగిన ఎన్నికల్లో యుటియఫ్ బలపరచిన అభ్యర్థులు టీచర్ ఎమ్మెల్సీలుగా, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీలుగా గెలుపొంది ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్‌గా ఏర్పడి శాసనమండలిలో అన్ని వర్గాల సమస్యల పరిష్కా రానికి ఎంతో ఉత్తేజంగా పనిచేశారు. సంఘాలు చేసిన పోరాటాలకు అండగా నిలిచారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా, ఎవరు ముఖ్యమంత్రిగా ఉన్నా శాసనమండలిలో ప్రతిభావంతంగా వాదించారు. అవసరమైనప్పుడు ప్రభుత్వాలను నిలదీశారు.

2009లో వేలాది ప్రమోషన్స్ సాధించడం, అప్రెంటీస్ సర్వీస్‌కు పెన్షన్, నోషనల్ ఇంక్రిమెంట్స్ సాధన, అప్రెంటీస్ విధానం రద్దుకై పోరాటం, గిరిజన, మున్సిపల్ పాఠశాలలకు పోస్టుల మంజూరు, మున్సిపల్ టీచర్లకు 010 హెడ్‌తో జీతాలు, సర్వీస్‌రూల్స్ కొరకు యుటియఫ్ చేసిన కృషితోపాటు పిడిఎఫ్ ఎమ్మెల్సీల కృషి ప్రధానంగా ఉంది. క్లస్టర్ స్కూల్స్ విధానాన్ని వ్యతిరేకించి ఐదుగురు టీచర్లతో మోడల్ ప్రైమరీ వ్యవస్థ ఏర్పాటుకు కృషి చేశారు. ఉన్నత పాఠశాలలో అసంబద్ధమైన రేషనలైజేషన్, ప్రాథమికోన్నత పాఠశాలలు మూసివేసి రెండంచెల వ్యవస్థ ప్రవేశపెట్టాలనే ప్రతి పాదనలు వ్యతిరేకించి పాఠశాల విద్యారక్షణకు సంఘాలతో కలిసి నిలబడ్డారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో రెండు మీడియంలు ఉండాలని, మీడియం వారీగా స్టాఫ్ ప్యాట్రన్ కేటాయించాలని డిమాండ్ చేశారు.

టిఎన్ఐటి పరీక్షను వ్యతిరేకించి, సిసిఇ విధానం వల్ల పాఠశాలల్లో పెరిగిన భారం తొలగించి, ఆన్‌లైన్ అప్‌గ్రేడేషన్, పరీక్షా విధానంలో వచ్చిన మార్పులపై ఎప్పటికప్పుడు ప్రభుత్వాలతో ప్రాతినిధ్యాలు చేయడం, పండిట్, పిఇటిల అప్‌గ్రేడేషన్ సాధనకు ఎంతో కృషి చేశారు. అడ్‌హక్ రూల్స్‌తో ఎంఇఓ పోస్టులను బై ట్రాన్స్‌ఫర్ ద్వారా భర్తీ చేయాలనే ప్రతిపాదనలు ఆమోదింపజేయుటకు కృషి చేశారు. కాంట్రాక్టు లెక్చరర్ల సమ్మెకు అండగా నిలిచి, సమస్య పరిష్కారానికి కృషి చేశారు. కెజిబివి టీచర్లు, ఏపి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు, కాంట్రాక్టు లెక్చరర్లు, గురుకులాల ఉపాధ్యాయులు, యూనివర్శిటీ అధ్యాపకుల సమస్యలతో పాటు విద్యారంగంలో ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి శాసన మండలిని వేదికగా చేసుకొని శక్తిమేరకు పోరాడుతున్నారు.

ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు కనీస భద్రతను లేకుండా చేసిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు చేయాలని, గత శాసనమండలి సమావేశాల్లో వాయిదా తీర్మానాలతో ప్రభుత్వాన్ని నిలదీశారు. ఎమ్మెల్సీలుగా వారిని గెలిపించినందుకు మనకు అండగా మన వైపునిలిచి పోరాడారు.

పేదలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వని ప్రభుత్వాలు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు కోట్ల విలువచేసే ఇళ్ళ స్థలాలు కేటాయించగా నిజాయితీతో వాటిని తిరస్కరించిన వారు పిడిఎఫ్ ఎమ్మెల్సీలు మాత్రమే. అలాంటి వారిని గెలిపించినందుకు మన గౌరవాన్ని నిలబెట్టారు.

రాష్ట్రాల్లో శాసనమండలి పెద్దల సభ మేధావుల సభగా చూస్తారు. అలాంటి మండలిలో ఉపాధ్యాయులకు, పట్టభద్రులకు మాత్రమే ప్రత్యేక నియోజకవర్గాలు కేటాయించారు. అందుకే ఇవి మన ఎన్నికలు. ఉపాధ్యాయ సంఘాలుగా పోటీచేసే ఉద్యమ అభ్యర్థులనే గెలిపించిన చరిత్ర ఉద్యమాలది. చెన్నుపాటి లక్ష్మయ్య, శింగరాజు రామకృష్ణయ్య, వీణా విజయరామరాజు, మాణిక్యరావు, మాధవరావు, దాచూరి రామిరెడ్డి, మార్పు బాలకృష్ణమ్మ, కెఎస్ లక్ష్మణరావు, విఠపు బాలసుబ్రహ్మణ్యం, యండపల్లి శ్రీనివాసులురెడ్డి, బొడ్డు నాగేశ్వరరావు, నేటి రాము సూర్యా రావు వరకు విద్యారంగంలో కృషి చేసిన మేధావులు, ఉద్యమ నాయకులు.

ఇటీవల రాజకీయ నాయకులు కార్పోరేట్ శక్తుల కన్ను మన సీట్లపై పడింది. "ఎలాగైనా గెలవాలి - ఏమైనా చేస్తాం" అంటున్నారు. రహస్య సమావేశాలలో హామీల జల్లులు కురుస్తున్నాయి. అధికారిక సమావేశాలంటూ పిలిచి ఎన్నికల ప్రచారం చేస్తూ అధికార జులుం చూపుతున్నారు.

గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఇప్పటికి అమలు కాలేదు. ఫ్రెండ్లీ అంటూనే సమస్యలన్నీ దాటవేస్తున్నారు. సమస్యలు పరిష్కరించా మంటూ ఇచ్చిన ఉత్తర్వులు ఉపాధ్యాయుల మధ్య విభేదాలు సృష్టించేవిగా ఉన్నాయి తప్ప స్పష్టంగా పరిష్కార దిశగా లేవు.

అందుకే మనం అప్రమత్తంగా ఉండాలి. ఐక్యంగా ఉండాలి. ఎన్నికల వరాల జల్లు కాదు ఉత్తర్వులు కావాలి. ప్రభుత్వ విద్యారంగం బలపడాలి. అందుకు పోరాడాలి. మనకు అండగా శాసనమండలి వేదికగా ఉండాలి. అందుకే ఉద్యమ అభ్యర్థులను గెలిపించుకోవాలి.

# జాతీయం అంతర్జాతీయం

### మహారాష్ట్ర పాఠ్య పుస్తకంలో వరకట్నానికి వక్ర భాష్యం!

వరకట్నానికి కారణం అమ్మాయి అందవిహీనత, అంగవైకల్యం కారణమట. ఈ మాట తన నోటికి ఎలావస్తే అలా మాట్లాడే దారిన పోయే దానయ్య అన్నదికాదు. సాక్షాత్తూ మహారాష్ట్ర 12వ తరగతి పాఠ్య పుస్తకంలో పొందుపర్చబడింది. 12వ తరగతి సోషియాలజీ పుస్తకంలో "భారత దేశంలో ప్రధాన సామాజిక సమస్యలు" అనే చాప్టర్‌లో పై విధంగా రాసివుంది. వరకట్నానికి అనేక కారణాలుగా మతం, కులం, కుటుంబ గౌరవం లాంటివి చూపుతూ అమ్మాయి అందవిహీనత పెళ్ళికొడుకు వాళ్ళు ఎక్కువ కట్నం అడగడానికి కారణంగా వుంటూ వరకట్న సమస్య కొనసాగుతుందని చెప్పింది. "ఒక అమ్మాయి అందవిహీనంగా, అంగవైకల్యంతో వుంటే ఆమెకు పెళ్ళి చేయడం చాలా కష్టం. అందుకని వరకట్నం కొనసాగుతుంది" అని పాఠ్యపుస్తకం పేర్కొంది.

దేశంలో ముఖ్యంగా బిజెపి పాలిత రాష్ట్రాల్లో తన భావజాలాన్ని ఎలా చొప్పించి కలుషితం చేస్తూవుందో ఇదొక ఉదాహరణ.

### ఛత్తీస్‌గడ్ స్కూళ్ళకు టాబ్లెట్ పిసిలు

కేంద్ర మానవ వనరులశాఖ త్వరలో ఛత్తీస్‌గడ్‌లో ఉన్న పాఠశా లలకు 10వేల రూపాయలు విలువచేసి టాబ్లెట్ పిసిలు ఇవ్వబోతోంది. దీని ద్వారా టీచర్లు స్కూల్లో రోజువారీ జరిగే అనేక విషయాలను ఎప్పటికప్పుడు సెంట్రల్ సర్వర్‌కు అందించాల్సి వుంటు ంది. స్కూళ్ళ బలాలు, బలహీనతలు తెలు సుకోవడానికి ప్రయోగాత్మకంగా ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో మొదలు పెట్టబోతున్నట్లు స్కూల్స్ ఎడ్యుకేషన్ సెక్రటరీ అనిల్ స్వరూప్ తెలి పారు. టీచరు హాజరు, విద్యార్థుల హాజరు, మధ్యాహ్నభోజన పథకం తదితర అంశాలు నిరంతరం పరిశీలించడం జరుగుతుంది. టీచర్ ట్రైనింగ్ వీడియోలు, విద్యార్థుల పాఠ్యాంశాలకు చెందిన వీడియోలు కూడా ఇందులో పొందుపరుస్తారు. ఈ కార్యక్రమం ఛత్తీస్‌గడ్‌లో విజయవంతం అయితే దేశమంతా అమలు చేయనున్నట్లు తెలుస్తోంది.

### విద్యారంగ పరిరక్షణకై బ్రెజిల్ టీచర్ల సమ్మె పిలుపు

అధ్యక్షురాలు దిల్మారౌసెఫ్‌ను అక్రమ పద్ధతిలో పదవీచ్యుతుర్ని చేసిన ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసి, ప్రైవేట్‌పరం చేయడానికి జరిగే పరిణామాలను ప్రాథమిక, సెకండరీ ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యం వహించే సిఎన్‌టిఇ సంఘం మార్చి 17, 2017 నుండి సమ్మె పిలుపునిచ్చింది. సర్వీసు రంగాన్ని, ప్రభుత్వ కంపెనీలను ప్రైవేటీకరిస్తూ నయా ఉదారవాద అజెండాను శీఘ్రంగా అమలు పరుస్తోందని ఆ సంఘం ఆరోపించింది.

### ట్రంపోన్మాదం

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గద్దె ఎక్కీఎక్కగానే తీసుకొన్న నిర్ణయాలు గ్లోబు మీద ఒక పెద్ద సుడిగాలిని సృష్టించాయి. ముస్లీం మెజార్టీ దేశాలైన ఇరాన్, ఇరాక్, సిరియా, లిబియా, సూడాన్, యెమెన్, సోమా లియా నుండి ఎవ్వరూ అమెరికాకు రాకుండా తాత్కాలిక నిషేధం, 12 దేశాలతో కూడిన ట్రాన్స్ పసిఫిక్ ఒప్పందం నుండి వైదొలగడం, మెక్సికో బోర్డరుకు గోడ కట్టాలనడం, ఒబామా హెల్త్‌కేర్ రద్దు ఆలోచనలు అమెరికానే కాదు ప్రపంచాన్ని కలవర పెడుతున్నాయి. ముఖ్యంగా హెచ్-1బి వీసా జారీ విధానంలో సంస్కరణలు సాఫ్ట్‌వేర్ రంగాన్ని, అమెరికాలో వున్న సాఫ్ట్‌వేర్ నిపుణులను అయోమయంలో పడేస్తున్నాయి. అమెరికాకు పై చదువులకు వెళ్ళే విద్యార్థులను చదువులు ముగిసిన తరువాత 3 యేళ్ళ వరకూ అమెరికాలో వుండే వీలుండేది. రాబోవు ఉత్తర్వులు ఆ కాల పరిమితి కుదించబోవడంతో ప్రస్తుతం అమెరికాలో వున్న 1,65,918మంది విద్యార్థులు భవిష్యత్ ప్రణాళికలు దెబ్బతింటాయి.



మెక్సికో గోడ నిర్మించడం లాటిన్ అమెరికా దేశాలలో సంబంధాలు బలహీనపడతాయని మెక్సికో, బ్రెజిల్‌తోపాటు దక్షిణ అమెరికా దేశాల సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. ఈ వైఖరి కొలంబియా శాంతి క్రమానికి, క్యూబాతో తిరిగి సంబంధాలు నెలకొల్పడానికి విఘాతం కల్గిస్తుందని సమాఖ్య ప్రధానకార్యదర్శి ఎర్నెస్టో శాంసర్ పేర్కొన్నారు. ఈ చర్యలతో ట్రంప్‌కు తన దేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ టీచర్స్ (ఏఎఫ్‌టి) కూడా వలసదారుల పట్ల ట్రంప్ వైఖరిని తీవ్రంగా దుయ్య బట్టింది.

### మార్చి 9న ఎమ్మెల్సీ ఎన్నికలు

ఆంధ్రప్రదేశ్‌లో ఖాళీ అవుతున్న ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికల సంఘం ఫిబ్రవరి 6న షెడ్యూల్ విడుదల చేసింది. ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గం, ప్రకాశం-నెల్లూరు-చిత్తూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం మరియు ఉపాధ్యాయ నియోజకవర్గం, కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రుల నియోజకవర్గం మరియు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి.

#### ఎన్నికల షెడ్యూలు

| | | | |
|---|---|---|---|
| 1. | నోటిఫికేషన్ జారీ | - | 13 ఫిబ్రవరి 2017 |
| 2. | నామినేషన్ల దాఖలు | - | 20 ఫిబ్రవరి 2017 |
| 3. | నామినేషన్ల పరిశీలన | - | 21 ఫిబ్రవరి 2017 |
| 4. | నామినేషన్ల ఉపసంహరణ | - | 23 ఫిబ్రవరి 2017 |
| 5. | ఎన్నికల తేదీ | - | 09 మార్చి 2017 |
| 6. | పోలింగ్ | - | ఉ॥ 8 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు |
| 7. | ఓట్ల లెక్కింపు | - | 15 మార్చి 2017 |
| 8. | ఎన్నికల ప్రక్రియ పూర్తి | - | 18 మార్చి 2017 |

# ప్రైవేటీకరణ దిశగా జాతీయ విద్యా విధానం

జాతీయ విద్యావిధానం-2016 పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విద్యా విధానం గత విద్యా కమీషన్‌లు సాధించాలని చెప్పిన సార్వత్రిక విద్య లక్ష్యాలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది. భారత సమాజంలో వున్న ఆర్థిక, సామాజిక అంతరాలను తగ్గించే సాధనంగా వున్న విద్య యొక్క స్వభావం నుండి ఈ విద్యా విధానం ప్రక్కకు తొలిగింది. అంతిమంగా ప్రభుత్వ పెట్టుబడితో ప్రైవేట్ సంస్థలకు లాభాలను చేకూర్చే సరుకుగా విద్యను మార్చుడం కోసం పూర్తిస్థాయి కసరత్తు చేసింది. పాలకవర్గ నైజాన్ని పూర్తిస్థాయిలో వెల్లడించి మేము పేద ప్రజలవర్గం కాదు పెట్టుబడిదారుల వర్గం అని తేట తెల్లం చేశారు.



కె. నాగమల్లేశ్వర రావు
జిల్లా అధ్యక్షులు, గుంటూరు జిల్లా

**సామాజిక అంతరాలు పెంచడం**

భారత సమాజంలో ఇప్పటికీ కులం పేరుతో అణిచివేతకు గురి అయ్యేవర్గాలు వున్నాయి. మతం పేరుతో మైనార్టీలపై దాడులు, మహిళలపై వివక్ష కొనసాగుతున్నాయి. రాజ్యాంగం కల్పించిన హక్కులను బంగపరుస్తూనే వున్నారు. విద్యకు ఈ వర్గాలు దూరంగానే వున్నారు. ఈ అంతరాలను తగ్గించాల్సిన విద్యా విధానం మరింత పెంచే పద్ధతిలో సిఫార్సులు వున్నాయి.

- నాన్ డిటెన్షన్ విధానాన్ని 5వ తరగతి వరకు మాత్రమే కొన సాగించాలని, వెనుకబడిన విద్యార్ధులను వృత్తి విద్యా మార్గంలోకి పంపాలి.
- భిన్నమైన సామర్థ్యాల పేరుతో పిల్లలకు భిన్నమైన పాఠ్య ప్రణాళికలను రూపొందించాలి.
- 10వ తరగతి అనంతరం రెండు స్థాయిల (ఏ,బి గ్రేడు) విద్యను సిఫార్సు చేసింది.

ఈ సిఫార్సులు పెద్ద సంఖ్యలో ఎస్‌సి, ఎస్‌టి, ఓబిసి, ముస్లిం మరియు బాలికలు నియత విద్య నుండి అనియత విద్య లేదా వృత్తి విద్యవైపు నెడుతుంది. కొన్ని వర్గాలకే (వర్ణ వ్యవస్థ కాలం) విద్య అందించడం, మెజార్టీ వర్గాలకు విద్య నిరాకరించబడటం అనేది సామాజిక అంతరాలను పెంచడంతోపాటు పాలకవర్గాలకు అత్యంత ప్రీతిపాత్రమైన మను ధర్మ శాస్త్రాన్ని అందరిచేత ఒప్పించడం లక్ష్యంగా వున్నది. నాటికి ప్రైవేట్‌రంగం పెరుగుతుంది. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్స్ గమనించాల్సిన అవసరాన్ని ఈ విధానం ఎక్కడా ప్రస్తావించలేదు. రాజ్యాంగం కల్పించిన వికేంద్రీకరణ విధానానికి పూర్తి భిన్నంగా కేంద్రీకృత విధానాన్ని విద్యారంగంలో ప్రవేశపెట్టడం. ఈ విధానం లక్ష్యంగా వుంది.

- విద్యార్థి సంఘాలమీద ఆంక్షలను విధించింది.
- విద్యార్ధులు లేదా ఉపాధ్యాయులు లేదా ఇతర ఉద్యోగులు ఎవరైనా వారి యొక్క ప్రత్యేకమైన రాజకీయ లేదా ఆలోచ నలను చేయడానికి వీలులేదు.
- ప్రతిపాదించిన మార్పులకు వ్యతిరేకంగా జరిగే విద్యార్థి సంఘాల యొక్క న్యాయమైన అసమ్మతిని తెలిపే స్వేచ్ఛను షరతులు విధించడం ద్వారా ప్రజాస్వామ్యాన్ని హరించడాన్ని చట్టబద్ధం చేస్తుంది.
- ప్రజాస్వామ్య సహజ సూత్రమైన ప్రశ్నించేతత్వాన్ని ఆటంక పరిచి నిరంకుశత్వాన్ని పెంచుతున్నది.

**ప్రైవేట్ రంగానికి అనుకూలం**

బడ్జెట్‌లో విద్యకు 6% నిధులు కేటాయించాలని చెబుతూ మరొక ప్రక్క ప్రభుత్వ నిధులను ప్రైవేట్ రంగాన్ని పెంచడా నికి ఉపయోగించాలని చెబుతున్నది. ఆర్థిక వనరుల లేమితో కునారిల్లుతున్న ప్రభుత్వ పాఠశాలలను మూసివేసే స్పష్టమైన ఉద్దేశ్యంతోనే ప్రైవేట్ పాఠశాలల నిబంధనలను ప్రభుత్వ పాఠశాలలకు వర్తింపజేయాలని షరతు పెట్టారు.

- ఎటువంటి ప్రజాస్వామిక బాధ్యత లేకుండా ప్రైవేట్ సంస్థలను అభివృద్ధి చేయడం.
- మూల్యాంకనం, మదింపులో ప్రైవేట్ సంస్థల యొక్క జోక్యాన్ని పెంచడం

మితిమీరిన వ్యాపారీకరణ మరియు ప్రైవేటీకరణ ద్వారా ఉపేక్షించలేని సంక్షోభాన్ని విద్యారంగంలో తీసుకువస్తుంది. ప్రధానంగా పిపిపి (ప్రభుత్వ-ప్రైవేట్-భాగస్వామ్యం) పద్ధతిని చాలా వేగవంతంగా ప్రవేశపెట్టడం లక్ష్యంగా ఈ విద్యావిధానం రూపకల్పన చేయబడింది.

మౌలిక వసతులు కల్పించలేని ప్రభుత్వ పాఠశాలలను మూసివేస్తుంది.

**ఉన్నత విద్యారంగం నుంచి పూర్తిగా వైదొలగడం**

ప్రభుత్వ నిధులతో పనిచేసే విశ్వ విద్యాలయాలు కార్యక్రమాల నిర్వహణకు అయ్యే ఖర్చును తిరిగి వసూలు చేసుకొనే ప్రాతిపదికన అదనపు వనరులను పెంచుకోవడాన్ని ప్రోత్సహించాలి.

- మార్కెట్ ఆధారిత జీత భత్యాలతో పనిచేసే పార్ట్‌టైం మరియు కాంట్రాక్ట్ సిబ్బందిని నియమించుకోవాలి.
- ప్రభుత్వ అనుమతి లేకుండానే ఫీజులను పెంచుకోవచ్చు.
- వైద్య కళాశాలలను ప్రారంభించడానికి ప్రైవేట్‌రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రభుత్వ పెట్టుబడిని పెంచాలి.

ఉన్నత విద్యారంగంలో ఒక పద్ధతి ప్రకారం ప్రైవేట్ సంస్థలకు ర్యాంకులు ఇచ్చి వాటికి స్వతంత్ర ప్రతిపత్తినిస్తున్నాయి.

ఉన్నత విద్యను నియంత్రించడానికి సమగ్రమైన నూతన శాసన చట్టాన్ని సిఫార్సు చేసింది. యుజిసి, ఏఐసిటిఇ, ఎన్‌సిటిఇలను విలీనం చేసి ఉన్నత విద్యను కేంద్రీకరించేవైపు ఈ చట్టం వుండాలని సిఫార్సు చేసింది.

**ఆలోచన ఆధారిత పద్ధతి నుంచి ఫలిత ఆధారిత పద్ధతివైపు**

సరిపోని నిధులు, చాలని ఉపాధ్యాయులు, వసతులలేమి మరియు

# విద్యారంగానికి నిరాశ మిగిల్చిన 2017 కేంద్ర బడ్జెట్



పి. బాబురెడ్డి, యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి

కేంద్ర ఆర్థికమంత్రి అరుణ్‌జైట్లీ 2017 బడ్జెట్ ప్రతిపాదనలు ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టారు. బడ్జెట్‌లో విద్యకు కేటాయింపులు చెబుతున్న సందర్భంలో మొత్తం వివరాలు దాటేశారు. విద్యారంగానికి గత యేడాది రూ.73,599 కోట్లు కేటాయిస్తే ఈ సంవత్సరం రూ.79,686 కోట్లు మాత్రమే కేటాయించారు. ఎప్పటిలాగే ఈసారి బడ్జెట్‌లో ప్రాథమిక విద్యారంగానికి అన్యాయమే జరిగింది. 2030 నాటికి ప్రపంచంలో ఎదురులేని యువతశక్తిగా భారత్ ఎదుగుతుందని ప్రధాని పదేపదే చెబుతున్నారు. ఆ యువతే ఇప్పుడు ప్రాథమిక విద్యాభ్యాసం చేసే స్థాయిలో వుంది. ప్రాథమిక విద్యలో చేరినవారిలో 20% మంది మాధ్యమిక విద్యలోకి, వారిలో 34% మంది ఉన్నత విద్యలోకి ప్రవేశించడం లేదు. అందుకు అవసరమైన సౌకర్యాలు, ప్రోత్సహం అందించేలా విద్యారంగ కేటాయింపులు ఈ బడ్జెట్‌లో లేవు.

యుజిసిని సంస్కరించడం, కళాశాలలు, విశ్వవిద్యాలయాలకు ర్యాంకుల అధారంగా ఆర్థిక స్వయంప్రతిపత్తి కల్పించనున్నారు. ఇది విద్యకు సంబంధించి పలురంగాల్లో ఇప్పటికే ఉన్న అంతరాలను మరింత పెంచుతుంది. సిబిఎస్ఇ, ఏఐసిటిఇ లాంటి సంస్థల్ని ప్రక్కన్నపెట్టి ఎన్‌టిఏ లాంటి స్వయంప్రతిపత్తిగల సంస్థ ఏర్పాటు చేస్తారు. యుజిసిలో సంస్కరణలు తీసుకువస్తారు. 100 అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు, 350 ఆన్‌లైన్ కోర్సులు నెలకొల్పుతారు.

రాష్ట్రానికి ప్రకటించిన కేంద్ర విద్యాలయాలకు అరకొర నిధులతో కేటాయింపులు చేశారు. ఎయిమ్స్, వ్యవసాయ యూనివర్శిటీలకు ఈ యేడాది బడ్జెట్‌లో కేవలం పదుల కోట్లు కేటాయించి రాష్ట్రంపై వివక్ష చూపారు. కేంద్రీయ విశ్వవిద్యాలయానికి 10 కోట్లు, గిరిజన విశ్వవిద్యాలయానికి 20 కోట్లతో సరిపెట్టారు. ఈ లెక్కన వీటి నిర్మాణం ఎప్పటికి పూర్తి అవుతుందో తెలియదు.

యువతకు నైపుణ్య విద్య అందించేం దుకు రూ.4000/- కోట్ల రూపాయలు కేటాయించారు. ప్రస్తుతానికి 60 జిల్లాల్లో మాత్రమే వున్న ప్రధానమంత్రి కౌశల్య కేంద్రాలు (పిఎంకెకె) 600 జిల్లాలకు పెంచుతున్నట్లు తెల్పారు. అయితే మన విద్యా విధానమే యువతను నైపుణ్యరహితులను చేసేలా ఉంది. సంవత్సరాంతంలో విద్యార్థుల అభ్యసన ఫలితాలు గణించే ఒక వ్యవస్థను ప్రతిపాదించారు. అంటే పరీక్షల్లో సంస్కరణలు అన్నమాట. విద్యాపరంగా వెనుకబడిన 3.479 బ్లాకుల్లో కంప్యూటర్ ఆధారిత విద్య ఏర్పాటు చేస్తారు.

కొఠారీ కమీషన్ నుండి టిఎస్ సుబ్రహ్మణ్యం కమీషన్ వరకు జిఎన్‌పిలో 10% విద్యకు కేటాయింపు ప్రతిపాదించాయి. కానీ ఈ బడ్జెట్ అవేమీ పట్టించుకోలేదు. దేశంలో నిరుపేద విద్యార్థులు అధిక సంఖ్యలో వున్నారు. వారికి మంచి చదువు, దానితోపాటు మంచి ఆహారం, వైద్య సదుపాయం అవసరం. నవోదయ రెసిడెన్షియల్ విద్యా లయాలుగా అన్ని స్కూళ్ళను మార్చడం ద్వారా పై సమస్య పరిష్కరింప బడుతుంది. ఆ వైపున ఈ బడ్జెట్ ఏమీ ఆలోచించలేదు.

(5వ పేజీ తరువాయి)

## ప్రైవేటీకరణ దిశగా జాతీయ విద్యా విధానం

రాజకీయ జోక్యంతో అత్యధిక సంస్థలు "నాణ్యతా ప్రమాణాల క్షీణత" తో బాధపడుతున్నాయి. విద్య పరస్పర విరుద్ధమైన భావాలను వృద్ధి చేయడం కోసం కాకుండా ఆలోచనా ఆధారిత విధానం నుంచి ఫలిత ఆధారిత విధానం వైపు ఈ విద్యా విధానం మారుస్తుంది.

మన దేశ అవసరాలను తీర్చే విధంగా కాకుండా ర్యాంకుల మీద దృష్టి కేంద్రీకరించడంగా మార్చడం - ర్యాంకులు పొందలేని సంస్థలను మూసివేయడం.

### నాణ్యత నుండి నైపుణ్యం వైపు


స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సర్వసమానత్వం నిలకడగా సాధించే దృష్టిని కలిగి వుండటం, మంచి సమగ్రమైన పౌరులను తయారు చేయడం విద్య ప్రధాన లక్ష్యం. అంతేకాని విద్యార్థులలో సంకుచితమైన వృత్తి నైపుణ్యాలకు ఉద్దేశించినదికాదు. నైపుణ్య ఆధారిత ఉద్యోగులు ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం వంటి ఆదర్శాలు కోల్పోయే ప్రమాదం వుంది. నైపుణ్య శిక్షణకు ప్రాధాన్యత నివ్వడం ద్వారా విద్యాలయాలు పాలిటెక్నిక్‌లుగా మార్పు చేయబడతాయి. చూడగా నైపుణ్యం ఆధారిత అభ్యసనానికి ఇచ్చే ప్రాధాన్యత సంస్కృతం వైపుగా వెళ్ళేవిధంగా కనిపిస్తుంది. జాతీయ విద్యా విధానం 2016 సంస్కృత బాషను "జీవన విధానం"గా రూపొందించబడాలని, పాఠశాల మరియు విశ్వ విద్యాలయ స్థాయిలో మరింత సరళంగా అమలు చేయాలని చెప్పింది. అనేక భారతీయ బాషలు, సాహిత్య అభివృద్ధి గురించిన అంశాలు వదిలివేసి కేవలం సంస్కృతం గురించి మాత్రమే పత్రంలో చెప్పడం జరిగినది.

### ఉపాధ్యాయుల నియామకం - బాధ్యత

ఎన్ఇపి-2016 విద్యా విధానంలో ఉపాధ్యాయుని పాత్ర చాలా కీలకమైనదిగా గుర్తిస్తూనే మంచి విద్యార్థులను తయారు చేయడంలో వున్న లోపాలకు ఉపాధ్యాయులను బాధ్యులను చేయడం లాంటి వాటికి యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని చెప్పింది. ఫలిత ఆధారిత విధానాన్ని, ర్యాంకులు సాధించడానికి పోటీ సూత్రాన్ని వృద్ధి చేయడం ఉపాధ్యాయుల పనిగా వుండాలని కోరింది.

మరొకవైపు భవిష్యత్‌లో తాత్కాలిక మరియు పాక్షిక బోధకులను నియమించడానికి అనుమతి ఇవ్వడం బోధన బాధ్యతల మీద తీవ్ర ప్రభావం చూపుతుంది.

# అసర్ నివేదిక – 2016



ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సంస్థ దేశవ్యాప్తంగా సర్వేచేసి రూపొందించిన అసర్–2016 (Annual Status of Education Report) జనవరి 18న విడుదల అయింది. ఈ సంస్థ గత దశాబ్ద కాలంగా దేశంలో, రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితులపై సర్వే నిర్వహించి పలు అంశాలు వెలువరిస్తుంది. ప్రథమ్ సంస్థ 2016 వివిధ ఏజెన్సీల ద్వారా దేశవ్యాప్తంగా 589 జిల్లాలలో 17,473 గ్రామాలలో 3,50,323 కుటుం బాలలో, 5,62,305 మంది 3–16 సంుల వయస్సు గల బాలబాలికలను కలిసి ఈ నివేదికను రూపొందించింది. కాని దేశ వ్యాప్తంగా 707 జిల్లాల్లో 6,38,596 గ్రామాలు, అందులో 24,84,08,494 కుటుంబాలు, 20 కోట్లకుపైగా 3–16 సంులు వయస్సుగల పిల్లలు ఉన్నారు. కనుక ఈ నివేదికను సమగ్రమైనదిగా పేర్కొన లేము. అయినా దేశవ్యాప్తంగా పాఠశాల విద్యపై చేసిన సర్వేలోని పలు అంశాలను తెలుసుకుందాము.




**ఎన్.కుమార్ రాజా**
ఐక్యఉపాధ్యాయ
ప్రధాన సంపాదకులు


**పాఠశాలల్లో పిల్లల నమోదు :**

ప్రపంచంలోని అన్ని దేశాలు విద్యా వ్యవస్థలకు తీసిపోని విధంగా మన దేశంలో 6–14 సంుల వయస్సుగల పిల్లల నమోదు 96.9%గా ఉంది. ఇది అసర్–2014 నివేదికతో పోలిస్తే పెరిగింది. దేశవ్యాప్తంగా ప్రైవేట్ స్కూళ్ళలో పిల్లల నమోదు 2014తో పోలిస్తే మార్పులేదు. 6–14 సంుల పిల్లల నమోదు 2014లో 30.8%గా ఉంటే 2016లో 0.3% తగ్గి 30.5%గా ఉన్నది. అంటే ప్రైవేట్ పాఠశాలలపై మోజు కొద్దిగా తగ్గినట్లుగా భావించవచ్చు. ఈ పాఠశాలల్లో చేరుతున్న 11–14 సంులు వయస్సు బాలికల సంఖ్య పెరిగింది. బాలబాలికల నమోదు వ్యత్యాసం 2014లో 7.6% ఉండగా అది 6.9%కు తగ్గింది. కేరళ, గుజరాత్ రాష్ట్రాలలో ప్రభుత్వ పాఠశాలల్లో నమోదు గణనీయంగా పెరిగింది.

**పాఠశాలల్లో విద్యార్థుల నైపుణ్యాలు :**

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థి లలో పఠననైపుణ్యం పెరిగినట్లుగా ఈ నివేదిక పేర్కొన్నది. ప్రభుత్వ పాఠశాలల్లో 1–3 తరగతి విద్యార్థులలో చదివే నైపుణ్యం 2014 కన్నా 2016 పెరిగింది. పంజాబ్, ఉత్తరాఖండ, హర్యానా, ఛత్తీస్‌గడ్, గుజరాత్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ పెరుగుదల 7%గా ఉంది. 5వ తరగతి స్థాయిలో గతంలో పోలిస్తే మార్పులేదు. 8వ తరగతి స్థాయిలో ఈ నైపుణ్యం 1.6% తగ్గింది. ఇక దేశవ్యాప్తంగా గతంతో పోలిస్తే గణితంలో 3వ తరగతి విద్యార్థుల్లో 2.3% అభివృద్ధి ఉంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ అభివృద్ధి 3%గా ఉంది. పలు రాష్ట్రాలలో 5వ తరగతి విద్యార్థుల్లో గణితంలో పెద్దగా అభివృద్ధి లేదు. మణిపూర్, కర్నాటక, తెలంగాణ, రాష్ట్రాలలో 8వ తరగతి విద్యార్థులలో అభివృద్ధి 5%గా ఉన్నది. ఇక దేశవ్యాప్తంగా ప్రాథమిక తరగతుల్లోని విద్యార్థులు ఇంగ్లీషు చదవడంలో పెద్దగా అభివృద్ధి లేదు. ప్రాథమికోన్నత తరగతులలో కొంతమేరకు తగ్గుదల ఉంది.

**పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య హాజరు :**

ప్రభుత్వ పాఠశాలల్లో 60లోపు విద్యార్థులున్న పాఠశాలల సంఖ్య క్రమంగా పెరుగుతున్నది. దేశ వ్యాప్తంగా ప్రాథమిక పాఠశాలల్లో 2009లో 26.1% నుండి 2016కు 40%నికి పెరిగింది. ప్రాథమికోన్నత పాఠశాలల్లో 4.5% నుండి 8.9%కు పెరిగింది. సర్వే జరిగిన కాలంలో ప్రైమరీ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు దేశవ్యాప్తంగా సరాసరిన 71.4%గా ఉంది. అప్పర్ ప్రైమరీ పాఠశాలల్లో 73.2%గా ఉన్నది.

**పాఠశాలల్లో ఉపాధ్యాయుల సంఖ్య :**

దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత అధికంగా ఉన్నట్లు అసర్–2016 నివేదిక పేర్కొన్నది. దేశవ్యాప్తంగా పాఠశాలల్లో ఉన్న విద్యార్థుల సంఖ్యకనుగుణంగా తగినంత మంది టీచర్లు లేరు. సబ్జెక్టు వారి టీచర్ల కొరత ఉన్నత పాఠశాలల్లో అధికంగా ఉన్నట్లు నివేదికలో పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 60లోపు విద్యార్థులున్న పాఠశాలలు 26.5% ఉన్నాయి. ఇందుకు కారణం తగినంతమంది ఉపాధ్యాయుల లేకపోవడమే. ఏకోపాధ్యాయ పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడు 5 తరగతులకు 24 సబ్జెక్టులు బోధించవలసి రావడం పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడంపై ప్రభావం పడుతుంది.

**పాఠశాలల్లో మౌలిక వసతులు :**

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన క్రమంగా పెరుగుతున్నట్లు నివేదిక తెలిపింది. 2016లో నిర్వహించిన సర్వేలో 68.7% పాఠశాలలకు మరుగుదొడ్ల సౌకర్యం ఉంది. బాలికలకు ప్రత్యేకంగా 61.9% మరుగుదొడ్లు ఉన్నాయి. ఇక త్రాగునీటి వసతి క్రమంగా పాఠశాలల్లో తగ్గుటం ఆశ్చర్యం కలిగిస్తున్నది. 2014లో దేశవ్యాప్తంగా 75.6%గా ఉంటే 2016కు 74.1%కు తగ్గింది. కంప్యూటర్ విద్య పాఠశాలల్లో కునారిల్లుతున్నది. దేశవ్యాప్తంగా కేవలం 20% పాఠశాలల్లో మాత్రమే కంప్యూటర్‌లు ఉన్నాయి. అయితే కేరళలో 89%, గుజరాత్ 75.2%, మహారాష్ట్ర 55.1%, తమిళనాడులలో 57.3% పాఠశాలల్లో కంప్యూటర్లు విద్యార్థులకు అందుబాటులో ఉండటం ప్రత్యేకత.

ఎస్‌టిఎఫ్ఐ జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ కన్వెన్షన్ తీర్మానం

# కామన్ స్కూల్ ద్వారా సార్వత్రిక విద్య

స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని మాల్వాంకర్ హాలు నందు జనవరి 30వ తేదీన జాతీయ స్థాయి ఎడ్యుకేషన్ కన్వెన్షన్ జరిగింది. సదస్సుకు ఎస్‌టిఎఫ్ఐ ఆలిండియా అధ్యక్షులు అబిజిత్ ముఖర్జీ అధ్యక్షత వహించారు. అధ్యక్షోపన్యాసంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యావిదానం -2016 ద్వారా దేశంలోని విద్యా మూలాలను సమూలంగా మార్చివేసి ప్రస్తుత విధాలకు స్వస్తి పలకాలని చూస్తుందన్నారు. ప్రజలహక్కుగా ఉండాల్సిన విద్యను మార్కెట్ వస్తువుగా మార్చేసి సెక్యులర్ మరియు డెమోక్రటిక్ విలువకు స్థానం లేకుండా చేస్తుందన్నారు. విద్యలో మత భావాలను చొప్పించడం ద్వారా దేశ లౌకిక పునాదులకు భంగం కలిగిస్తుందన్నారు. విద్యా ద్వారా సమానత్వం, సాంఘిక న్యాయం, సమైక్యత వంటి లక్ష్యాలకు తూట్లు పొడుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పోరేటీకరణ,కేంద్రీకరణ, కమ్యూనలైజేషన్‌ను ఎస్‌టిఎఫ్ఐ వ్యతిరేకిస్తుందన్నారు.

ప్రధాన వక్తగా పాల్గొన్న ఆర్‌టిఏ ఆలిండియా ఫోరం ప్రిసీడియమెంబర్ ప్రొఫెసర్ మధు ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ విద్యారంగ పరిస్థితులను వివరించారు. 1948వ సంవత్సరంలో క్యాబ్ కమిటి దేశంలోని బాల బాలికలందరికీ విద్యను ప్రభుత్వమే అందించాలని సిఫార్సు చేసిందన్నారు. 1966 కొఠారీ కమీషన్ సిఫారసుల ద్వారా దేశ భవష్యత్తును విద్యాభివృద్దే నిర్దేశిస్తుందని నొక్కి చెప్పారు. బాలబాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలి అని సూచించిందన్నారు. దేశవ్యాప్తంగా కామన్ స్కూల్ సిస్టమ్ అమలు చేయాలని సిఫారస్సు చేసిందన్నారు. 5 దశాబ్దాలు గడిచినా నేటికీ అమలు కాలేదన్నారు. కామన్ స్కూల్స్ లేకుండా దేశంలో ప్రజలంతా మేధోసంపత్తితో కూడిన విజ్ఞాన వంతులు కాలేరన్నారు. ప్రతి బాలుడు, బాలికకు తాను కలెక్టర్, ఇంజనీర్, డాక్టర్, లాయర్, టీచర్ కావాలనే కలలు కనే హక్కు ఉంటుందని పిల్లల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే అన్నారు. విద్యను వ్యాపార వస్తువుగా మార్చేస్తే బాల బాలికల కలలు ఎలా సాకారమవుతాయని ప్రశ్నించారు. పిల్లలో నైపుణ్యాభివృద్ధి విద్య ద్వారానే సాధ్యం అన్నారు. 10 సంవత్సరాల వయస్సు వచ్చేసరికి పిల్లలకు కుటుంబపరమైన వ్యాపారపరమైన పనులు చేయిస్తున్నారని అన్నారు. 14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు ఎటువంటి పనులు అప్పగించకుండా సమాజం, ప్రభుత్వం చూడాలని అన్నారు.

చైనా, జర్మనీ, జపాన్, పిన్‌లాండ్ వంటి దేశాలు మాతృభాషలో కెజినుండి పిజి వరకు విద్యను బోధిన చేస్తుంటే భారతదేశంలో మాత్రం ఇంగ్లీషు భాషపై ఉన్న వ్యామోహంతో మాతృభాషలను నిర్లక్ష్యం చేస్తున్నాయని అన్నారు. అమెరికా వంటి దేశాలలో అధ్యక్షుడు కుమార్తె, కుమారుడు ప్రభుత్వం పాఠశాలకు పంపిస్తుంటే అటువంటి పరిస్థితి భారత దేశంలో ఉందా అని ప్రశ్నించారు. మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి పౌష్టికాహారం అందడం లేదని పిల్లలు అందరికీ పాలు, గుడ్డు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 2014-15 సం॥ బడ్జెట్ లో కేంద్ర ప్రభుత్వం లక్షా ఇరవై తొమ్మిదివేల కోట్లు కార్పోరేట్ల సంస్థలకు పన్ను రాయితీ ఇచ్చిందని, కోట్ల మంది విద్యార్థులు ప్రయోజనం కలిగించే విద్యారంగానికి మాత్రం 49 వేల కోట్లు కేటాయించిందన్నారు. ఈ కేటాయింపులు చూస్తే విద్య పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధి అర్థం అవుతుందన్నారు.

కెజి టు పిజి ఉచిత నిర్బంధ విద్యను దేశంలోని బాల బాలికలకు అందించాలనే స్లోగన్ పేరుతో శిక్షా సంఘర్ష యాత్ర దేశ వ్యాప్తంగా 400 జిల్లాల్లో నిర్వహించినట్లు తెలిపారు. ఆయా రాష్ట్రాల్లో అనేక ఉపాధ్యాయ అధ్యాపక విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు తోడ్పాటును అందించాయని అన్నారు. దేశంలో 6% మంది మాత్రమే ఉన్నత విద్యకు చేరుతున్నారన్నారు. ఏ దేశం అయినా కామన్ స్కూల్ సిస్టమ్ అమలు చేయకుండా సార్వత్రిక విద్య సాధ్యం కాదన్నారు. వైద్య రంగంలో క్యూబా అనుసరిస్తున్న విధానాలు, విద్యా రంగంలో పిన్‌లాండ్ అనుసరిస్తున్న విధానాలు ప్రపంచ దేశాలకు ఆదర్శం అన్నారు. విద్యా వైద్యం ప్రయివేటీకరణ, వ్యాపారీకరణ కాకుండా దేశంలోని అన్ని వర్గాలు సంఘటితం అయి కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కేరళ విద్యాశాఖా మంత్రి రవీంద్ర సదస్సు ముగింపు ఉపన్యాసం ఇస్తూ విద్యారంగంలో కేరళ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దేశ వ్యాప్తంగా అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్ర కార్యదర్శులు కె.ఎస్.ఎస్ ప్రసాద్, షేక్ సాబ్జీ, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ప్రధాన కార్యదర్శులు వి.కామేశ్వరరావు, బి.గోపీమూర్తి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి నరసింహరావు, జిల్లా నాయకులు వి.కనక దుర్గ, సిహెచ్ పట్టాభిరామయ్య, ఈ. శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

(7వ పేజీ తరువాయి)

## అసర్ నివేదిక-2016

అసర్ నివేదికను సమగ్రంగా విశ్లేషిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు బాగా ఉన్నట్లు కనిపిస్తున్నది. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, తరగతికి ఒక గది, తరగతికి ఒక ఉపాధ్యాయుడు, అరకొరగా ఉన్న మౌలిక వసతులు, కంప్యూటర్ విద్యలేని పాఠశాలలు, త్రాగు నీరు లేని పాఠశాలలు పాఠశాల విద్యారంగంపై ఎటువంటి దుష్పరి ణామాలు చూపుతున్నా యో స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు పెరగడానికి కారణాలు అర్థం చేసుకొన వచ్చును. ఈ నివేదికలో పేర్కొన్న వెనుకబడిన అంశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టి చిత్తశుద్దితో అమలు చేయవలసి ఉన్నది.

ముఖ్యంగా మన రాష్ట్రంలో ఉన్న బడిఈడు బాలికల సంఖ్యకు సరిపడ పాఠశాలల సంఖ్యను పెంచి, విద్యాహక్కు చట్టంలో పేర్కొన్న ఉపాధ్యాయ విద్యార్థి నిష్పత్తి మేరకు ఉపాధ్యాయులను నియమించా ల్సిన అవసరం ఎంతైన ఉన్నది. రాష్ట్రంలో విద్యారంగ అభివృద్ధికి, పేద, బడుగు మధ్యతరగతి వర్గాల పిల్లలకు విద్య ప్రభుత్వ రంగంలోనే అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టినట్లయితే పాఠశాల విద్యారంగంలో మంచి ఫలితాలు సాధించవచ్చు.

# మున్సిపల్ ఉపాధ్యాయుల రాష్ట్ర సదస్సు

ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గుంటూరు ఎన్‌జిఓ కళ్యాణమండపంనందు 2017 ఫిబ్రవరి 5న యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అధ్యక్షతన మున్సిపల్ టీచర్ల రాష్ట్ర సదస్సు జరిగింది. సదస్సులో పాల్గొన్న ఉపాధ్యాయుల నుద్దేశించి ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టుమెంట్ విడుదలచేసిన మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్సును సమగ్రంగా మార్పుచేయాలని డిమాండ్ చేశారు.

ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనమండలి పిడిఎఫ్ ఫ్లోర్ లీడర్ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టు మెంట్‌కు మున్సిపల్ పాఠశాల విద్య మీద సరైన దృక్పథం లేకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ ఉపాధ్యాయుల జీతాలు విద్యాశాఖ బడ్జెట్ నుండి జీతాలు చెల్లిస్తున్నందున విద్యాశాఖతో సమన్వయంతో వ్యవహరించటానికి విద్యా శాఖలో అమలు చేస్తున్న నిబంధనల అమలు డిఎంఏలో ప్రత్యేక విద్యా పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటుచేసి డైరెక్టరేట్‌లో డైరెక్టర్ స్థాయి అధికారిని, జిల్లాలో మున్సిపల్ విద్య పర్యవేక్షణకు జిల్లా విద్యా శాఖాధికారి, కార్పోరేషన్ స్థాయిలో డివైఇఓ పోస్టు, మున్సిపాలిటీలో ఎంఇఓ పోస్టులు మంజూరు చేయాలన్నారు.



మున్సిపాలిటీ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాలల పద్ధతులను ఏక పక్షంగా అమలుచేసే అధికారం ప్రభుత్వానికెక్కడుంది అని ప్రశ్నించారు. మున్సిపల్ విద్యను బలోపేతం చేయటానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాలలోని నిపుణులతో కమిటీ వేసి సమూలంగా చర్చించి సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణీకరణ చాలా వేగంగా జరుగుతూ పట్టణ జనాభా పెరుగుతున్న ప్పటికీ 20 సం॥ల నుండి నూతనంగా పాఠశాలలు ప్రారంభించలేదని, పెరిగిన జనాభాకనుగుణంగా పాఠశాలలు నూతనంగా ప్రారంభించాలని, సక్సెస్ పాఠశాలల్లో పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ సెస్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి గురించి విడుదల చేసిన నివేదికలో పట్టణాలలో మానవ అభివృద్ధి అతి తక్కువగా వున్నదని నివేదిక విడుదల చేసిందని అన్నారు. పట్టణ పేద ప్రజలందరికి నాణ్యమైన విద్య అందించకుండా మానవ అభివృద్ధి సాధ్యంకాదన్నారు. ప్రజాస్వామ్యంలో పౌరసంఘాలు, ప్రజా సంఘాలు, ప్రతి పక్షాలు ప్రజల పక్షనా మాట్లాడుతాయని వాటిని పరిగణనలోకి తీసుకోవాలనే స్పృహతో ముఖ్యమంత్రి, మంత్రులు వ్యవహరించాలని హితవు చెప్పారు. నియంతలా వ్యవహరించిన నేతలు మిగులుతారన్న వాస్తవాన్ని గుర్తించాలన్నారు. చరిత్రలో చరిత్ర హీనులుగా మిగిలిన వాస్తవాలకు గుర్తించాలన్నారు.

రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ టీచర్ల సమస్యలపై చర్చా పత్రం ప్రవేశపెడుతూ 7.12.2016కు ముందు మున్సిపాలిటీలో నియమింపబడిన టీచర్లు అదే మున్సిపాలిటీలో పదవి విరమణ వరకు కొనసాగించాలని అంగీకారం వున్న టీచర్లకు మాత్రమే ఇతర మున్సిపాలిటీలకు బదిలీ చేయాలన్నారు. కార్పొరేషన్, మున్సిపాలిటీలకు అంతర బదిలీలకు అవకాశం కల్పించాలన్నారు. మున్సిపల్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోస్టులను గెజిటెడ్ హోదా కల్పించి డ్రాయింగ్ మరియు మంజూరు అధికారాలు కల్పిం చాలన్నారు. జిపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఉన్నత పాఠశాలల్లోని లాంగ్వేజ్ పండిట్, పిఇటి పోస్టులన్నిటిని అప్‌గ్రేడ్ చేసి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు, ఇంగ్లీషు రెండు మీడియంలు కొనసాగించాలన్నారు.

సదస్సులో రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, కె.విజయగౌరి, కోశాధికారి కె.సంజీవరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్.కుమార్‌రాజా, ప్రచురణల కమిటీ చైర్మన్ ఎన్.తాండవకృష్ణ, జిల్లా నాయకులు ఎం.హనుమంతరావులు మాట్లాడారు. జిల్లాల నుండి ప్రతినిధులు పాల్గొని చర్చాపత్రంపై చర్చించి తమ అభిప్రాయాలు తెలియజేశారు. ప్రభుత్వం స్పందించక పోతే త్వరలో రాష్ట్ర కేంద్రంలో పెద్ద ఎత్తున ఉద్యమించాలని నిర్ణయించారు.

## ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

# మాతృభాషను కాపాడుకుందాం



బద్దిపూడి శీనయ్య
నెల్లూరు జిల్లా

తెలుగుభాష అంతరించి పోనుందా? ఇటీవలి పరిణామాలు ఒక్కొక్కటిగా చూస్తుంటే అవుననే అనిపిస్తుంది. త్వరలో అంతరించి పోనున్న భాషల జాబితాలో తెలుగు కూడా ఉందన్నట్లు ఐక్యరాజ్య సమితి హెచ్చరించింది. ఎందుకంటే ఏ భాషలోనైనా 30%మంది పిల్లలు ప్రాథమిక విద్యను మాతృభాషలో అభ్యసించకుంటే ఆ భాష క్రమేపి మృత భాషగా మారే ప్రమాదముందని 'యునెస్కో'నే స్వయంగా వెల్లడించింది. అందువల్ల మన రాష్ట్రంలో బోధనా భాషగాను, పాలనా భాషగాను తెలుగు కొనసాగించాల్సిన అవసరం ఉంది. మరి అంత చిత్తశుద్ధి మన పాలకులకు ఉండాలి కదా! ఉంటే మొన్నటి మొన్న మున్సిపల్ పాఠశాలల్లో తెలుగు మీడియం రద్దు జిఓ నం.14 ఎందుకు తెచ్చినట్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సాధారణ ప్రజానీకం మొత్తం ఆంగ్ల మాధ్యమాన్ని సమర్థిస్తున్నారని, అన్ని మున్సిపల్ పాఠశాలల్లోను విద్యార్థులకు ఫౌండేషన్ కోర్సులను ఆంగ్ల మాధ్యమంలోనే బోధించాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కోరుకో కుంటుండడం వల్లే ఆ మాధ్యమం ప్రవేశపెట్టవలసి వచ్చిందని ప్రభుత్వం ప్రకటించింది. ఈ ప్రకటన వెనుక పరమార్థం మనకు తెలియనిది కాదు. మరోవైపు తెలుగును అభివృద్ధి చేసేందుకు తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థను ఏర్పాటు చేస్తూ జిఓ నం.10, 11లను విడుదల చేశారు. అందు కోసం విధి విధానాలు రూపొందించవల్సిందిగా రాష్ట్ర మంత్రి పల్లె రఘునాథ రెడ్డి, మండల బుద్ధప్రసాద్, పరకాల ప్రభాకర్‌లతో ఒక కమిటీ నియమించారు. ఓవైపు మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెడుతూ మరోవైపు తెలుగు అభివృద్ధి కావాలంటున్నారు. ఆంగ్లం నేర్చుకోవడం అవసరమే. కానీ మాతృభాషలో విద్య నేర్చు కోవడం అనేది శాస్త్రీయ విద్యా విధానం. ఎన్నో అభివృద్ధి భాషలో చదువుకున్నంత మాత్రాన ఆంగ్లం రాదనేది ఒట్టి భ్రమ మాత్రమే. ఇంతవరకు ప్రపంచ వ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన మేధావులు, బహు భాషా వేత్తలు మాతృభాషలో విద్యనభ్యసించిన వారే అని గుర్తు పెట్టుకోవాలి.

ప్రస్తుతం మాతృభాష గురించి చాలా విస్తృతంగా సర్వేలు జరుగు తున్నాయి. పరిశోధనలు జరుగుతున్నాయి. ఆ మధ్యకాలంలో ఆక్స్ ఫర్డ్ విశ్వ విద్యాలయం జరిపిన అధ్యయనంలో "ప్రాథమిక తరగతు ల్లో మాతృభాషలో నేర్చుకున్నవారే ఆంగ్ల మాధ్యమంలో చదివిన వారికన్నా మెరుగ్గా రాణిస్తున్నారని" వెల్లడించిన విషయం మనకు తెలిసిందే. ఆంగ్లంతోనే విజ్ఞానం సాధ్యంకాదు. సాంకేతికతను మాతృ భాషల్లో కూడ అనువదించేందుకు తెలుగు అకాడమి కృషి చేయాలి. ఎప్పుడో ఆంగ్లేయులు వారి వ్యాపార అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన విద్యా విధానాన్ని వ్యతిరేకించాలి. తెలుగు అధికార భాషగా గుర్తిస్తూ అధికార భాషా చట్టాన్ని అప్పటి ఉమ్మడి శాసనసభ ఆమోదించింది. అప్పటి నుండి ఇప్పటివరకు 14 అధికార భాషా సంఘాలు ఏర్పడినా మాతృభాష విద్యా బోధనలో గానీ పరిపాలనలోగానీ కనిపించలేదు. విద్య ఉపాధితో ముడిపడి ఉన్న నేటి పరిస్థితుల్లో తెలుగు మాధ్యమంలో చదువుకున్న వారికి కనీసం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయన్న భరోసా ఇవ్వాలి. మాతృభాషా దినోత్సవ ప్రాముఖ్యతను తెలుసుకోవాలి.

1952 ఫిబ్రవరి 21 బంగ్లాదేశ్ తూర్పుపాకిస్థాన్‌గా ఉన్న రోజులవి. బెంగాలీలు తమ మాతృభాషపై పరాయి ఉర్దూ భాషను రుద్దిన పాలకులకు వ్యతిరేకంగా చారిత్రాత్మకమైన సమరం చేస్తున్న కాలమది. ఈ పోరాటం తీవ్రమై పాకిస్తాన్ పాలకుల గుండెల్లో రైళ్ళు పరుగెత్తించింది. దాంతో ప్రభుత్వం పాశవిక దాడికి పూను కుంది. నెత్తురు ఏరులైంది. అబ్దుల్ బర్కత్, రఫీహుద్దీన్ అహ్మద్, షాపియుర్ రహమాన్ అనే ముగ్గురు యువకులు అక్కడికక్కడే అశు వులు బాశారు. అప్పటి నుండి 'ఫిబ్రవరి 21' మాతృభాషా ఉద్యమ అమరవీరుల దినమైంది.

1971 తరువాత సరిగ్గా 20 యేళ్ళకు తూర్పు పాకిస్తాన్ 'బంగ్లా దేశ్'గా అవతరించింది. ఒక మాతృభాషా ఉద్యమం జాతీయోద్యమం గా మారి ఒక నూతన ప్రజాస్వామిక మాతృదేశానికి పురుడు పోయడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన అపురూపమైన విషయం. ఇంతటి మహత్తర చారిత్రాత్మక దినాన్ని అంతర్జాతీయ మాతృభాషా దినంగా గుర్తించమని బంగ్లాదేశ్ ప్రభుత్వం యునెస్కోను కోరడం, పలు దేశాలు దీన్ని ముక్త కంఠంతో బలపర్చడంతో యునెస్కో అంగీకరిం చింది. 1999 నవంబర్ 17న యునెస్కో చేసిన తీర్మానంతో ఫిబ్రవరి 21 అంతర్జాతీయ మాతృభాషా దినమైంది. ఈ రోజు వెనుక ఇంత చరిత్ర ఉంది. ఈ చరిత్ర వెనుక ఆవేశం ఉంది. ఆ దేశానికి మాతృభాషను ప్రేమించే హృదయం ఉంది. మరి మనం మన మాతృభాషను ప్రేమించాలి. తెలుగుభాషను కాపాడుకోవాలి.

ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాథమిక విద్యలో ఆంగ్ల మాధ్యమం ప్రవేశ పెట్టే విధానాన్ని పూర్తిగా మానుకోవాలి. అధికార భాషా సమీక్షా సంఘం స్థానంలో ఏర్పాటు చేసిన 'తెలుగు భాషాభివృద్ధి ప్రాధికార సంస్థ' పనిచేసే దిశగా నడిపించాలి. తెలుగు అమలుకు కృషి చేయాలి అంతే కాకుండా ప్రాథమిక స్థాయిలో మాతృభాషలో విద్యా బోధన పిల్లల ప్రాథమిక హక్కు కాబట్టి వారు కూడా వారి వారి పిల్లలను అందుబాటులో ఉన్న మాతృభాషలో బోధించే పాఠశాలలకు పంపించే ఏర్పాట్లు చేసుకోవాలనీ, అందుకోసం ప్రైవేట్ పాఠశాలల్లో కూడా మాతృభాషా మాధ్యమాన్ని ప్రవేశ పెట్టే చర్యలు తీసుకోవాలి.

# గ్రూప్ ఇన్సూరెన్సు స్కీం (జిఐఎస్) చెల్లింపులు సులభతరం



కె. సంజీవరెడ్డి
రాష్ట్ర కోశాధికారి
యుటియఫ్

ఈ పథకం ది. 1.11.1984 నుండి అమల్లో వుంది. నవంబర్ 1984 నుండి అక్టోబర్ 1994 వరకు యూనిట్‌కు రూ. 10/–వంతున నాలుగు గ్రూపులు 'ఎ/బి/సి/డి'గా రూ. 80/40/20/10లు చందా వసూలు చేస్తూ వచ్చింది. నవంబర్ 1994 నుండి యూనిట్‌కు రూ. 15/–గా సవరించి 'ఎ/బి/సి/డి' గ్రూపులు రూ. 120/60/30/15లుగా మార్పు చేసింది.

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఎంఎస్ నం. 13, తేది. 24.01.2017న 2016 సంIIలో రిటైర్ అయ్యేవారికి చెల్లింపులు చాలా సులభతరం చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసింది.

ఉదాహరణకు ఒక ఉద్యోగి క్రింది విధంగా చెల్లింపులు చేశాడను కుందాం. అతను సెప్టెంబర్ 2016న రిటైర్ లేదా చనిపోతే అతను పొందే మొత్తాన్ని ఎలా గణిస్తారో చూద్దాం.

### లెక్కింపు పట్టిక

| సంవత్సరం | జనవరి 2016 | ఫిబ్రవరి 2016 | మార్చి 2016 | ఏప్రిల్ 2016 | మే 2016 | జూన్ 2016 | జూలై 2016 | ఆగస్టు 2016 | సెప్టెంబర్ 2016 | అక్టోబర్ 2016 | నవంబర్ 2016 | డిసెంబర్ 2016 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1984 | 18029.88 | 18171.13 | 18312.45 | 18444.81 | 18579.84 | 18714.94 | 18850.11 | 18987.87 | 19125.70 | 19263.61 | 19404.16 | 19544.79 |
| 1985 | 16497.08 | 16627.21 | 16757.42 | 16879.44 | 17003.90 | 17128.43 | 17253.04 | 17380.02 | 17507.07 | 17634.20 | 17763.75 | 17893.38 |
| 1986 | 15108.44 | 15228.51 | 15348.64 | 15461.29 | 15576.18 | 15691.14 | 15806.17 | 15923.39 | 16040.67 | 16158.03 | 16277.62 | 16397.28 |
| 1987 | 13850.40 | 13961.35 | 14072.36 | 14176.52 | 14282.74 | 14389.02 | 14495.38 | 14603.75 | 14712.19 | 14820.70 | 14931.26 | 15041.90 |
| 1988 | 12710.68 | 12813.36 | 12916.11 | 13012.58 | 13110.94 | 13209.37 | 13307.87 | 13408.22 | 13508.65 | 13609.14 | 13711.53 | 13813.98 |
| 1989 | 11678.15 | 11773.34 | 11868.61 | 11958.11 | 12049.35 | 12140.66 | 12232.04 | 12325.13 | 12418.30 | 12511.53 | 12606.50 | 12701.55 |
| 1990 | 10742.73 | 10831.14 | 10919.62 | 11002.80 | 11087.60 | 11172.46 | 11257.40 | 11343.91 | 11430.49 | 11517.15 | 11605.41 | 11693.75 |
| 1991 | 9895.28 | 9977.55 | 10059.89 | 10137.35 | 10216.30 | 10295.32 | 10374.42 | 10454.97 | 10535.59 | 10616.28 | 10698.47 | 10780.72 |
| 1992 | 9127.53 | 9204.24 | 9281.01 | 9353.29 | 9426.95 | 9500.68 | 9574.48 | 9649.63 | 9724.85 | 9800.15 | 9876.82 | 9953.57 |
| 1993 | 8432.00 | 8503.65 | 8575.39 | 8642.97 | 8711.83 | 8780.77 | 8849.78 | 8920.04 | 8990.37 | 9060.77 | 9132.45 | 9204.21 |
| 1994 | 7779.05 | 7845.94 | 7912.92 | 7976.07 | 8040.41 | 8104.82 | 8169.30 | 8234.94 | 8300.65 | 8366.44 | 8433.41 | 8500.46 |
| 1995 | 6916.16 | 6976.80 | 7037.52 | 7094.85 | 7153.24 | 7211.70 | 7270.23 | 7329.81 | 7389.45 | 7449.17 | 7509.95 | 7570.80 |
| 1996 | 6149.50 | 6204.58 | 6259.74 | 6311.89 | 6365.00 | 6418.18 | 6471.42 | 6525.60 | 6579.86 | 6634.18 | 6689.46 | 6744.81 |
| 1997 | 5468.33 | 5518.48 | 5568.70 | 5616.25 | 5664.66 | 5713.14 | 5761.69 | 5811.08 | 5860.55 | 5910.08 | 5960.47 | 6010.94 |
| 1998 | 4863.12 | 4908.88 | 4954.71 | 4998.18 | 5042.42 | 5086.73 | 5131.11 | 5176.24 | 5221.45 | 5266.72 | 5312.77 | 5358.89 |
| 1999 | 4325.40 | 4367.26 | 4409.19 | 4449.03 | 4489.56 | 4530.16 | 4570.84 | 4612.19 | 4653.61 | 4695.11 | 4737.30 | 4779.56 |
| 2000 | 3846.77 | 3885.16 | 3923.62 | 3960.23 | 3997.46 | 4034.77 | 4072.14 | 4110.13 | 4148.18 | 4186.31 | 4225.07 | 4263.90 |
| 2001 | 3416.48 | 3451.75 | 3487.10 | 3520.80 | 3555.07 | 3589.40 | 3623.81 | 3658.77 | 3693.80 | 3728.91 | 3764.58 | 3800.32 |
| 2002 | 3024.81 | 3057.24 | 3089.75 | 3120.81 | 3152.37 | 3184.01 | 3215.72 | 3247.92 | 3280.20 | 3312.55 | 3345.41 | 3378.34 |
| 2003 | 2666.62 | 2696.45 | 2726.36 | 2755.00 | 2784.10 | 2813.27 | 2842.50 | 2872.19 | 2901.95 | 2931.78 | 2962.07 | 2992.43 |
| 2004 | 2338.32 | 2365.77 | 2393.30 | 2419.73 | 2446.56 | 2473.47 | 2500.44 | 2527.82 | 2555.27 | 2582.79 | 2610.72 | 2638.73 |
| 2005 | 2035.24 | 2060.49 | 2085.83 | 2110.20 | 2134.95 | 2159.76 | 2184.65 | 2209.90 | 2235.21 | 2260.60 | 2286.36 | 2312.19 |
| 2006 | 1755.24 | 1778.46 | 1801.76 | 1824.25 | 1847.07 | 1869.95 | 1892.91 | 1916.18 | 1939.53 | 1962.95 | 1986.70 | 2010.52 |
| 2007 | 1496.56 | 1517.91 | 1539.33 | 1560.08 | 1581.11 | 1602.21 | 1623.38 | 1644.84 | 1666.37 | 1687.97 | 1709.86 | 1731.83 |
| 2008 | 1257.58 | 1277.20 | 1296.89 | 1316.02 | 1335.40 | 1354.86 | 1374.38 | 1394.16 | 1414.01 | 1433.93 | 1454.11 | 1474.36 |
| 2009 | 1036.80 | 1054.82 | 1072.91 | 1090.55 | 1108.41 | 1126.34 | 1144.35 | 1162.57 | 1180.87 | 1199.23 | 1217.83 | 1236.49 |
| 2010 | 832.83 | 849.37 | 865.99 | 882.25 | 898.70 | 915.23 | 931.83 | 948.62 | 965.48 | 982.41 | 999.54 | 1016.74 |
| 2011 | 644.40 | 659.57 | 674.82 | 689.81 | 704.97 | 720.20 | 735.49 | 750.96 | 766.49 | 782.10 | 797.88 | 813.73 |
| 2012 | 470.84 | 484.76 | 498.75 | 512.57 | 526.53 | 540.56 | 554.66 | 568.90 | 583.22 | 597.60 | 612.14 | 626.74 |
| 2013 | 311.70 | 324.46 | 337.30 | 350.04 | 362.91 | 375.84 | 388.84 | 401.97 | 415.16 | 428.43 | 441.82 | 455.29 |
| 2014 | 165.69 | 177.40 | 189.17 | 200.93 | 212.79 | 224.72 | 236.71 | 248.81 | 260.98 | 273.22 | 285.57 | 297.98 |
| 2015 | 31.73 | 42.46 | 53.26 | 64.12 | 75.05 | 86.06 | 97.13 | 108.29 | 119.51 | 130.81 | 142.19 | 153.65 |
| 2016 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 0.00 | 10.50 | 21.07 |

| ఉద్యోగి జిఐఎస్ చెల్లింపు వివరాలు | | |
|---|---|---|
| పీరియడ్ | నెలకు చెల్లించిన చందా | యూనిట్లు |
| 1.11.1989 నుండి 31.10.1994 వరకు | 20 | 2 |
| 1.11.1994 నుండి 31.10.2000 వరకు | 30 | 2 |
| 1.11.2000 నుండి 30.09.2016 వరకు | 60 | 4 |

| ఉద్యోగికి వచ్చు మొత్తం | | | |
|---|---|---|---|
| పీరియడ్ | 1 యూనిట్‌కు వచ్చు మొత్తం | చెల్లించిన యూనిట్లు | మొత్తం |
| 1.11.1989 నుండి 30.09.2016 వరకు | 12418.30 | 2 | 24836.60 |
| 1.11.1994 నుండి 30.09.2016 వరకు | – | 2 పైన 9/2016 వరకు 2 యూనిట్లకు లెక్కించి నందున అదనంగా యూనిట్లు లేవు కాబట్టి లెక్కించాల్సిన అవసరం లేదు. | – |
| 1.11.2000 నుండి 30.09.2016 వరకు | 4148.18 | 4 పైన 9/2016 వరకు 2యూనిట్లను లెక్కించి నందున అదనముగా 2యూనిట్లకు మాత్రమే లెక్కించాలి. 2×4148-18 | 8296.36 |
| | మొత్తం | | 33132.96 |

ఉద్యోగి చనిపోతే సేవింగ్స్ వడ్డీ మొత్తంతోపాటు ఇన్సూరెన్సు రూ.60/–లు చందా చెల్లిస్తున్నాడు గనుక రూ.60,000/–లు వస్తుంది. అనగా అతను రూ.60,000+33132.96 = 93,132.96 పొందుతాడు.


పై ఉదాహరణలో ఉద్యోగి 1.11.1989 నుండి 31.10.2000 వరకు రెండు యూనిట్లు చెల్లించాడు. 1989 సం॥నకు ఎదురుగా సెప్టెంబర్ 2016నందు 1 యూనిట్‌కు చెల్లించవలసినది రూ. 12418.30గా ఉన్నది. 2 యూనిట్లు చెల్లించాలి. కనుక 2 × 12418.30 = 24836.60 వచ్చును. 1.11.2000 నుండి 30.09.2016 వరకు అదనంగా మరొక 2 యూనిట్లు చెల్లిస్తున్నారు. ఇప్పుడు పట్టికలో 2000 సం॥ను ఎంపిక చేసి సెప్టెంబరు 2016లో వచ్చు 1 యూనిట్‌కు వచ్చు మొత్తం చూడాలి. అది రూ.4148.18గా ఉన్నది. 2 యూనిట్లకు వచ్చు మొత్తం 4148.18 × 2 = 8296.36 ఈ విధంగా ఉద్యోగి పొందే మొత్తం రూ.24836.60 + 8296.36 = 33132.96గా ఉంటుంది. అతడు మరణిస్తే 4 యూనిట్లు చందా రూ.60/– చెల్లిస్తున్నాడు. గనుక ఇన్సురెన్సు మరొక రూ.60,000/–లు అదనంగా పొందుతాడు.

- 1.1.2016 నుండి 31.12.2016లోపు ఉద్యోగ విరమణ / మరణించిన వారికి మాత్రమే ఈ ఉత్తర్వులు వర్తిస్తాయి. 1.1.2016 కు ముందు చనిపోయిన / ఉద్యోగ విరమణ చేసినవారు గతంలో విడుదల చేసిన పట్టికలనే ఉపయోగించాలి.
- గతంలో రూ.10/–లు యూనిట్‌కు, రూ.15/–లు యూనిట్‌కు వేరు వేరు పట్టికలు ఉండేవి. ప్రస్తుత ఉత్తర్వుల ప్రకారం రెండు యూనిట్లను కలిపి ఒకే పట్టికను తయారుచేయటం జరిగింది.
- ఉద్యోగికి అర్హతగల ప్రీమియం తగ్గించవలసిన బాధ్యత డ్రాయింగ్ అధికారులదే.
- జిఐఎస్ నుండి జరిగే చెల్లింపులకు పూర్తి బాధ్యత మంజూరు అధికారులదే. అధికంగా చెల్లించిన యెడల ఆ మొత్తాన్ని మంజూరు అధికారి నుండి రాబట్టటమే కాకుండా క్రమశిక్షణ చర్యలు కూడ తీసుకొనబడును.
- ఉద్యోగి సర్వీస్‌లో ఏదైనా కాలంలో జిఐఎస్ మినహాయింపు జరగకపోతే ఆ మొత్తాన్ని వడ్డీతోసహా చెల్లింపు మొత్తంనుండి రికవరీ చేయాలి.
- జిఐఎస్ మినహాయింపులను ప్రతి సంవత్సరం ఉద్యోగి సేవా పుస్తకంలో నమోదు చేయాలి.

రాష్ట్ర ప్రభుత్వ లెక్కింపు పట్టికలను ప్రతి సంవత్సరం ఆలస్యంగా విడుదల చేయటం వలన ఉద్యోగ విరమణ చేసిన ఉద్యోగులకు చాలా అసౌకర్యంగా ఉంటున్నది. సకాలంలో విడుదల చేయవలసిన అవసరం వున్నది.

2017 సంవత్సరానికి సంబంధించిన పట్టికలను కూడ వెంటనే విడుదల చేయాలి.

**గమనిక : యుటియఫ్ జిల్లా శాఖలు, మండల శాఖలు మీ జిల్లా / మండలంలో నిర్వహించిన సమావేశాలు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, ప్రాతినిధ్యాల వార్తలను విధిగా ఎప్పటికప్పుడు 'ఐక్య ఉపాధ్యాయ'కు మెయిల్ / పోస్టు ద్వారా పంపండి. మీ పోరాటాలు, విజయాలు అన్ని జిల్లా / మండల శాఖలకు స్ఫూర్తిని కల్గిస్తాయి. ప్రతినెల 30వ తేదీలోగా వచ్చిన వార్తలు, ఫోటోలు మాత్రమే మరుసటి నెల పత్రికలో ప్రచురించడం జరుగుతుంది.**



# పిల్లలు లెక్కలు ఎలా నేర్చుకుంటారు?

ఎం.కేదార్ కుమార్
పెళ్ళకూరు, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు

గణితం అన్ని సబ్జెక్టులతో పోలిస్తే చాలా భిన్నమైనది. అవసరమైనది కూడా... 'గణితం' అవగాహన లేనిదే మెదడుకు ఎక్కదు... బట్టీలకు అస్సలు చిక్కదు... ఈ సబ్జెక్టు యొక్క గొప్పదనం ఇదే!

ఇలాంటి గణితాన్ని పిల్లలు ఎలా నేర్చుకుంటారు? అన్నది చెప్పడం.... విశ్లేషించడం కూడా కాస్త కష్టమే.... ఈ కోణంలో ఇంకా కొన్ని ప్రయోగాలు జరగవలసిన అవసరం ఉంది. అయినప్పటికీ పిల్లలు గణితాన్ని నేర్చుకోవడానికి ఏఏ పద్ధతులను అనుసరిస్తారో.... ఏఏ ప్రక్రియలను ఆశ్రయస్తారో కొంతవరకు ఈ వ్యాసంలో చర్చిద్దాం!

పిల్లలు లెక్కలు నేర్చుకోవడానికి సంబంధించిన ఒక అనుభవం గురించి తెలుసుకుందాం... ఒకప్పుడు మా ప్రక్కింట్లో 4 సం॥ల పిల్లవాడు ఉండేవాడు. ఒక రోజు అడుకుంటూ నా దగ్గరకు వచ్చాడు. యాధృచ్ఛికంగా నేను అడిగిన చిన్న చిన్న కూడికలు, తీసివేతలకు సంబంధించిన సమస్యలకు వాడు తడుముకోకుండా ఠక్కున జవాబులు చెప్పాడు. ఈ సమస్యలన్నీ 20కి లోపు కూడికలు, తీసి వేతలకు సంబంధించినవే... నాకు వెంటనే ఆ పిల్లవాడి మీద ఆసక్తి పెరిగింది. ఇంత చిన్న వయసులో మనో గణితం మీద ఆ పిల్లవాడు ఎలా పట్టు సాధించాడో తెలుసుకోవాలనిపించింది. మరికొన్ని సమస్యలు ఇలాంటివే అడిగాను. పిల్లవాడు సమాధానం చెప్పేటప్పు డు వాడి చేతి వేళ్ళు కదులుతున్నాయేమోనని నిశితంగా పరీక్షించాను. సమాధానాలయితే ఠక్కుఠక్కున వస్తున్నాయి గానీ వాడి చేతి వేళ్ళల్లో అస్సలు కదలిక లేదు... నాకింకా నమ్మకం కుదరలేదు. వాడు చేతి వేళ్ళతో లెక్కించే చెబుతున్నాడు అన్నదే నా అనుమానం. ఈసారి వాడి రెండు చేతివేళ్ళలోకి నా రెండు చేతి వేళ్ళను మార్చి ఓ నాలుగు సమస్యలను వాడిపై సంధించాను. ఆశ్చర్యం... వాడి చేతి వేళ్ళల్లో ఎలాంటి కదలికా లేదు. కానీ జవాబులు మాత్రం వేగంగానే చెబుతూనే ఉన్నాడు.

దీన్ని బట్టి నాకు ఓ విషయం అర్థమయింది. పిల్లవాడు ప్రతి లెక్కను వేళ్ళతో కాకుండా మనసులోనే లెక్కించి వేగంగా చెబుతున్నాడు అని... ఇది ఆ పిల్లవాడికున్న ప్రత్యేక సామర్థ్యం అని అర్థం చేసుకున్నాను ... కానీ ఇక్కడ మరో విచిత్రం ఏమిటంటే అప్పటికి ఆ పిల్లవాడు స్కూలులో చేరలేదు.

మూడు నెలలు గడిచాయి. మరోసారి ఆ పిల్లవాడు మా ఇంటికి వచ్చాడు. ఈసారి వాడిపై నాలుగు ప్రశ్నలు (లెక్కలు) సంధించాను. ఆశ్చర్యం!.... గతంలోలా వాడు జవాబులు ఠక్కున చెప్పలేదు. ప్రతి సమస్యనూ వేళ్ళతో లెక్కించి నిధానంగా, తాపీగా చెబుతున్నాడు... నాకు ఏం జరిగిందో అర్థం కాలేదు. వాళ్ళ అమ్మను పిలిపించి 'ఏమయింది?' అని అడిగాను. దానికి ఆమె చెప్పిన సమాధానం "వాడిని రెండు నెలల క్రితమే స్కూల్లో చేర్చాను సార్!' అని నాకు నవ్వాలో... ఏడవాలో అర్థంకాని పరిస్థితి.

ఈ సంఘటన గురించి చెప్పడంలో నా ఉద్దేశ్యం బడికి వెళితే వచ్చిన లెక్కలు పోతాయి... అన్నది కాదు లెక్కలు చెప్పే ప్రతి టీచరుకి తన దగ్గరున్న ప్రతి విద్యార్థి యొక్క మనో గణిత సామర్థ్యాలు గురించి తెలిసి ఉండాలి. నేను చెప్పిన పిల్లవాడికి లెక్కలు బోధించిన టీచరు వాడి మనో గణిత సామర్థ్యాన్ని గుర్తించలేదు. పైగా మెదడును ఉపయోగించకుండా వేళ్ళతో లెక్కించగలిగే ఓ యాంత్రిక గణన పద్ధతిని నేర్పింది తత్ఫలితంగా ఆ పిల్లవాడు తనకున్న ఓ ప్రత్యేక మనోగణన సామర్థ్యాన్ని కోల్పోయాడు....అంతే కాదు నాకు తెలిసి ఇప్పటికీ ఆ పిల్లవాడు లెక్కలలో అత్తెసురు మార్కులతోనే పాసవు తున్నాడు.

ఈ సంఘటన ద్వారా మనం అర్థం చేసుకోవలసింది... ప్రతి బిడ్డకీ జన్మత: కొన్ని గణన సామర్థ్యాలు వస్తాయి...ఇవి అనువంశికంగా రావచ్చు. ఏమైనా ప్రత్యేక కారణం వల్ల రావచ్చు. (కేవలం మానసిక ఆరోగ్యం సరిగా లేని పిల్లలకు ఇందులో మినహాయింపు ఉంటుంది) కాని వారిలోని ఆ సామర్థ్యాలను వెలికితీసి అభివృద్ధి చేయవలసినది మాత్రం గణిత ఉపాధ్యాయుడే ఇందులో ఎలాంటి సందేహం లేదు. దీన్ని బట్టి పిల్లలు లెక్కలు నేర్చుకోవడంలో ఉపా ధ్యాయుని పాత్ర ఎంత కీలకమో అవగతం చేసుకోవచ్చు.

పిల్లలు ఆడుకునే గోళీలు మొదలు ఇప్పటి వీడియో గేమ్స్ వరకు ప్రతి ఆటలోనూ గణిత భావనలు ఇమిడి ఉంటాయి. పిల్లలు ఇవన్నీ చాలా ఆనందంగా, చురుకుగా, శ్రద్ధగా, విజయవంతంగా ఆడుతున్నారు. ఎటొచ్చీ తరగతి గదులలోనే విఫలం అవుతున్నారు. కాబట్టి లోపం ఎక్కడ ఉందో మనం సులభంగా అర్థం చేసుకోవచ్చు. పిల్లల్లో వైఫల్యాలకు గల కారణం పిల్లలు ఇప్పటి అవసరాలకు సరిపోగలిగే సిలబస్ లేకపోవడం కావచ్చు... ఉన్న సిలబస్‌ను పిల్లలకు సమర్థవంతంగా బోధించగలిగే బోధనా పద్ధతులు టీచర్లు అమలు చేయలేకపోవడం కావచ్చు.... గణిత అభ్యసనాన్ని మెరుగు పరిచే అభ్యసనా సామగ్రి, అభ్యసనుభవాలు తరగతి గదిలో అమలు చేయలేకపోవడం కావచ్చు.... కారణం ఏదైనా ఈ వైఫల్యాలను పిల్లల్లో మనం నివారించవలసి ఉంది.

**గణితాన్ని నేర్చుకోవడంలో గల అభ్యసన దశలు :**

పిల్లలు ఏదైనా ఒక నూతన గణిత భావనను నేర్చుకోవడంలో 'అభ్యసనాను భవాలు' ప్రాథమికంగాను... కీలకంగాను ఉంటాయి. ఉదాహరణకు సంఖ్యలు నేర్చుకునే క్రమంలో పిల్లలు మొదటగా లెక్కించడం నేర్చుకుంటారు. ఈ లెక్కించడం అన్నవి పిల్లలు సహజంగా ఆటల ద్వారా, అనేక అనుభవాల ద్వారా నేర్చుకుంటారు. తరువాత దశలో లెక్కించిన సంఖ్యను దాని సంజ్ఞతో జతపరడం ద్వారా సంజ్ఞలు నేర్చుకుంటారు. అంటే 5 గింజలను లెక్కించి దానిని 5 సంఖ్యాకార్డుతో జతపరచి 5 సంజ్ఞను నేర్చుకుంటారు. సంఖ్యలు నేర్చుకోవడంలో ఇది రెండవ దశ. ఇక మూడవ దశలో తను నేర్చు కున్న సంఖ్యల మధ్యగల సంబంధాలను నేర్చుకుంటాడు. అంటే 5 అనగా 1+4 లేదా 2+3 లేదా 6-1 లేదా 7-2 అని నేర్చుకుంటాడు. ఇక చివరి దశలో తను నేర్చుకున్న సంఖ్యలు, సంజ్ఞల పరిజ్ఞానాన్ని తన నిజజీవితంలో వినియోగిస్తాడు. అంటే పిల్లలు నేర్చుకునే క్రమం నిత్యజీవితంలో అనుభవాల నుండి మొదలై నిత్యజీవితంలో వినియోగంతో పూర్తవుతుంది. అంకగణితం నుండి అవకలనం దాకా, సంఖ్యల నుండి సంకీర్ణ సంఖ్యలదాకా దాదాపు నేర్చుకునే క్రమం ఇదే... కానీ మన తరగతి గదులలో మొదటి, చివరి దశలు ఉండవు... కేవలం పరీక్షల కోసం, సిలబస్ పూర్తి చేయడం కోసం ఏవో కొన్ని దశలు మొక్కుబడిగా జరుగుతాయి అంతే... మన తరగతి గదులలో గణితాభ్య సనం విజయవంతం కాకపోవడానికి ప్రధాన కారణం ఇదే... ప్రాథమిక పాఠశాలలైనా, సెకండరీ పాఠశాలలైనా గణితాన్ని నేర్పడంలో ఇందువల్లే విఫలమవుతున్నాయి.

**తరగతి గదులలో గణితాభ్యసనం విజయ వంతం కావాలంటే ఏం చేయాలి ? :**

మొదట పిల్లల ప్రస్తుత అవసరాలకు, సాంకేతికతకు అనుగుణంగా సిలబస్ రూపుదిద్దుకోవాలి. అంటే పిల్లల ఊహా గణిత ప్రపంచం సిలబస్‌లో సాక్షాత్కరించాలి. తరగతి వారీగా సిలబస్ భారం ఇంకా ఇంకా తగ్గాలి. ఎందుకంటే నేటి పిల్లలు ఒక చిన్న భావనను నేర్చు కోవడానికి కూడా ఎక్కువ సమయం తీసుకుంటున్నారు. ఇక్కడ నేర్చుకోవడం అంటే సమగ్రంగా నేర్చుకోవడం... పరీక్షల కోసం నేర్చుకోవడం కాదు... అలా ప్రతి భావననూ సమగ్రంగా, నిత్య జీవిత వినియోగం కోసం కాకుండా... పరీక్షల కోసం నేర్పడం వల్లే మన పిల్లలు గణితంలో వెనుకబడిపోతున్నారు. అంతే కాదు నిజ జీవితంలో విఫలమవుతున్నారు కూడా...

తరువాత గణిత బోధన పట్ల ఉపాధ్యా యుల నైపుణ్యం మరింతగా పెరగాలి. ఈ వ్యాసం మొదట్లో సూచించిన అనుభవంలో మాదిరిగా కాక ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై శ్రద్ధ పెట్టాలి. వారిలోని ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించాలి... అభివృద్ధి చేయాలి. అన్నింటికి మించి పిల్లలను ప్రేమించాలి... వారితో మన:స్ఫూర్తిగా మాట్లాడాలి. వారిని స్వేచ్ఛగా మాట్లాడనివ్వాలి... సగటు టీచరు దృష్టిలో లెక్కల బోధనకు ఈ అంశాలకు సంబంధం లేదని అనిపించవచ్చు... కానీ పిల్లలతో ధారాళంగా మాట్లాడడం కూడా లెక్కలు నేర్పడంలో భాగమే... ఎందు కంటే అప్పుడు మాత్రమే పిల్లలు లెక్కలలో వారికి గల అనుమానా లను టీచరు దగ్గర నివృత్తి చేసుకోగలరు.

ప్రతీ గణిత ఉపాధ్యాయుడు బోధనలో గల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని వాటిని తరగతి గదులలో వినియోగించ గలగాలి. ఆధునిక గణిత బోధనా సామగ్రిని తరగతి గదులలో సమర్ధవంతంగా ఉపయోగించగలగాలి. గణిత వెబ్‌సైట్‌లు, వాట్సాప్ గణిత గ్రూపులు, ఆన్‌లైన్ సబ్జెక్టు ఫోరంలు ఇందుకు బాగా విస్తృతంగా ఉపయోగపడతాయి. ఉన్నత పాఠశాలల్లో ప్రతి మీడియంకు ఇద్దరు గణిత ఉపాధ్యాయులను నియమించడం... వారానికి గణిత పీరియడ్ల సంఖ్యను 6 నుండి 10 లేదా 11కు పెంచడం, గణిత ప్రయోగశాల ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టడం ద్వారా పిల్లల గణితాభ్యాస నాన్ని ఫలప్రదం చేయవచ్చు. మనసుంటే మార్గం ఉంటుంది కదా!

## రచయితలకు ఆహ్వానం

సృజనాత్మకత, అభ్యుదయ భావజాలం కల్గిన రచనలను ఐక్య ఉపాధ్యాయ పాఠకులకు అందించాలనే లక్ష్యంతో కథలు, వ్యాసాలు, కవితలు పంపవలసిందిగా రచయితలను ఆహ్వానిస్తున్నాము. సామాజిక వాస్తవాన్ని ప్రతిబింబించే ఏ అంశానైనా వస్తువుగా తీసుకుని రచనలు పంపండి. అనుకరణ, అనువాదం కాకుండా స్వీయ రచన అయి ఉండాలి. హామీ పత్రం జతపరచండి. ప్రచురనార్హమైన రచనలను సమయానుకూలంగా "ఐక్యఉపాధ్యాయ" లో ప్రచురిస్తాము. రచనతోపాటు రచయిత ఫోటో, చిరునామా, ఫోన్ నంబరు పంపండి. **- సంపాదకవర్గం, ఐక్యఉపాధ్యాయ**

**రచనలు పంపవలసిన చిరునామా :**
**చీఫ్ ఎడిటర్, ఐక్యఉపాధ్యాయ,** 27-31-11, గవర్నపేట, పాలపర్తివారి వీధి, విజయవాడ-520002
మెయిల్ : ***ikyopadhyaya1975@gmail.com***

**"ఐక్యఉపాధ్యాయ"** మాసపత్రిక ఉపాధ్యాయ సమస్యలు, ఉద్యమాలతో పాటు అనేక సామాజిక, ఆర్థిక, అకడమిక్ అంశాలపై వ్యాసాలు ప్రచురిస్తోంది. కథలు, కవితలతో పాటు పలు శీర్షికలు నిర్వహిస్తోంది. వీటిపై పాఠకుల ప్రతిస్పందనను ఆహ్వానిస్తున్నది. పత్రికలో ప్రచురితమైన అంశాలపై మీ అభిప్రాయాలు మరియు ఏ అంశాలు వుంటే బాగుంటుందో మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది. ఇందుకోసం **"పాఠకుల అభిప్రాయాలు"** శీర్షికకు మీ అభిప్రాయాలు క్లుప్తంగా, సూటిగా ఉత్తరాల ద్వారాగానీ, మెయిల్ ద్వారాగానీ తెలియజేయగలరు.

**ఉత్తరాల ద్వారా ....''ఐక్యఉపాధ్యాయ'',** యుటియఫ్ ఆఫీస్, పాలపర్తివారివీధి, గవర్నరుపేట, విజయవాడ-520002.

**E-Mail : ikyopadhyaya1975@gmail.com**కి పంపవచ్చు.

### మున్సిపల్ టీచర్లకు సెలవు మంజూరు అధికారం కమీషనర్లకే

ఇటీవల విడుదలైన మున్సిపల్ సర్వీస్‌రూల్స్ ఉత్తర్వులలో సెలవు మంజూరు అధికారం మున్సిపల్ ప్రాంతీయ సంచాలకులకు అప్పగించారు. సాధారణ సెలవులు ప్రధానోపాధ్యాయులకు, ఇతర సెలవులు కమీషనర్లకు అప్పగించాలని జనవరి 20న మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్యకార్యదర్శి కరికాల వలెవన్ విజ్ఞప్తి చేయడమైనది. ఆ మేరకు మున్సిపల్ టీచర్లకు సెలవు మంజూరు అధికారం తిరిగి మున్సిపల్ కమీషనర్లకు అప్పగిస్తూ మున్సిపల్ కార్యదర్శి మెమో నం.456339/డి1/2017, తేది.02.02.2017 ఉత్తర్వు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల మేరకు పాత పద్ధతిలోనే మున్సిపల్ ఉపాధ్యాయుల క్యాజువల్ సెలవు, స్పెషల్ క్యాజువల్ సెలవు, ఆప్షన్ సెలవు మంజూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చేస్తారు. మిగిలిన అన్ని సెలవులు ఎప్పటిలాగానే మున్సిపల్ కమీషనర్లు మంజూరు చేస్తారు.

### మెడికల్ రీయింబర్స్‌మెంట్ ఆన్‌లైన్‌లో పంపాలి

ఫిబ్రవరి 1 తరువాత ఆసుపత్రి నుండి డిస్‌చార్జి అయినటు వంటి ఉపాధ్యాయులు రూ.50,000/-లు పైబడిన మెడికల్ రీయింబర్స్ మెంట్ ప్రతిపాదనలు ఇకపై ఆన్‌లైన్ ద్వారా పంపుకోవాలని పాఠశాల విద్యా సంచాలకులు ఆర్‌సి నం.222, తేది.31.01.2017 ఉత్తర్వులు విడుదలైనాయి.


ప్రతిపాదనలు పంపుకొనే ఉపాధ్యాయులు ఒరిజినల్ సర్టిఫికెట్లు బిల్లులు స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో **cse.ap.gov.in** లో అప్‌లోడ్ చేసి డ్రాయింగ్ ఆఫీసర్ ద్వారా పాఠశాల విద్యా సంచాలకులకు పంపించాలి.ఫిబ్రవరి 1 నుండి ఆన్‌లైన్‌లో ఈ సౌకర్యం అందు బాటులో ఉంటుందని తెలిపారు. ఎన్‌టిఆర్ వైద్యసేవ అనుమతి లభించగానే మంజూరు ఉత్తర్వులు డిఎస్‌ఇ ద్వారా ఆన్‌లైన్‌లో లభిస్తాయి.

### ఎంఇఓ పోస్టుల భర్తీకి మార్గదర్శకాలు

రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ఎంఇఓ పోస్టులను బదిలీ ద్వారా భర్తీ చేసేందుకు ఇచ్చిన ఉత్తర్వులు 10,11 అమలుకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశాము.

ఫిబ్రవరి 4న ఎంఇఓ పోస్టుల భర్తీకి షెడ్యూల్ ఇచ్చి నిలుపుదల చేయటం జరిగిందని, స్పష్టమైన మార్గదర్శకాలు లేకపోవడంతో అధికారులలో గందరగోళం పద్దారన్నారు. జిల్లాల్లో అర్బన్ డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ (డిఐఓఎస్) పోస్టులపై స్పష్టత లేకపోవడం, 55 సం॥ల వయస్సు పరిమితికి విధించడం, కనీసం 5 సం॥లు ప్రధానోపాధ్యాయుల సర్వీస్ కలిగి వుండాలనే నూతన నిబంధనలు గందరగోళానికి దారితీశాయి. వీటిపై విద్యా శాఖ స్పష్టత ఇవ్వకుండా షెడ్యూల్‌ను వాయిదా వేయడం పట్ల యుటియఫ్ అభ్యంతరం వ్యక్తం చేశాము. తక్షణం స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చి పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశాము. ప్రధానోపాధ్యా యులు, ఎంఇఓ పోస్టులు ఒకే కేడర్‌కి చెందినవైనప్పుడు ఈ నిబంధనలు అవసర మేమిటని చెప్పాము. ఆ మేరకు 55 సం॥ల వయోపరిమితిని సడలిస్తూ ఫిబ్రవరి 9లోగా ప్రక్రియ పూర్తి చేయాలని ఫిబ్రవరి 7న ఆదేశాలు ఇచ్చారు.

### జులై 2016 డిఏ విడుదల చేయాలి



ఐ.వెంకటేశ్వరరావు
యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు

2016 జనవరి, జులై రెండు విడతల డిఏలు విడుదల చేయాలని జనవరి 11న ఏపి జెఏసి తరపున విజ్ఞప్తి చేశాము. జనవరి 27న ముఖ్యమంత్రి కార్యాలయం ప్రత్యేక కార్యదర్శి సతీష్‌చంద్రను కలిసి రెండు డిఏలు ప్రతిపాదనలు ముఖ్యమంత్రికి పంపించాలని విజ్ఞప్తి చేశాం. ముఖ్యమంత్రి కార్యాలయానికి రెండు విడతల డిఏ ప్రతి పాదనలు పంపగా జనవరి 2016 డిఏ మాత్ర మే విడుదల చేయటం పట్ల ప్రభుత్వ వైఖరిని యుటియఫ్ ఖండిస్తున్నది. జులై 2016 డిఏను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నది.

### ఇహెచ్ఎస్ కమిటీతో సమావేశం

ఉద్యోగుల ఆరోగ్య పథకం హెల్త్‌కార్డ్స్ ప్యాకేజీ రేట్లు ఫైనల్ చేయుటకు ఆసుపత్రుల యాజమాన్యాలు, స్టీరింగ్ కమిటీతో జనవరి 12న సమావేశం జరిగింది. మంత్రి కామినేని శ్రీనివాస్, హెల్త్ & మెడికల్ ముఖ్యకార్యదర్శి పూనం మాలకొండయ్య, ఎన్‌టిఆర్ వైద్యసేవ సిఇఓ ఎ.రవిశంకర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు హాజరైనారు. అప్న ఆసుపత్రులు యాజమాన్యాలు ప్రభుత్వం సూచించిన ప్యాకేజీ రేట్లపై వైద్యం చేయుటకు అంగీకరించారు. ఆషా యాజమాన్యాన్ని కూడ ఒప్పిస్తామని ప్రభుత్వం చెప్పింది. క్యాన్సర్‌కు సంబంధించి హైదరాబాద్ ఆసుపత్రులలో రీయింబర్స్‌మెంట్ సౌకర్యం కొనసాగిస్తామని, మార్చి 31 నుంచి రీయింబర్స్‌మెంట్ నిలుపుదల చేస్తామని ప్రభుత్వం తెలిపింది.

### మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పిఆర్‌సి, 2015 రెండు విడతల డిఏ అరియర్లు చెల్లించాలని, మూడవ ఇంక్రిమెంట్ మంజూరు ఉత్తర్వులు ఇవ్వాలని, దివ్యాంగులకు (చూపు) రీడర్ అలవెన్స్ సవరణ ఉత్తర్వులు ఇవ్వాలని, కన్వేయన్స్ అలవెన్స్ రూ.1350/-కి పెంచాలని, పిజిటిలకు ఇంటర్ స్పాట్ వ్యాల్యుయేషన్‌కి అనుమతించాలని జనవరి 23న పాఠశాల విద్యా డైరెక్టర్ కె.సంధ్యారాణికి ఎంఎస్‌టిఎఫ్, యుటియఫ్ విజ్ఞప్తి చేసింది.

### సిఆర్‌టిల జీతాలు పెంపుదల చేయాలి

ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ రెసిడెన్సి టీచర్స్ (సిఆర్‌టి) వేతనం పెంపుదల చేయాలని ఆర్థికశాఖ అధికారులతో జనవరి 20న ప్రాతినిధ్యం చేయడమైనది.

### కస్తూరిబా పాఠశాలల సిబ్బందికి వేతనాలు పెంచాలి

కస్తూరిబా పాఠశాలల్లో పనిచేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనంతో కూడిన ప్రసూతి సెలవు మంజూరు చేయాలని, హెల్త్‌స్కీమ్, పిఎఫ్ వర్తింపచేయాలని, పనిభారం, వ్రాతపని తగ్గించాలని, పిఇటిల వేతన వ్యత్యాసాం సరి చేయాలని, వార్డెన్స్‌ను నియమించాలని తదితర సమస్యలు పరిష్క రించాలని ఫిబ్రవరి 6న ఎస్‌పిడి శ్రీనివాసరావుకు కెజిబివి టీచర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు కె.విజయగౌరి, ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వర రావు, శేషులత, ఎం.లక్ష్మి, ఆష్మీపాల్, సుజాతలు విజ్ఞప్తి చేశారు.

# దేశభక్తికి లిట్మస్ టెస్ట్

-శ్రీ పి.హెచ్.ఎస్.ఆర్.ప్రసాద్
కామరాజుపేట, గోకవరం (మం) తూ॥గో॥ జిల్లా

ష్...!
మాట్లాడకండి!
అసహనం వ్యక్తంచేయకండి!
నిరసన తెలపకండి !!
కనీసం...,
నుదురు చిట్లించకండి
అక్కడ...
మీ దేశభక్తిని ధృవీకరించే
రాజపత్రం సిద్ధమవుతోంది
మీ తాతగారు
స్వాతంత్ర్యపోరాటంలో
అలుపెరగని యోధులు కావచ్చు,
మీ నాన్నగారు
నవభారత నిర్మాణంలో
మడమ తిప్పని ధీరులు కావొచ్చు
కాని
ఆ ఆధారాలు సరిపోవు!
ఈ నిర్ధారణలు పనికిరావు!!
ఇప్పుడు...
నిశ్శబ్దంగా, ఓపిగ్గా
ఏ పిర్యాదు చేయకుండా
"క్యూ"లో వేచి ఉండటమే
దేశభక్తికి గీటురాయి
ఒక గంభీరస్వరం
దిక్కులు పిక్కటిల్లేలా గర్జిస్తూ
మీ కరెన్సీ నోటుమీద గాంధీని
ఇతర సత్యాగ్రహ బృందాన్నీ
తరిమేసినా సరే!
ఒక చండశాసనం
ప్రచండమారుతంలా విరుచుకుపడి
మీ ఆదాయవ్యయ పట్టికను
తారుమారు చేసినా సరే
మీరు కిక్కురుమనకూడదు
ఎదురు తిరిగి ప్రశ్నించకూడదు
నోట్ల కొరతతో
ఆసుపత్రి మెట్ల మీద
మీ ఇంటి దీపాలు కొండెక్కిపోతున్నా
పండుటాకులు నేలరాలిపోతున్నా
ఓ నా ప్రియమైన భారతీయుడా!
ఈ త్యాగాలు సరిపోవు
మీరు మరిన్ని త్యాగాలకు సిద్ధంకావాలి
అప్పుడే...
మీ దేశభక్తికి గుర్తింపు!
మీ పౌరసత్వానికి మన్నింపు!!

# డీమోనిటైజేషన్

- శ్రీ వి.వి.యస్.యన్. మూర్తి వుండవిల్లి
చంద్రమ్పల్లి, తూ॥గో॥ జిల్లా

డీమోనిటైజేషన్!
ఓ డీమోనిటైజేషన్!!
ఎవరి మానసపుత్రికవోగాని నీవు
జనాలపై లంఘించి
నిర్దయగా సాగిపోతున్నావు!
నీ లక్ష్యం
నల్లధనం వెలికి తీయడమనీ
నీ ప్రయత్నం
నకిలీనోట్ల నిర్మూలనమనీ
నమ్మబలుకుతున్నావు!
డిమోనిటైజేషన్!
ఓ డిమోనిటైజేషన్!!
సగటు మనిషి బ్రతుకు ప్రహసనమయ్యె!!
భరతావని నలుచెరగుల గోచరమయ్యె!
ఒక చేత ఆధార్ కార్డు!
మరొక చేత పాత వేయి నోటు!!
బారులు తీరిన జనం!
బ్యాంకులలోను కనరాని కొత్తదనం!!
ఇచ్చినకాడికి తీసుకొమ్మని హుకుం!
పెళ్లైనా పేరంటమైనా అంతా నగదు రహితం!!
ఏమిటో జనం సొమ్ములపై ఈ పెత్తనం!!
డిమోనిటైజేషన్!
ఓ డిమోనిటైజేషన్!!
కనలేదా నీ ఘనకార్యం
చిల్లర కోసం వీదుల తిప్పిన వైనం
వందలకొద్దీ ప్రాణాలు గాల్లో కలిసిన దైన్యం!
రోజంతా వరుసలో నిలబడి
చేసేదిలేక అప్పులవాళ్లను ప్రాధేయపడి
నెట్టుకొస్తున్నారు జనం బ్రతుకులు హతవిధీ
అయినా ఏలినవారు మరిచారులే ధర్మం!
అది జనం చేసుకున్న ఖర్మం!!
డిమోనిటైజేషన్!
ఓ డిమోనిటైజేషన్!!
మానవ మనుగడనే ప్రశ్నిస్తున్నావే!
మనిషిని మారని నోటుగా మార్చేలాగున్నావే!!
ఏటీయమ్మనీ పేటీయమ్మనీ
క్రెడిట్ కార్డనీ డెబిట్ కార్డనీ
నెట్బ్యాంకింగనీ మొబైల్ బ్యాంకింగనీ
క్యాష్లెస్ ట్రాన్సాక్షననీ
నోరు తిరగని పదజాలం గుప్పించి
నీ మాయా జాలం జొప్పించి
మనిషిని మళ్లీ బాల్యానికి తోసేసి
ఆన్లైన్లో ఓనమాలు అనివార్యం చేస్తున్నావులే

# అభివందనం

- నల్లపనేని తాండవకృష్ణ, గుంటూరు జిల్లా

బడిని చూసినప్పుడు
బాల్యాన్ని అద్దంలో చూసినట్లు
జ్ఞాపకాలు గువ్వలై
హృదయంపై వాలుతుంటాయి
పదికేజీల
మట్టి ముద్దలను ముద్దుచేసి
ప్రవర్తనలను శుద్ధిచేసి
విజ్ఞాన జీవంపోసి
మా బంగారు భవిష్యత్కు
బాటలువేసి
బడి మురిసిపోతుంది.
ఆకులు రాలుతున్నా
కొమ్మలు విరుగుతున్నా
పక్షులు పలుదిక్కులకు ఎగురుతున్నా
తరగని ప్రేమతో
చెరగని మమకారంతో
ఊరికి భోదివృక్షమై
తోడుగా నీడగా
బడి నిలిచే ఉంటుంది
నా దృష్టిలో
బడే ఊరికి అసలైన దైవం
అందుకే నా బడికి వందనం
అభివందనం

# ఫ్యాప్టో ధర్నాలు

## శ్రీకాకుళం జిల్లా

### విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



విద్యారంగం సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జనవరి 30న శ్రీకాకుళం, నరసన్నపేట, ఆముదాలవలస, పొందూరు, పాలకొండ, రాజాం, కొత్తూరు, రణస్థలం పాత తాలూకా కేంద్రాల వద్ద జనవరి 31న పలాస, టెక్కలి, కోట, బొమ్మాలి, పాతపట్నం, సోంపేట, ఇచ్ఛాపురం పాత తాలూకా కేంద్రాల వద్ద ఉపాధ్యాయుల ధర్నా కార్యక్రమాలు వందలాదిమంది ఉపాధ్యాయులతో విజయ వంతంగా జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంఇఓ ప్రమోషన్లకు ఉత్తర్వులు ఇచ్చిన విధంగా మిగిలిన సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని లేని ఎడల ఫిబ్రవరి 13న ఫ్యాప్టో 2వ దశ జిల్లా స్థాయి ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తామని తదితరులు పాల్గొన్నారు. చౌదరి రవీంద్ర, సన్నశెట్టి రాజశేఖర్, కె.భానుమూర్తి, పి.ప్రభాకర్, పి.కృష్ణారావు, కె.రామ్‌గోపాల్, దాలినాయుడు, ధనుంజయ రావు, సాంబమూర్తిలు ధర్నా కార్యక్రమాలలో యుటియఫ్ నాయకత్వంతో పాటు అన్ని సంఘాలు పాల్గొన్నాయి.

### ఉపాధ్యాయ సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహరించాలి




ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శ్రీకాకుళం జిల్లా ఫ్యాప్టో ఆధ్వర్యంలో అకడమిక్ సంవత్సరం చివరిలో ఉపాధ్యాయ సర్దుబాటు ఉత్తర్వులను ఉపసంహ రించాలని డిమాండ్ చేస్తూ జనవరి 6న డిఇఓ కార్యాలయం వద్ద ఉపాధ్యాయుల ధర్నా జరిగింది.

ధర్నా శిబిరాన్ని హెడ్‌మాస్టర్ల సంఘం జిల్లా నాయకులు గెడ్డాపు రాజేంద్రప్రసాద్ ప్రారంభించారు. ధర్నా శిబిరానికి యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర అధ్యక్షతన జరిగింది. ధర్నాలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఉద్యమాల ద్వారా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. అకడమిక్ సంవత్సరం చివరలో ఉపాధ్యాయ సర్దుబాటు ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని వెంటనే ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. ఏపిటిఎఫ్ (257) రాష్ట్ర కార్యదర్శి దవళ సరస్వతి, ఎస్టీయు జిల్లా ప్రధానకార్యదర్శి పేడాడ ప్రభాకర్, డిటిఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి పేడాడ కృష్ణారావు, ఎల్ఎఫ్ఎల్ హెడ్‌మాస్టర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బలివాడ ధనుంజయరావు, ఎస్‌సి, ఎస్‌టి ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ప్రసాదరావు తదితరులు ప్రసంగించారు.

### విద్యారంగ సమస్యలు పరిష్కారించాలి



విద్యారంగ సమస్యలు పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ఆధ్వర్యంలో శ్రీకాకుళం తహసిల్దార్ కార్యాలయం వద్ద జనవరి 30న శ్రీకాకుళం, గార, ఎచ్చెర్ల ఉపాధ్యాయులతో ధర్నా కార్యక్రమం జరిగింది. ధర్నా కార్యక్రమానికి యుటియఫ్ జిల్లా కార్యదర్శి హనుమంతు అన్నాజీరావు అధ్యక్షత వహించారు.

ధర్నా కార్యక్రమాన్ని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రారంభించి ప్రసంగిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారాన్ని జాప్యం చేస్తే, నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమం ద్వారా ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని అన్నారు. సిపిఎస్ విధానం రద్దు చేయాలని, సర్వీస్ రూల్స్ రూపొందించాలని, ఎంఇఓ, జెఎల్, పండిట్స్, పిఇటి పోస్టులకు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

ధర్నాలో యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర ప్రసంగిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి సిపిఎస్ విధానాన్ని రద్దు చేసేందుకు శాసనసభలో తీర్మానం చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, విద్యారంగంలో ఇష్టానుసార విధానాలను అమలు చేయడం సరికాదని అన్నారు. ధర్నా కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా కార్యదర్శులు, ఏపిటిఎఫ్ (257), ఏపిటిఎఫ్ (1938), యుటియఫ్ శ్రీకాకుళం రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రామారావు, బి.రవి కుమార్, నగరశాఖ నాయకులు తాండ్ర రామారావు, ఎచ్చెర్ల సంఘ నాయకులు శ్రీరంగ నాయకులు, క్రాంతికుమార్ అన్ని సంఘాల వివిధ మండల, పట్టణ శాఖల నాయకులు పాల్గొన్నారు.

## విజయనగరం జిల్లా

### దశలవారీ పోరాటాలు నిర్వహిస్తాము




విజయనగరం జిల్లాలో 11 పాత తాలూకా కేంద్రాలలో జనవరి 30,31 తేదీల్లో జరిగిన ధర్నాలు జయప్రదం అయాయి. ఫ్యాప్టో సభ్య సంఘాల రాష్ట్ర జిల్లా, మండల నాయకత్వం అన్ని ధర్నాలలో పాల్గొని తీవ్ర నిరసనను తెలియజేశారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి సాలూరు, గజపతినగరం, రాష్ట్ర కార్యదర్శి డి.రాము, నెల్లిమర్లలో పాల్గొన్నారు. జిల్లా గౌరవాధ్యక్షులు ఎ.శివవర్మ విజయ నగరంలో, అధ్యక్షులు కె.శ్రీనివాసరావు నెల్లిమర్లలో, ప్రధానకార్యదర్శి కె.శేషగిరి విజయనగరం, గజపతి నగరంలలో, జిల్లా సహాధ్యక్షులు ఎస్.మురళీమోహన్ పార్వతీపురంలో, జి.నిర్మల భోగాపురంలో, యుటియఫ్ జిల్లా ఆఫీస్ బేరర్సు వారి వారి ఇన్‌చార్జ్ కేంద్రాలలో పాల్గొని ప్రసంగించారు. సిపిఎస్ విధానం రద్దు, ఉమ్మడి సర్వీస్ రూల్స్, మున్సిపల్ టీచర్ల సమస్యలు, విద్యావ్యతిరేక విధానాలపై ధర్నా శిబిరాలలో చర్చ జరిగింది.

రాష్ట్ర ప్రభుత్వం సమస్యలను పరిష్కరించని పక్షంలో దశలవారీ పోరాటాలు జరుపుతామని హెచ్చరించారు.

కురుపాం, పార్వతీపురం, బొబ్బిలి, సాలూరు, తెర్లాం, గజపతి నగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, భోగాపురం, ఎస్.కోట, కొత్తవలస, విజయనగరం పాతతాలూకా కేంద్రాలలో జరిగిన ధర్నాలలో యుటియఫ్, ఏపిటిఎఫ్, ఏపిటిఎఫ్(1938), ఎస్‌టియు, ఏపిపిటిఏ, ఎస్ఏయు, ఎస్‌సి,ఎస్‌టి, ఇయు, ఆర్‌యుపిపిఏ సంఘాలు అన్ని స్థాయిల నాయకత్వంతోపాటు పెన్షనర్ల సంఘం, సిఐటియు, జెఏసి నాయకులు శిబిరాలకు వచ్చి సంఘీభావం తెలియజేశారు.

## విశాఖపట్నం జిల్లా

**నర్సీపట్నం :**

### పనిసర్దుబాటు ఉత్తర్వులు రద్దు చేయాలి

ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని లేకుంటే ప్రభుత్వం తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందని యుటియఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు హెచ్చరించారు. జనవరి 31న ఆర్‌డివో కార్యాలయం వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల ధర్నా నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల ఏడు నెలలు కావస్తున్నదని, నేటివరకు ఉపాధ్యాయ సమస్యలపై నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తుందని ధ్వజమెత్తారు. 2016 ఏప్రిల్‌లో ఫ్యాప్టో నాయకులకు ఇచ్చిన హామీలను నేటికీ నెరవేర్చలేదని, దాటవేత విధానాన్ని కొనసాగిస్తుందన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో గత్యంతరం లేని స్థితిలో పోరాటానికి పిలుపునివ్వవలసి వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలన్నారు.




ఫ్యాప్టో సీనియర్ నాయకులు ఎస్.వరహాలదొర శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం ఫ్యాప్టో జిల్లా నాయకులు ఆర్.ప్రకాశరావు, కాగిత అప్పారావు, దాసరి గేశ్వరరావు, మండలాల ఫ్యాప్టో నాయకులు సిహెచ్ తలుపులు, పడాల అప్పారావు, ఎం.చిట్టయ్య, కె.రాజుబాబు, ఎన్.శ్రీరామమ్మూర్తి, జి.అప్పలరాజు, కె.గంగరాజు, ఎస్.స్పర్జన్‌బాబు, వి.సత్తిబాబు, ఈవీ రమణ, రాజు, ఈశ్వరవర్మ, కె.సత్యనారాయణ, బి.రాఘవనాయుడు, వి.నాగేశ్వరరావు, ఫ్రాన్సిస్ తదితరులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### వర్క్ ఎడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను నిలుపు చేయాలంటూ ఫాప్టో ధర్నా




విద్యా సంవత్సరం చివరలో వర్క్ ఎడ్జస్ట్‌మెంట్ ఉపాధ్యాయులకు డిప్యుటేషన్లు వేయాలనే ఉత్తర్వులను నిలిపివేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫాప్టో) డిమాండ్ చేసింది. ఈ మేరకు డి.ఈ.ఓ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగింది. ఫ్యాప్టో స్టీరింగ్ కమిటీ సభ్యులు, యు.టి.ఎఫ్ తూర్పుగోదావరి జిల్లా గౌరవ అధ్యక్షులు ప్రభాకరవర్మ అధ్యక్షతన జరిగిన ఈ నిరసన ధర్నా శిభిరాన్ని యు.టి.ఎఫ్ ఆడిట్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ కె.సత్తిరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ అస్తవ్యస్థ నిర్ణయాలతో విద్యారంగాన్ని అస్థిరపరుస్తోందన్నారు. ఫ్యాప్టో స్టీరింగ్ కమిటీ సభ్యులు యస్.టి.యు జిల్లా ప్రధానకార్యదర్శి కె.వి.శేఖర్ మాట్లాడుతూ వెంటనే వర్కు ఎడ్జస్ట్‌మెంట్ ఉత్తర్వులను నిలుపుదలచేయాలని డిమాండ్ చేశారు. ఎపిటిఎఫ్ 193 జిల్లా అధ్యక్షులు టి.వెంకట్రావు మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలు విద్యారంగాన్ని నిర్వీర్యం చేసేలా ఉన్నాయన్నారు. డి.ఇ.ఓ కార్యాలయంలో సిటిజన్ చార్టర్ అమలు చేయాలని, విలీన మండలాల్లో డిఇఓ పూల్ ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్లు ఎం.ప్రభాకరరావు, ఎన్.జయలక్ష్మిలకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కామేశ్వరరావు, ఎపిటిఎఫ్ (257) జిల్లా అధ్యక్షులు వై. వెంకట్రాజు, వ్యాయోమోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఎల్.బాబ్జి, యు.టి.ఎఫ్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జోగా అప్పారావు, జిల్లా

# ప్రశ్నోత్తరాలు



*నిర్వహణ : టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు,*
ఐక్య ఉపాధ్యాయ సంపాదకవర్గ సభ్యులు
mail : ikyopadhyaya1975@gmail.com

ప్రశ్న : **నేను 31-05.2009న హెచ్ఎంగా ఉద్యోగ విరమణ చేశాను. అదే తేదీకి హెచ్ఎం కేడర్‌లో 6 సం॥లు పూర్తి అయినది. రిటైర్మెంట్ మరుసటి రోజు (1-06-2009)న నాకు 6 సం॥లు స్కేలు వర్తింపచేసి పెన్షన్ లెక్కిస్తారా?**

**- ఎమ్.రమణ, యలమంచిలి, విశాఖ**

జవాబు : జిఓ ఎంఎస్ నం.235; తేది.27.10.1998 ప్రకారం ఉద్యోగ విరమణ మరుసటి రోజు ఇంక్రిమెంట్ తేదీ అయితేనే ఆ ఇంక్రిమెంట్ పెన్షన్‌కు లెక్కిస్తారు. ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీం వర్తించదు.

ప్రశ్న : **ఎయిడెడ్ స్కూల్‌లో పనిచేస్తున్న భాషా పండితులకు హయ్యార్‌క్లాస్ అలవెన్స్ ఎంత చెల్లించబడుతుంది.**

**-కె.రాధ, గంగవరం, ప్రకాశం జిల్లా**

జవాబు: జిఓ నం.171; తేది.11.12.2015 ప్రకారం నెలకు రూ. 150/-లు చెల్లించబడుతుంది.

ప్రశ్న : **ఎల్‌టిసి ద్వారా ఒక ఉద్యోగి తన సర్వీసులో ఒకసారి దేశంలో ఎక్కడికైనా వెళ్ళవచ్చుకదా! ఆ వివరాలు తెలుపగలరు.**

**- బి.వెంకటాచలం, మెయిల్**

జవాబు : జిఓ నం.98; తేది.21.05.2011 ప్రకారం సర్వీస్ మొత్తం మీద ఒకసారి భారత దేశంలోని ఎక్కడికైనా వెళ్ళటానికి ఎల్‌టిసి ఉపయోగించుకోవచ్చు. బ్లాక్ పీరియడ్‌లోని చివరి రెండు సంవత్సరాలలో మాత్రమే వినియోగించుకోవాలి. గరిష్టంగా రాను, పోను 3500 కి.మీ. వరకు మాత్రమే అనుమతిస్తారు. రూ.12500/-లను మాత్రమే చెల్లిస్తారు.

ప్రశ్న : **నా భార్య ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయునిగా పని చేయుచున్నది. ఆమెకు 12 సం॥ల స్కేలు తీసుకొనకుండానే పదోన్నతి వచ్చింది. తదుపరి 12 సం॥ల స్కేలు తీసుకొని పదోన్నతి పొందిన జూనియర్‌తో స్టెప్అప్ తీసుకోవచ్చునా?**

**- టి.వి.రమేష్, మచిలీపట్నం**

జవాబు : తీసుకోవచ్చు.

ప్రశ్న : **స్కూల్ అసిస్టెంట్‌గా నేరుగా నియామకం పొందిన ఉపాధ్యాయునికి 45 సం॥ల వయస్సు నిండితే డిపార్ట్‌మెంట్ టెస్ట్‌లు పాస్‌కాకపోతే 12 సం॥ల స్కేలు మంజూరు చేయవచ్చా?**

**- ఎమ్.సుజాత, అమలాపురం**

జవాబు : మంజూరు చేయవచ్చు. జిఓ ఎంఎస్ నం.225; తేది.18.05.1999 ప్రకారం మొదటి ప్రమోషన్ స్కేలుకు 45 సం॥ల మినహాయింపు వర్తిస్తుంది. నేరుగా నియామకం పొందిన స్కూల్ అసిస్టెంట్‌కి 12 సం॥ల స్కేలు మొదటి ప్రమోషన్ స్కేలు అవుతుంది.

ప్రశ్న : **నేను సర్వీస్ మరియు కుటుంబ పెన్షన్ రెండూ తీసుకొనుచున్నాను. ఆదాయపు పన్ను లెక్కింపుకు రెండు పెన్షన్‌లను లెక్కలోకి తీసుకుంటారా? ఏ విధంగా చూపించాలి?**

**- పి.పరంధామయ్య, కర్నూలు**

జవాబు : అవును రెండు పెన్షన్‌లను ఆదాయపు పన్నుకు లెక్కిస్తారు. సర్వీస్ పెన్షన్‌ను వేతనాదాయంగాను, కుటుంబ పెన్షన్‌ను ఇతర ఆదాయంగా చూపించాలి.

ప్రశ్న : **ఈ సంవత్సరం రెండు డిఏలు కలవటం వలన నా ఆదాయం 5 లక్షలు దాటి 20 శాతం పన్ను పరిధిలోకి రావటం జరిగింది. ఆ డిఏలు గత సంవత్సర ఆదాయంలో చూపుకోవచ్చా?**

**- షరీఫ్, పెదపాలెం, గుంటూరు జిల్లా**

జవాబు : చూపుకోవచ్చు. గత సంవత్సరాలకి సంబంధించిన బకాయిలను ఆయా సంవత్సరాలలో చూపి పన్ను మినహాయింపు పొందవచ్చు. అందు కొరకు ఫారం-10ఇ సమర్పించవలసి వుంటుంది.

ప్రశ్న : **నేను పాత పెన్షన్ విధానంలో ఉన్న ఉద్యోగిని, సేవింగ్స్ కోసం నేను కూడా జాతీయ పెన్షన్ పథకంలో పెట్టుబడి పెట్టవచ్చా? లేక సిపిఎస్ ఉద్యోగులకు మాత్రమే పరిమితమా?**

**- వి.ఏడుకొండలు, నెల్లూరు**

జవాబు : జాతీయ పెన్షన్ పథకంలో ఎవరైనా పెట్టుబడి పెట్టవచ్చు. గరిష్టంగా 50వేలవరకు మదుపుచేసి ఆ మేరకు సెక్షన్ 80 సిసిడి క్రింద పన్ను మినహాయింపు పొందవచ్చు.

ప్రశ్న : **నేను పెన్షనర్‌ను. మాకు హెచ్ఆర్ఏ ఉండదు కదా! మేము ఇంటి అద్దెను ఏ విధంగా మినహాయింపు పొందాలి.?**

**- డి.మల్లిఖార్జునరావు, పొదిలి, ప్రకాశం**

జవాబు : హెచ్ఆర్ఏ పొందని వారు అద్దెభవనంలో నివాసం వుంటుంటే నెలకు రూ.5000/-లు వరకు సెక్షన్ 80 జిజి క్రింద మినహాయింపు పొందవచ్చు.

ప్రశ్న : **నేను సిపిఎస్ ఉద్యోగిని. నాకు సెక్షన్ 80సి క్రింద సేవింగ్స్ మొత్తం లక్షా ఇరవైవేల వరకు వస్తున్నాయి. అవికాక సిపిఎస్ మినహాయింపు రూ.52,000/- వరకు ఉన్నది. నేను సిపిఎస్ మొత్తాన్ని ఎలా చూపించాలి.**

**- జివిఎస్ ఆచార్యులు, శంకరం పల్లి**

జవాబు : మీకు సెక్షన్ 80సి క్రింద లక్షా ఇరవైవేల వరకు మినహాయింపులు వున్నవి కాబట్టి, సిపిఎస్‌కు చెల్లించిన మొత్తంలో రూ.30,000/-ల వరకు సెక్షన్ 80 సిసిడి(1) క్రింద, మిలిగిన రూ.23,000/-లకు సెక్షన్ 80సిసిడి (1బి) క్రింద చూపించి పన్ను మినహాయింపు పొందవచ్చు.

## పాఠకులకు గమనిక

ఇ–మెయిల్ (ikyopadhyaya1975@gmail.com) లేదా లేఖల ద్వారా ప్రశ్నలు పంపేవారు వారి పేరు, గ్రామం, జిల్లా పేరు, ఫోన్ నంబరు, ఐక్య ఉపాధ్యాయ చందానంబరు తప్పనిసరిగా వ్రాయాలి. ప్రశ్నలు సూటిగా, స్పష్టంగా ఉండాలి. జిఓ / మెమో కాపీలు కావలసిన వారు సంబంధిత జిల్లాలలో యుటియఫ్ కార్యాలయాలను లేదా బాధ్యులను సంప్రదించాలి. పత్రికా కార్యాలయం నుండి జిఓ / మెమో కాపీలు పంపుటకు వీలుకాదు.

కార్యదర్శులు యస్.యస్.వి.చలపతి, వి.చంద్రశేఖరరావు, సి.హచ్.వి. రమణ తదితరులు పాల్గొన్నారు. ఎపిటిఎఫ్(257) జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం, ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు పి.సుబ్బరాజు, ఎస్‌టియు నాయకులు డి.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

**రాజోలు :**

**ఉపాధ్యా సమస్యలు పరిష్కరించాలి**



జనవరి 30న ఫ్యాప్టో పిలుపుమేరకు రాజోలు పాత తాలూకా కేంద్రం వద్ద ఉపాధ్యాయ సమస్యలపై తహసీల్దార్‌కు మెమోరాండం సమర్పించడమైనది. ఈ కార్యక్రమంలో రాజోలు, మామిడికుదురు, మల్కిపురం, సఖినేటిపల్లి మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు నల్లి విశ్వనాథ్, కెవి శేఖర్, జి. సుబ్రహ్మణ్యం, జె.మోహనరావు మరియు నాలుగు మండలాల యుటియఫ్, ఎస్‌టియు, ఏపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

**చింతూరు :**



ఫ్యాప్టో ఆధ్వర్యంలో తాలూకా కేంద్రం చింతూరులో జనవరి 31న ధర్నా జరిగింది. ధర్నా శిబిరానికి టి.వెంకటయ్య అధ్యక్షత వహించారు. యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.కవిత మాట్లాడుతూ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో స్పందించకపోతే ప్రత్యక్ష కార్యాచరణకు ఉపాధ్యాయ సంఘాలు సిద్ధమవుతాయని అన్నారు. ఫ్యాప్టో ధర్నాకు గిరిజన సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి, మాజీ యంపి మిడియం బాబురావు మద్దతు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా ఉపాధ్యాయు ల సమస్యలు తీర్చాలని డిమాండ్ చేశారు. నూతన విద్యా విధానంలో అనేక సవరణలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విలీన నాలుగు మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బివి ప్రసాద్, కె.ప్రభాకర్, పి.కన్నారావు, యువి రావు, పి.రాజారావు, యస్.నాగేశ్వరావులు నాయకత్వం వహించారు. ఎంఆర్‌ఓకి మెమోరాండం సమర్పించారు.

## పశ్చిమగోదావరి జిల్లా

**తణుకు :**

ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలపట్ల, విద్యారంగంపట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా జనవరి 30న తణుకు పాత తాలూకా కేంద్రం వద్ద జరిగింది. ఈ ధర్నాలో సిపిఎస్ రద్దు, ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధన, సిసిఇ విధానంలో పనిభారం తగ్గింపు, అప్‌గ్రేడ్ చేసిన పిఇటి, పండిట్ పోస్టులభర్తీ, 10వ పిఆర్‌సి బకాయిలు, మున్సిపల్ టీచర్ల సర్వీస్ రూల్స్ సవరణ, ఎయిడెడ్ పోస్టుల భర్తీ తదితర డిమాండ్లతో ఆందోళన కార్యక్రమం నిర్వహించుట జరిగింది. ఈ ధర్నాలో ఫ్యాప్టో నాయకులు రాజగోపాల్, పివిఎన్‌వి ప్రసాద్, పి.విష్ణు మూర్తి, వి.రామమోహన్, ఐ.రాంబాబు, టిటి జయకుమార్, ఆర్‌విఎం శ్రీనివాస్, ఎస్‌డి శ్రీనివాస్, సిహెచ్.వి.సత్యనారాయణ, ఎస్.జయప్రభ, పివి సాయివర్మ, సిఎన్‌జిసి నాయకులు ఈ ధర్నా కార్యక్రమానికి మద్దతు ప్రకటించారు.

## కృష్ణాజిల్లా

**ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సంఘాల ధర్నా**

**విజయవాడ :**

ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధనకు ముఖ్యమంత్రి చొరవ చూపించి రాష్ట్రపతి సవరణ ఉత్తర్వులు తీసుకురావాలని యుటియఫ్ రాష్ట్ర కోశాధికారి కె.సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్య లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో జనవరి 31న నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొన్నారు. గాంధీనగర్‌లోని ధర్నాచౌక్ వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సామాజిక భద్రతను హరించే కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని తక్షణమే రద్దు చేసి 1980 రివైజ్డ్ పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎయిడెడ్ టీచర్లకు పదోన్నతులు కల్పించాలన్నారు. ఉపవిద్యాధికారుల ఖాళీల న్నింటినీ భర్తీ చేయాలని కోరారు. ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఇ.షణ్ముర్తి మాట్లాడుతూ 2008 డిఎస్‌సి హామీ పత్రాల టీచర్ల పిఆర్‌సి వేతనాల్లో వ్యత్యాసాన్ని సవరించాలన్నారు. సిసిఇ విధానం అమలు, పరీక్షల నిర్వహణపై సమీక్ష చేయాలని సూచించారు.

యుటియఫ్ నగర ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ 10 నెలల పిఆర్‌సి బకాయిలు, 2016 సంవత్సర రెండు విడతల డిఏలను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం మధ్య ఎలాంటి శిక్షణా తరగతులను నిర్వహించొద్దని కోరారు. ఎస్‌టియు నగర అధ్యక్షులు ఎస్.మస్తాన్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో కృష్ణాజిల్లా అధ్యక్షుడు ఎస్‌పి మనోహర్ కుమార్, యుటియఫ్ గౌరవాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు, నగర కోశాధికారి బి.సుబ్బారెడ్డి, నాయకులు సిహెచ్.పద్మావతి, ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి జె.శ్రీనివాసరావు, నాయకులు వితిఆర్ నెహ్రూ, ఏపిటిఎఫ్ నగర కార్యదర్శి రామశర్మ తదితరులు పాల్గొన్నారు.

**ముదినేపల్లి :**

ఫ్యాప్టో ఆధ్వర్యంలో కైకలూరు మండల కేంద్రం వద్ద ఉపాధ్యా యులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు తూ ఐక్య పోరాటాలతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమవుతా యన్నారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు. యుటియఫ్ జిల్లా కార్యదర్శి టి.సీతారామయ్య, యుటియఫ్ మండల కార్యదర్శి వి.రాజారావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.యశోదకృష్ణ, కార్యదర్శులు గోవిందరాజులు, బిఎన్‌వి సత్యనారాయణ, వెంకటరత్నం పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

**పని సర్దుబాటు రద్దు చేయాలని ఫ్యాప్టో ధర్నా**

ఉపాధ్యాయుల పని సర్దుబాటు ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో గుంటూరు జిల్లా విద్యాశాఖాధి కారి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూన్ నెలలో మూలనదేసిన ఉత్తర్వులను విద్యా సంవత్సరం ముగుస్తున్న సమయంలో మళ్ళీ బయటకు తేవడ తగదన్నారు. పాఠశాలలకు ఎటువంటి ఉపయోగం ఉండదన్నారు. ప్రభుత్వం ఏకపక్షంగా ఉత్తర్వులు ఇస్తుందని, ఇవి నిరంతరం ఉపా ధ్యాయులను ఆందోళనకు గురిచేసే విధంగా ఉంటున్నాయని అన్నారు. మొత్తంమీద పాఠశాలలకు తీవ్ర నష్టం కలిగించే ఈ చర్యలను అందరూ ఖండించాలని చెప్పారు. ఈ ఉత్తర్వులను రద్దుచేయకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని చెప్పారు.

ఫ్యాప్టో కో–కన్వీనర్ జోసెఫ్ సుధీర్‌బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలతో చర్చించకుండా ఇటువంటి ఉత్తర్వులు ఇవ్వడం సరి కాదన్నారు. ఫ్యాప్టో కోశాధికారి శౌరిరాయలు మాట్లాడుతూ సర్దుబాటు ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలన్నారు. ధర్నా కార్యాలయంలో యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంతరావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు పి.ఐ.పాల్‌రాజు, ఆదినారాయణ, ఎండి గయాసుద్దౌలా, టిఎస్ఎల్ఎన్ మల్లేశ్వరరావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్, సభ్యులు ఆర్.రమేష్, జిల్లా సహాధ్యక్షురాలు బి.ఆదిలక్ష్మీ, జిల్లా కార్యదర్శి డి.లక్ష్మీ పార్వతి, ఫ్యాప్టో సభ్య సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**మంగళగిరి :**

సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని, సిసిఇ విధానాన్ని పున:సమీక్షించాలని ఫ్యాప్టో చైర్మన్ పి.బాబురెడ్డి డిమాండ్ చేశారు. జనవరి 31న మంగళగిరిలో జరిగిన ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) ధర్నా శిబిరాన్ని ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ధర్నా శిబిరానికి ఫ్యాప్టో నాయకులు యు. రాజశేఖర్, కె.జోజప్ప అధ్యక్షత వహించారు. బాబురెడ్డి ప్రసంగిస్తూ ఫ్యాప్టో డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించకుంటే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని అన్నారు. ఈ ధర్నాలో ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు ఎన్. కుమార్‌రాజా, యుటియఫ్ జిల్లా కోశాధికారి ప్రేమ్‌కుమార్, ఆడిట్ కన్వీనర్ కె.రవిచంద్రశేఖర్, మంగళగిరి ప్రాంతీయ యుటియఫ్ నాయకులు ఎ.వెంకటేశ్వరరావు, పేర్రాజు, యు. ఏడు కొండలు, నాయక్, జి.శివనాగేశ్వర రావు, కె.సీతారామయ్య, ఎ.శ్రీనివాస్, సతీష్, ఇతర సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కర్నూలు జిల్లా**

**ఎమ్మిగనూరు :**

### ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు తాలూకా కేంద్రంనందు ఫ్యాప్టో ధర్నా కార్యక్రమం జనవరి 30న జరిగింది. దాదాపు 300మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కరీం ధర్నా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. యుటియఫ్ జిల్లా సహాధ్యక్షురాలు ఎన్.నాగమణి, జిల్లా కార్యదర్శి జె.యల్లప్ప మరియు సిఐటియు నాయకులు కర్రెన్న, రెవెన్యూ అసోసియేషన్ నాయకులు బలరాం పాల్గొని ప్రసంగించారు.

**తూర్పుగోదావరి జిల్లా**

**కడియం :**

### మండల విద్యాశాఖాధికారి వైఖరికి నిరసన

యుటియఫ్ కడియం మండల శాఖ ఆధ్వర్యంలో జనవరి 27న మండల విద్యాశాఖాధికారి వైఖరికి నిరసనగా విద్యా వనరుల కేంద్రం వద్ద ధర్నా జరిగింది. మండల విద్యాశాఖాధికారి గత సంవత్సరం కాలంగా సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్య వైఖరితో వ్యహరిస్తు న్నారు. మహిళా ఉపాధ్యాయిని టి.నాగమణి గత వేసవి సెలవుల్లో జిల్లా విద్యాశాఖాధికారి అనుమతితో విదేశాలకు వెళ్ళి తిరిగి వచ్చి విధులలో చేరారు. అయినా డిఇఓ క్లారిఫికేషన్ కావాలంటూ ఆమె జీతాన్ని నిలిపి వేయటం, షోకాజ్ నోటీస్ ఇవ్వటం, డిఇఓ జీత మంజూరు ఉత్తర్వు ఇచ్చినా బిల్లు చేయకపోవటం, జనవరిలో ధర్నాకు పిలుపు ఇచ్చినా సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిం చడంతో ఎంఇఓ మొండి వైఖరిని నిరసిస్తూ ధర్నాను నిర్వహించారు. ధర్నా సమస్య పరిష్కారమయ్యేంతవరకు రాత్రి 10 గంటల వరకు కొనసాగింది. చివరకు ఎంఇఓ ధర్నా శిబిరంలో ఉపాధ్యాయురాలికి సఫిక్స్ ఉత్తర్వులు ఇచ్చారు.

ఈ ధర్నాలో జిల్లా కార్యదర్శి జ్యోతిబసు, షరీఫ్, సీనియర్ నాయకులు పుల్లయ్య, మహిళా నాయకులురాలు అరుణకుమారి, విజయగౌరి, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఇవివిఎస్ఎస్ ప్రసాద్, కె.గోవిందు, సమీప మండల బాధ్యులు 100మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ముందు హడావిడి ఉత్తర్వులు ఇచ్చిన ప్రభుత్వం

గత రెండున్నర సంవత్సరాలుగా ఉపాధ్యాయ సంఘాలు చేసిన ప్రాతినిధ్యాలు, ఆందోళనలకు స్పందించని ప్రభుత్వం ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నోటిఫికేషన్ ముందు హడావిడిగా ఉత్తర్వులు విడుదలచేసి ఇచ్చామని చెప్పడం ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్ల కోసమే అని యుటియఫ్ విమర్శించింది.

విద్యాశాఖ సమీక్ష పేరుతో ప్రధానోపాధ్యాయుల, ఎంఇఓలను, టీచర్లను విజయవాడకు రావాలని డిఇఓలు, మున్సిపల్ కమీషనర్లు ఆదేశాలు జారీ చేశారని వారు అన్నారు. ఆర్‌టిసి బస్సులు, ప్రైవేట్ సంస్థల బస్సులు ఏర్పాటు చేయడం ఎన్నికల ప్రచారం కోసమే అని రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు అన్నారు.

గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో చెప్పిన హామీలే ఇప్పటికి అమలు కాలేదన్నారు. 1,64,000మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు పెన్షన్ లేక కుటుంబాలు కనీస భద్రతను కోల్పోతున్నాయని ప్రభుత్వం వెంటనే కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని అన్ని సంఘాలు డిమాండ్ చేస్తున్నప్పటికి దీనిపై ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు.

ఎంఇఓ పోస్టుల భర్తీ, అప్‌గ్రేడేషన్, ఎయిడెడ్ ప్రమోషన్స్, మున్సిపల్ సర్వీస్ రూల్స్ ఉత్తర్వులు ఇచ్చామని ప్రకటించినా అవి ఆచరణలో అమలు కాకుండా ఇచ్చారని యుటియఫ్ నాయకులు అన్నారు. నిజంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల మీద అంత ప్రేమ ఉంటే ఇప్పటివరకు ఆర్థిక భారంలేని సమస్యలైనా పరిష్కరించి ఉండేవారని, ఇది కేవలం ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్లను ఆకర్షించడం కోసమే అని వారమన్నారు.

ఎన్నికల తర్వాత ఇవన్నీ అమలు కావాలంటే మాకే ఓట్లు వేయాలనే ప్రమాదం కూడ ఉందన్నారు. ప్రజాస్వామ్యయుతంగా అన్ని సంఘాలతో చర్చించాల్సిన మంత్రులు రహస్య సమావేశాలు నిర్వహించడమేటని వారు ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందే ప్రతి సంవత్సరం డిఎస్‌సి అని మానిఫెస్టోలో చెప్పారు. కానీ ఇప్పటికి ఒక్క డిఎస్‌సి కూడ వేయకపోగా రేషనలైజేషన్‌తో ఉన్నా యుపి స్కూల్సు మూసివేసి, పోస్టుల రద్దుకు ప్రతిపాదనలు ఎందుకు చేశారని విమర్శించారు. డిఇఓ పూల్‌లో ఉన్నవారి పరిస్థితి ఏమిటో చెప్పాలన్నారు.

హ్యాపీ సండేలు రాజధానిలో జరుగుతున్నాయి కానీ జిల్లాల్లో డిఇఓలు ఆదివారాలు కూడా పాఠశాలలు నడుపుతున్నారని అన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇప్పటివరకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.

మోడల్ ప్రాథమిక పాఠశాలలు 120 కోట్లు, ఉన్నత పాఠశాలల లాబ్, లైబ్రరీ ఏర్పాటు చేయాలి. అన్ని పాఠశాలలకు వైఫై ఏర్పాటు చేసేముందు అన్నింటిలో కంప్యూటర్ ఫ్యాకల్టీలను నియమించాలని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంలో ఉండేది మిత్ర పక్షమే అయినప్పటికి సర్వీసు రూల్స్ ఫైలు రెండేళ్ళలో ఎందుకు పూర్తి కాలేదో చెప్పాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, కల్పించి, టీచర్లకు బోధనేతర పనులు పెట్టకుండా స్వేచ్ఛగా చదువు చెప్పనిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు.

# సమస్యలపై ప్రాతినిధ్యాలు

## తూర్పుగోదావరి జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలపై కలెక్టరుకు వినతి



జిల్లాలోని ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అరుణకుమార్‌కు యు.టి.ఎఫ్. జిల్లాశాఖ వినతిపత్రం అందజేసింది. ఉన్నత పాఠశాలల్లో కంప్యూటర్ ఆపరేటర్లను నియమించాలని, జిల్లా రిసోర్స్ సెంటర్ నిర్మాణం చేయాలని కోరారు. విలీన మండలాల్లో ప్రత్యేక డి.యస్సీ ద్వారా ఉపాధ్యాయ పోస్టులను భర్తీచేయాలని, ప్రాథమిక పాఠశాలల్లోని కంప్యూటర్ లాబ్‌లకు డిజిటల్ తరగతులకు సంబంధించిన సామాగ్రి సరఫరా చేయాలని కోరారు. జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలల్లో అధ్యాపకేతర సిబ్బందిని సర్దుబాటు చేయాలని, ఉపాధ్యాయుల పదోన్నతులను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జె.ఎ.సి. ఛైర్మన్ బూరిగ ఆశీర్వాదం యు.టి.ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డి.వి.రాఘవులు, టి.కామేశ్వరరావు, గౌరవ అధ్యక్షులు జి.ప్రభాకరవర్మ, జోగా అప్పారావు, ఎస్.జ్యోతిబసు, ఎమ్.ఆర్.సి.మోహన్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### సెలవుల్లో హాజరు కావాలని ఇచ్చిన ఉత్తర్వును రద్దు చేయాలి



సంక్రాంతి సెలవుల్లో కూడా ఉపాధ్యాయులు విధిగా హాజరు కావాలని మంగళగిరి మున్సిపల్ కమీషనర్ యిచ్చిన ఉత్తర్వులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శాసనమండలి సభ్యులు బొడ్డు నాగేశ్వర రావు, యుటియఫ్ గుంటూరు జిల్లా నాయకులు డిఆర్ఓ నాగబాబును కలిసి మెమోరాండం సమర్పించారు. సదరు విషయాన్ని కలెక్టరు దృష్టికి కూడా తీసుకెళ్ళాలని ప్రాతినిధ్యం చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 11 నుండి 19వరకు పాఠశాలలకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. అయితే మంగళగిరి మున్సిపల్ కమీషనర్ మాత్రం మంగళగిరి మున్సిపల్ ఉపాధ్యాయులందరూ 11 నుంచి 13 వరకు విధిగా హాజరుకావాలని, సదరు కాలానికి ఎటువంటి సెలవులు మంజూరు చేయబడవని ఆర్ఓసి నం.257/2016/సి2 సర్క్యులర్ జారీ చేశారు. అంతేకాక ప్రధానోపాధ్యాయుల సమావేశం పేరుతో సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 9.30 గంటల వరకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇది సరికాదని అన్నారు. డిఆర్ఓను కలిసినవారిలో ఎమ్మెల్సీ బి.నాగేశ్వరరావుతోపాటు యుటియఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కె.నాగమల్లేశ్వరరావు, ఎం.హనుమంత రావు, గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు మంజూరు చేయాలి



గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (జిజిహెచ్)లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో వున్న మెడికల్ బిల్లులను వెంటనే క్లియర్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ గుంటూరు జిల్లా శాఖ జిజిహెచ్ సూపరింటెండెంట్ రాజు నాయుడును కలిసి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయుల మెడికల్ బిల్లులు సంవత్సరల తరబడి పెండింగ్‌లో ఉన్నాయని, రెండు, మూడు సం॥ల నుంచి కూడా బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, సిబ్బందిని కలిసిన వారి బిల్లులు వెంటనే క్లియర్ అవుతున్నాయని, కలవని వారి బిల్లులు సం॥ల తరబడి పెండింగ్‌లో పెట్టి ఉంచుతున్నారని, అంటే అవినీతికి అస్కారం ఉండే విధంగా వ్యవహరిస్తున్నారని ఈ పద్ధతిని మార్చుకొని బిల్లులను వెంటనే క్లియర్ చేయకపోతే ఫిబ్రవరి 19న జిజిహెచ్ ముందు ధర్నా చేస్తామని ధర్నా నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ మేరకు జిజిహెచ్ సూపరిండెంట్ స్పందించి గుంటూరు జిల్లా కమిటీని చర్చలకు పిలవటం జరిగింది.

జిజిహెచ్ కార్యాలయం గుంటూరులో సూపరిన్‌డెంట్ డా॥ డిఎస్ రాజూనాయుడు సమక్షంలో యుటియఫ్ జిల్లా నాయకత్వం ఆధ్వర్యంలో జనవరి 18న చర్చలు జరిగినాయి. ఈ చర్చలు సందర్భంగా 2012 నుండి సుదీర్ఘ కాలం పెండింగ్‌లో వున్న మెడికల్ బిల్లులు, బిల్లులు మంజూరులో వరుస క్రమాన్ని పాటించని పద్ధతిని తీవ్రస్థాయిలో అధికారులను ప్రశ్నించడం జరిగినది. అదేవిధంగా ఒక క్రమపద్ధతిలో బిల్లులు మంజూరు చేయ కుండా వ్యక్తిగతంగా కలిసిన వారి బిల్లులు ముందుగా మంజూరు చేయడం, అలా కలపనివారి బిల్లులు దీర్ఘకాలం పెండింగ్‌లో వుండటంలో వున్న మతలబుని ప్రశ్నించడం జరిగినది. మెడికల్ బిల్లుల మంజూరులో పారదర్శకతను ప్రదర్శించడానికి కంప్యూటర్ ఆన్‌లైన్ చేయాలని చర్చల సందర్భంగా డిమాండ్ చేయడం జరిగినది.

ఈ సందర్భంగా డా॥ డిఎస్ రాజూనాయుడు మాట్లాడుతూ 2016 డిసెంబర్ 31 నాటికి జిజిహెచ్‌కి వచ్చిన మెడికల్ బిల్లులన్నింటిని 2017 ఫిబ్రవరి 15 నాటికి పెండింగ్ లేకుండా మంజూరు చేస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు. అలాగే జనవరి 1 నుండి వచ్చిన బిల్స్ అన్నింటిని ఆన్‌లైన్ చేసి పారదర్శకతను ప్రదర్శిస్తానని చెప్పారు. ఇక నుండి వచ్చిన ప్రతి బిల్లుని 45 రోజులలోపు మంజూరు చేస్తామని వ్రాతపూర్వక హామీ ఇచ్చారు. ఈ మేరకు జనవరి 19న జరిగే ధర్నాని తాత్కాలికంగా వాయిదా వేశారు. చర్చలలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్. వెంకటేశ్వర్లు, యుటియఫ్ జిల్లా గౌరవాధ్యక్షులు ఎండి గౌస్, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, జిల్లా కార్యదర్శులు పిఐ పౌల్‌రాజు, ఎం.కళాధర్, జి.శివపూర్ణయ్య, ఆసుపత్రి ఏడి, సహాయ సంచాలకులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సదస్సులు-సమావేశాలు

## శ్రీకాకుళం జిల్లా

### సిపిఎస్ రద్దు చేయాలి




కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉమ్మడి సర్వీస్‌రూల్స్ రూపొందించి ఎంఇఓ, డైట్ లెక్చరర్స్,లెక్చరర్స్ పోస్టులకు ప్రమోషన్లు కల్పించాలని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనవరి 22న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో యుటియఫ్ జిల్లా ఆఫీసు బేరర్ల సమావేశం జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో జిల్లా ప్రధానకార్యదర్శి చౌదరి రవీంద్ర కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఫిబ్రవరి 5న గుంటూరులో మున్సిపల్ టీచర్ల సదస్సు జరుగుతుందని సదస్సుకు శ్రీకాకుళం, ఆముదాలవలస, ఇచ్ఛాపురం మున్సిపల్ ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ మాట్లాడుతూ జనవరి 30,31 తేదీల్లో తాలూకా స్థాయిలో, ఫిబ్రవరి 13న జిల్లా స్థాయిలో, ఫిబ్రవరి 27న రాష్ట్ర స్థాయిలో ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారాన్ని డిమాండ్ చేస్తూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాలు జరుగుతాయని వాటిని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో యుటియఫ్ వివిధ ప్రజా సంఘాలు బలపర్చిన పిడిఎఫ్ అభ్యర్థి ఎ.అజశర్మ గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్షులు మోహనరావు మాట్లాడుతూ గడిమెల్ల అధ్యయన వేదిక స్టడీ సర్కిల్స్ ప్రతీనెలా నిర్వహించాలని కోరారు. బాషా పండితులు, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్, ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని సమావేశం డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో గౌరవాధ్యక్షులు కె.కామేశ్వరరావు, సహాధ్యక్షులు బి.శ్రీరామమూర్తి, ఎం.వాగ్దేవి, కోశాధికారి పి.అప్పారావు, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.కిషోర్‌కుమార్, జిల్లా కార్యదర్శులు ఆరిక భాస్కర రావు, ఎస్.వెంకటరావులు, బి.మహేశ్వరరావు, జి.కౌదండరావు, ఎల్. బాబురావు, డి.ప్రకాశరావు, జి.చంద్రశేఖరనాయుడు, బి.విజయ కుమారి, కె.వి.శ్రీరామమూర్తి, తమ్మినేని వైకుంఠరావు, హెచ్.అన్నాజి రావు తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ సమావేశం

ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ శ్రీకాకుళం జిల్లా శాఖ సమావేశం జనవరి 8న స్థానిక శ్యామల స్టడీ సెంటర్, గుంట లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి అజశర్మకు ఏపిఎంఎస్‌టిఎఫ్ శ్రీకాకుళం జిల్లా శాఖ సంపూర్ణ మద్ధతు ప్రకటించింది. యుటియఫ్ 10వ తరగతి ఇంగ్లీషు మీడియం మోడల్ పేపర్స్‌ను రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ ఆవిష్కరించి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు అందజేశారు. త్వరలో అకడమిక్ సెల ప్రారంభించాలని సూచన మేరకు శ్రీకాకుళం ఏపిఎంఎస్‌టిఎఫ్ ఆధ్వర్యాన అకడమిక్ సెల్ ఏర్పాటు చేయుటకు కమిటీ తీర్మానం చేసింది.




శ్రీకాకుళం ఆదర్శ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రిన్సిపాళ్ళు, టీచర్లు పాల్గొన్న ఈ సమావేశంలో ఆదర్శ పాఠశాలలో పనిచేస్తున్న రెగ్యులర్ సిబ్బందికి 10వ పిఆర్‌సిలో ఉన్న వ్యత్యాసాలలో ఉన్న లోపాలను సవరించి పిజిటి, టిజిటిలకు ఒకే మాదిరి వేతన స్కేలును ఇవ్వ వలసిందిగా ప్రధానకార్యదర్శి బి.సురేష్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌంటి గిరిధర్ మాట్లాడుతూ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్, డిఎ, కారుణ్య నియామకాలు, ఆరోగ్య కార్డులు మరియు పెన్షన్ స్కీమ్ తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అధ్యక్షులు గుంట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలల్లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం పట్టించు కోవడం లేదన్నారు. బాలికల విద్యను అభివృద్ధి చేసేందుకు ఏర్పాటు చేసిన ఆదర్శ బాలికల వసతి గృహాలలో ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించి త్రాగునీరు, ప్రహరి నిర్మించి వసతి గృహాలను వెంటనే ప్రారంభించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు వెంకటేశ్వరరావు, టి.ప్రసాద్, కోశాధికారి రాజు, ఉపాధ్యక్షులు లక్ష్మునాయుడు, నారాయణప్పడు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాళ్ళు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా

### కుటుంబ సంక్షేమ పథకంతో సాయం

జనవరి 22న కాకినాడ యుటియఫ్ హోమ్‌లో కుటుంబ సంక్షేమ పథకం జిల్లా కార్యవర్గ సమావేశం రాష్ట్ర కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంక్షేమ పథకం గౌరవాధ్యక్షులు జి.చిట్టిబాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు యుటియఫ్ కుటుంబ సంక్షేమ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటున్నదని, దీనిని కొనసాగించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు. ఇప్పటి వరకూ పథకంలో 194మంది సభ్యులు మరణించగా వారి కుటుం బాలకు రూ.1.71 కోట్లు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు చిట్టిబాబు వివరించారు. పథకంలో సభ్యులను నూతనంగా చేర్చుకొనేదానికి, మరణించిన వారి కుటుంబాలకు 2 లక్షల రూపాయల చొప్పున సంఘీభావ విరాళం చెల్లించేందుకు సమావేశం తీర్మానించింది. సమావేశంలో కార్యదర్శి సిహెచ్‌వి రమణ, ఉపాధ్యక్షులు చక్రవర్తి, కోశాధికారి డిఎస్ నాగేశ్వరరావు, సహాయకార్యదర్శి పి.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### మున్సిపల్ ఉపాధ్యాయుల, పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర సదస్సు

అపరిష్కృతంగా వున్న మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పాఠశాలల సమస్యల పరిష్కారానికి ఫిబ్రవరి 5 గుంటూరులో ఏపి యుటియఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు జరుగుతుందని యుటియఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి తెలిపారు. రాష్ట్ర సదస్సు సందర్భం లో గుంటూరులో జరిగిన సమావేశంలో బాబురెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఉపాధ్యాయులకు ఇచ్చిన సర్వీస్‌రూల్స్‌నందు చాలా అసంబద్ధాలు వున్నాయని వాటిని సవరిం చాలని మున్సిపల్ మంత్రిని కోరినా స్పందన లేదని విమర్శించారు. ఇంగ్లీషు మీడియం పేరుతో విద్యా సంవత్సరం మధ్యలో ఉత్తర్వులు ఇవ్వడాన్ని తీవ్రస్థాయిలో ప్రతిఘటన చేయడంవల్ల తాత్కాలికంగా రద్దు చేసినా భవిష్యత్‌లో ఈ ప్రమాదం వుందని తెలిపారు. మున్సిపల్ పాఠశాలల్లోని ప్రధానోపాధ్యాయులను గజిటెడ్ హోదా కల్పించాలని అలాగే పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలనే డిమాండ్‌తో సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ పట్టణీకరణ పెరుగుతున్న నేపథ్యంలో మరన్ని పాఠశాలలను స్థాపించాలని వున్నా వున్న పాఠశాలలను మూసివేయడం ఇంగ్లీషు పేరుతో విద్యార్థులను డ్రాప్‌అవుట్ అయ్యే పద్ధతిని ఉపసంహరించుకోకపోతే తీవ్రస్థాయిలో ఉద్యమ చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వం కావాలనే ఒక ప్రణాళిక పద్ధతిలో మున్సిపల్ పాఠశాలలను కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం సరి అయిన విధానం కాదని విమర్శించారు. ఇలాంటి సమస్యల పరిష్కారానికి గుంటూరులో జరిగే రాష్ట్ర సదస్సుని జయ ప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు, యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎం.హనుమంత రావు, కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్, యుటియఫ్ జిల్లా నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు, బురాన్‌ఆలి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం తప్పదు



ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను తక్షణమే పరిష్కరించక పోతే ఉద్యమాలు తప్పదని రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా అన్నారు. జనవరి 26న యుటియఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ "విద్యారంగ, ఉపాధ్యా యుల సమస్యలు" నేటికి పరిష్కారానికి నోచుకోలేదన్నారు. సర్వీస్ రూల్స్ సాధనలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడం మూలానే సర్వీస్ రూల్స్ ఇంకా అమలు కాలేదన్నారు. పిఆర్‌సి అమలై రెండేళ్ళ కావస్తున్నా వాటి బకాయిలను ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించడం లేదని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన డిఏను కూడా ప్రభుత్వం చెల్లించడం లేదన్నారు. త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్ట భద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా డా॥ ఎం.గేయానంద్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహారెడ్డి గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎం.విజయకుమార్, ఎస్‌వి సుబ్బరాజులు మాట్లాడుతూ ఉద్యోగుల సామాజిక భద్రతవున్న పెన్షన్‌ను రద్దుచేసి పిఎఫ్‌ఆర్‌డిఏ చట్టం ద్వారా కాంట్రిబ్యూటరీ పెన్షన్‌ను అమలు లోకి తెచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పుడు ఉద్యోగులు సిపిఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యమిస్తున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. మున్సిపల్ పాఠశాలల్లో పండిట్, పిఇటి పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, ఎయిడెడ్ పాఠశాలల్లోని ఖాళీలను భర్తీ చేయాలని, డిమాండ్ చేశారు. ఫ్యాప్టో పిలుపుమేరకు ఆందోళనా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సహాధ్యక్షులు డి.క్రిష్ణారెడ్డి, ట్రెజరర్ బి.హరి ప్రసాద్, జిల్లా కార్యదర్శులు ఎస్.జాబీర్, వై.రవికుమార్, రాజారమేష్, ప్రేమ్‌కుమార్, చెంగల్‌రాజు, మహేష్‌బాబు, సరస్వతి, శ్రీధర్‌రెడ్డి, వై. మస్తానయ్య, నరసింహరావు, రామాంజనేయులు, శ్రీనివాసులు, రమణ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయుల పదోన్నతులు తక్షణమే చేపట్టాలి

ఉపాధ్యాయుల నెలసరి పదోన్నతులు తక్షణమే చేపట్టాలని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు మాదన విజయకుమార్, ఎస్‌వి సుబ్బరాజులు డిమాండ్ చేశారు. జనవరి 24న జరిగిన సమావేశంలో వారు ప్రసంగిస్తూ జిల్లాలో ఉన్నత పాఠశాలల్లో పాఠశాల సహాయకుల పోస్టులు ఖాళీగా వున్నాయని, వాటికి విద్యాశాఖ వారు పదోన్నతులు చేపట్టడం లేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాలలో నెలసరి పదోన్నతులు చేపట్టినా, కడప జిల్లాలో మాత్రము చేపట్టకపోవడం దారుణమన్నారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయం వారు పలు కారణాలతో పలుమార్లు పదోన్నతులను వాయిదా వేస్తున్నారని ఆరోపించారు. త్వరలో శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులోనికి రానున్నందని తక్షణమే షెడ్యూల్ ప్రకటించి పదోన్నతులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## విజయనగరం జిల్లా

### ఎస్ఎస్‌సి మోడల్ టెస్ట్ పేపర్లకు విశిష్ట ఆదరణ




యుటియఫ్ అకడమిక్ విభాగం ముద్రించిన ఎస్ఎస్‌సి మోడల్ టెస్టు పేపర్లకు ఉపాధ్యాయుల నుండి, విద్యార్థుల నుండి మంచి ఆదరణ లభించింది. విజయనగరం జిల్లాలో రాష్ట్ర కౌన్సిల్ సందర్భంగా కౌన్సిల్ వేదిక నుండి ప్రముఖులతో టెస్టు పేపర్లను ఆవిష్కరించగా, జిల్లాలో జిల్లా విద్యాశాఖాధికారి ఎస్.అరుణకుమారి రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, గిరిజన సంక్షేమ ప్రాజెక్టు అధికారి పార్వతీపురం ఐటిడిఏ కార్యాలయంలో, బొబ్బిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ టి.అచ్యుతవల్లి గొల్లపల్లి మున్సిపల్ హైస్కూల్‌లో ఆవిష్కరించారు. జిల్లా వ్యాప్తంగా పుస్తకాలకు ఆదరణ లభించింది.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యాభివృద్ధికి యుటియఫ్ ఎనలేని కృషి చేస్తుందని, ప్రతియేటా వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక శ్రద్ధ పెట్టి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని, అలాగే మెటీరియల్ అందిస్తున్నారని అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ నాయకత్వం కె.విజయగౌరి, ఎస్. మురళీ మోహన్, టి.రమేష్, వి.ప్రసన్నకుమార్, పి.మధు, జి.శ్రీనివాస్, కృపానందం, ఎ.శ్రీను, అచ్యుతరావులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు అవగాహన కార్యక్రమం



**గరివిడి:** యుటియఫ్ గరివిడి మండలశాఖ జనవరి 28న సిసిఇ విధానంలో మొట్టమొదటిసారిగా 10వ తరగతి విద్యార్థులకు "అవగాహన సదస్సు" నిర్వహించింది. ఏఎస్ శ్రీనివాస్ అధ్యక్షతన, జిల్లా కార్యదర్శి సభ ప్రారంభకులు, డివైఇఓ బి.లింగేశ్వరరెడ్డి మరియు ఎంఇఓ బి.పుష్పరావు, మానసిక శాస్త్ర నిపుణులు మజ్జి భూషణరావు, అదేవిధంగా సబ్జెక్ట్ ఎక్సపర్ట్స్ ఎ.కుసుమన్న (ఇంగ్లీషు), జె.రమేష్ చంద్ర పట్నాయక్ (మాథ్స్), ఓ.సురేష్‌బాబు (పిఎస్), జి.సన్యాసి నాయుడు (బిఎస్), రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.కృష్ణారావు, యుటియఫ్ జిల్లా ప్రెసిడెంట్ కె.శ్రీనివాసరావు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జయంరఘునాథరాజు, జి.రాజారావు మరియు బి.బంగ్రరాజు, బి. రాజశేఖర్ మరియు అన్ని హైస్కూలు హెడ్మాస్టర్లు తదితరులు హాజరయ్యారు.

## గుంటూరుజిల్లా

### ప్రతిభాపరీక్షలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి



**ఈపూరు :** ప్రతిభా పరీక్షలు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీస్తాయని కృష్ణా-గుంటూరు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. జనవరి 29న ఈపూరు మండల కేంద్రంలో యుటియఫ్ ఈపూరు మండల శాఖ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ జరిగింది. మండలంలోని 5,10 తరగతులకు చెందిన 700మంది విద్యార్థులతో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌కు విశేష స్పందన వచ్చినది.

గుంటూరు జిల్లా యుటియఫ్ ప్రధానకార్యదర్శి ఎం.హనుమంత రావు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను యంత్రాల్లా చూస్తారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఆట పాటలతో కూడిన విద్యనందిస్తారన్నారు. దీనితో విద్యార్థులకు మానసికంగా విద్యా పరంగా బలంగా ఉంటుందన్నారు. జిల్లా కోశాధికారి పి.ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడటమే కాకుండా విద్యార్థులలో విద్యాభివృద్ధికి యుటియఫ్ కృషి ఎనలేనిదన్నారు.

ఈ కార్యక్రమానికి యుటియఫ్ ఈపూరు మండల అధ్యక్షులు ఎం.సురేష్ అధ్యక్షత వహించారు. ఈపూరు మండల విద్యాశాఖాధికారి హెచ్.శ్రీనివాసరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోవిందరాజులు సర్పంచ్ పుల్లమ్మ, జెడ్‌పిటిసి బందెల కన్నయ్య యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ బి.బాలకృష్ణ జిల్లా కార్యదర్శులు ప్రభాకర్, ఇ.వెంకటరెడ్డి, మండల ప్రధానకార్యదర్శి బి.భాస్కరరావు, గౌరవాధ్యక్షులు సిహెచ్. బాపయ్య, జిల్లా కౌన్సిలర్లు సిహెచ్.అజయ్‌బాబు, జి.నాగ రాజు, లింగారావు, ఎన్.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

### నిరాశపరచిన కేంద్ర బడ్జెట్ ఆదాయపు పన్ను రేట్లలో మార్పు

ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖమంత్రి పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో వేతన వర్గాలకు ప్రతిపాదించిన ఆదాయపుపన్ను రేట్లు నిరాశపరిచే విధంగా ఉందని యుటియఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఐ.వెంకటేశ్వరరావు, పి.బాబురెడ్డి తెలిపారు.

గత సంవత్సరంకన్నా మార్పులు స్వల్పంగానే వున్నాయి. మూడు లక్షల వరకు పన్ను లేకుండా మినహాయింపు 2.5 లక్షల నుండి 5 లక్షల వరకు గతంలో వున్న 10% స్లాబ్‌ను 5% తగ్గించడం మాత్రమే బడ్జెట్‌లో ప్రతిపాదించిన సానుకూల అంశాలని అన్నారు. 5 లక్షలు దాటిన వారికి పన్నులో ఎటువంటి మార్పు చేయకపోవటం విచారకరమన్నారు. సేవింగ్స్‌లో కూడా ఏ మాత్రం పెంపుదల లేక పోవడం నిరాశపరిచే అంశంగా వుందని వారు అన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సంరంభం

**శ్రీకాకుళం జిల్లా**

**సంతకవిటి :**

**ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి - అజశర్మ**



ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్ధి ఎ.అజశర్మ సంతకవిటి మండలంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలను సందర్శించి జనవరి 24న పిడిఎఫ్ తరపున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్ధిగా పోటీ చేయు చున్నానని తన అభ్యర్ధిత్వానికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయవలసి నదిగా కోరారు.

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలైన సిపిఎస్ రద్దు, సర్వీస్‌రూల్స్ సాధన,"సమాన పనికి – సమాన వేతనము" అని సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలి, కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని, డిఏ, పిఆర్‌సి బకాయిలను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుళ్ళ సీతారాంపురం, సంతకవిటి, ముదరాడ, సిరిపురం ఉన్నత పాఠశాలలు, సంతకవిటి జూనియర్ కళాశాల, గరికిపాడు, తాలాడ ప్రాథమికోన్నత పాఠశాలలను సందర్శించడం, ఉపాధ్యాయ, పాఠశాలల సమస్యలను సేకరించి పిడిఎఫ్ అభ్యర్ధిగా తనను బలపరచవలసినదిగా తద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధికి, అవసరమైన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యుటియఫ్ జిల్లా అధ్యక్షులు రెడ్డి మోహనరావు, రాజాం డివిజన్ కార్యదర్శి పక్కివాసు, జిల్లా నాయకులు నీలయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్మధరావు, ఉపాధ్యాయ సిబ్బంది, సంతకవిటి మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు డి.కృష్ణారావు, ఎ.వెంకటప్ప నాయుడు పాల్గొన్నారు.

**పాతపట్నం :**

**ఉద్యమ నాయకుడు అజశర్మను ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా గెలిపించండి**



పాతపట్నం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజా సంఘాల ఐక్యవేదిక సమావేశం జనవరి 29న యుటియఫ్ పాతపట్నం మండల శాఖ అధ్యక్షులు మద్దిల శంకరరావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి గొంటి గిరిధర్ ప్రసంగిస్తూ ఉత్తరాంధ్ర అభివృద్ధి సాధనకై 216 ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, ప్రజాసంఘాలు ప్రస్తుత ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ ఎంవిఎస్ శర్మ బలపరుస్తున్న ఎ.అజశర్మను ఉత్తరాంధ్ర గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటువేసి గెలిపించాల్సింగా పిలుపునిచ్చారు. వంధార నిర్వాసితుల పోరాటానికి సమావేశం సంఘీభావం తెలిపింది.

సమావేశంలో సిఐటియు సీనియర్ నాయకులు కె.సూరయ్య యుటియఫ్ జిల్లా కార్యదర్శి జె.చినబాబు, యుటియఫ్ పాతపట్నం నాయకులు రేగేటి ఆనందరావు ఎన్.శ్రీనివాసరావు, విశ్వేరరావు, మిళియాపుట్టి, యుటియఫ్ నాయకులు ఎంవి రమణ, లక్ష్మీనారాయణ అట్ల రవి, హరిదాస్, వివిధ మండలాల నాయకులు జగదీష్ (సిఐటియు), దాలయ్య, రెడ్డి, రామచంద్రరావు, అప్పలస్వామి తదితరులు పాల్గొన్నారు.

**నెల్లూరు జిల్లా**

**ఇందుకూరు :**



ఎమ్మెల్సీ ఎన్నికలలో యుటియఫ్ బలపరచిన ఎమ్మెల్సీ అభ్యర్ధుల విజయానికి సహకారం కోరుతూ యుటియఫ్ ప్రధానకార్యదర్శి పి.బాబురెడ్డి నెల్లూరు జిల్లా ఇందుకూరు మండలంలో ఉన్నత పాఠశాలలను సందర్శించారు. యుటియఫ్ మరియు ఫ్యాప్టో పక్షాన ఉపాధ్యాయ సమస్యలపై తాము చేస్తున్న కృషిని వివరించారు. సిపిఎస్ రద్దుకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా దేశ వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా పోరాట కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి శాసనమండలిలో ఉపాధ్యాయుల పక్షాన నిలబడి మాట్లాడే వారినే ఎన్నుకోవాలని వారు కోరారు. ప్రస్తుతం ఉపాధ్యాయులకు ఉన్న సౌకర్యాలను కాపాడుకోవ టానికి, అదనపు సౌకర్యాలు పొందడానికి ఉపాధ్యాయులు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని వారు ఉపాధ్యాయులను కోరారు. వీరితోపాటు యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ సిహెచ్.రఘునాథ్, యుటియఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి.సాయిశ్రీధర్, ఎన్.వి.కృష్ణయ్య, మండల నాయకులు ఇ.వి.నారాయణ, పి.హజరత్తయ్య, ఎవిఆర్ గిరిధర్, వివి రామప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

ఐరాల :

### ఉద్యమ నేతలను గెలిపించుకోవాలి

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమం చేపట్టిన నేతలను రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించుకోవాలని యుటియఫ్ జిల్లా అధ్యక్షులు సోమశేఖరనాయుడు పిలుపునిచ్చారు. మండలంలోని కాణి పాకం నుంచి పాలకల వరకు ఉన్న ఉన్నత, ప్రాథమికోన్నత, ప్రాథమిక పాఠశాలల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ... ఉపాధ్యాయ, పట్టభద్రుల సమస్యల పరిష్కారంలో ముందంజలో ఉన్న ఎమ్మెల్సీలు విఠపు బాలసుబ్రహ్మణ్యం యండపల్లి శ్రీనివాసులురెడ్డిని తిరిగి గెలిపించుకోవాలన్నారు.

కార్యక్రమంలో యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పి.కన్నయ్య, రమేష్‌నాయుడు, ఎస్‌టియు అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు హేమచంద్రారెడ్డి, కన్నయ్య, ఉపాధ్యాయులు సుధాకర్, చౌదరి, శ్రీరాములు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కడప జిల్లా

### ఎమ్మెల్సీగా డా॥ ఎం.గేయానంద్ గారిని గెలిపించుకుందాం



కడప-అనంతపురం-కర్నూలు పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీగా పోటీ చేయుచున్న డా॥ ఎం.గేయానంద్‌ని మళ్లీ ఎమ్మెల్సీగా గెలిపించుకుందామని కడప సిటీ బాలాజీనగర్‌లో జనవరి 17న ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజ ఓటర్లను అభ్యర్థించారు. రాయలసీమకు తాగునీరు, సాగునీరు, హైకోర్టు, రైల్వేజోన్, రాయలసీమ భాషా సంస్కృతికి తగిన గౌరవం, ప్రైవేటీకరణ విధానాలపై పోరాటం, రాయలసీమలో విద్య, వైద్య సంస్థలు ఏర్పాటు, సిపిఎస్ విధానం రద్దు, నిరుద్యోగభృతి సాధన కోసం, సమానమైన పనికి సమాన వేతనం కోసం, మహిళా ఉద్యోగినులకు 180 రోజులు ప్రసూతి సెలవుల కోసం, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడపలో స్టీలు ప్లాంటు ఏర్పాటు మొదలైన ప్రజా సమస్యల పోరాటాలకు ముందుండి నడిపించుటకు, శాసనమండలిలో ప్రభుత్వ విధానాన్ని ప్రశ్నించుటకు శాయశక్తులా కృషి చేశారని తెలియజేశారు.

యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి ఎస్‌వి సుబ్బరాజు, గౌరవాధ్య క్షులు పి.చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి కె.నరసింహారావు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వై.మస్తానయ్య, యుటియఫ్ నాయకులు కె.గంగన్న, జి.వెంకట సుబ్బయ్య, ఎస్.శివప్రసాద్, టి.మురళి, ఎస్.రఫీక్ అహమ్మద్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

### ఐ.వెంకటేశ్వరరావు జిల్లా పర్యటన



గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా డా॥ ఎం.గేయానంద్‌ని, టీచర్ ఎమ్మెల్సీ కత్తి నర్సింహారెడ్డిని గెలిపించాలని, ప్రథమ ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతూ యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు అనంత పురం జిల్లాలోని తాడిపత్రి, పెద్ద పొలమడ, యర్రగుంటపల్లి, పెద్ద పప్పూరు, యాడికి, కూడేరు, ఉరవకొండలలోని ఉన్నత పాఠశాలలు, పాలిటెక్నిక్ కాలేజి, మోడల్ స్కూలు, డిగ్రీ కాలేజిలు సందర్శించారు. వీరి వెంట యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్, జిఅల్ల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుధాకర్, రమణయ్యలు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెలవులు, హెల్త్‌కార్డు, రెండు కరువు భత్యాలు, నూతన పెన్షన్ విధానము, సిపిఎస్ మొదలగు సమస్యలపై పోరాటాలకు సిద్ధము కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటి వరకు మనము సాధించుకున్నవన్నీ పోరాటాల ద్వారానే అని, పోరాడక పోతే ఏ సమస్యలు పరిష్కారము కావని తెలిపారు. అన్ని సంఘాలు దేశ వ్యాప్తంగా ఉద్యమిస్తే దాని అంతము తప్పదని అన్నారు. ఎన్‌డిఏ, యుపిఏ ప్రభుత్వాలవల్లే ఈ సిపిఎస్ విధానము వచ్చిందని అన్నారు. ఇంకా జెఏసి, ఫ్యాప్టో పోరాటాల వల్ల హెల్త్‌కార్డ్స్, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, అక్రమ బదిలీలు మొ॥ సమస్యలను తీర్చు కున్నామని తెలిపారు.

రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ జిలాన్ మాట్లాడుతూ శాసన మండలిలో మన వాయిస్‌ను విన్పించే వారికే ఓటు వేయాలని అన్నారు. 30 సమస్యలపై ఫ్యాప్టో ధర్నాలు చేస్తున్నామని, ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు ప్రభుత్వము పన్నుతున్నదని వాటిని త్రిప్పికొట్టాలని అన్నారు.

ఎస్‌టియు రాష్ట్ర కార్యదర్శి సుధీర్‌బాబు మాట్లాడుతూ ప్రస్తుతము పోటీ చేస్తున్న గేయానంద్, నరసింహారెడ్డి చేసిన పోరాటాలు, వాళ్లకు ఓటు వేయాల్సిన ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు. ఆర్‌యుపిపి జిల్లా ప్రధానకార్యదర్శి ఎర్రిస్వామి గేయానంద్ గూర్చి, నరసింహారెడ్డి లకు ఓటు వేయాలని అభ్యర్థించారు.

పర్యటన తర్వాత తాడిపత్రి, ఉరవకొండ కార్యకర్తల సమావేశము జరిగింది. ఈ పర్యటనలో తాడిపత్రి నుంచి సూరి, చెన్నారెడ్డి, శ్రీరాములు, పెద్దన్న మరియు ఉరవకొండ నుంచి రామప్పచౌదరి, బండయ్య, గోపాల్, సిద్దన్న, ఎస్‌టియు నుంచి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గోవింద్, రామన్న పాల్గొన్నారు.

### సమస్యల పరిష్కారానికి ఉద్యమం

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే ఉద్యమానికి స్ఫూర్తి అని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి కత్తి నరసింహా రెడ్డి పేర్కొన్నారు. అనంతపురంలోని లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల్లో సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 28 యేళ్లుగా ఉపాధ్యాయ ఉద్యమాల్లో పాల్గొ నడంతో ఎలాంటి సమస్యలు ఎదుర్కొంటున్నారో తెలుసని, ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, పరిష్కారానికి చొరవ చూపుతానని ఆయన పేర్కొన్నారు.

అన్ని మేనేజ్‌మెంట్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయ వర్గాల సమస్యల పరిష్కారం కోసం నావంతు కృషి చేస్తానన్నారు. అనంతరం పలు సంఘాల నేతలు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామన్న, గోవిందు, రాష్ట్ర నాయకులు శ్రీనివాసప్రసాద్, సత్యనారాయణ గౌడ్, యుటియఫ్ నాయకులు రమణయ్య, జిలాన్, ఏపిటిఎఫ్ 1938 నాయకులు రవిచంద్ర కుమార్, ఆర్‌యుపిపి ఎర్రిస్వామి, తులసిరెడ్డి, ఎన్ఏ ఏపి నారాయణస్వామి, శిశశంకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# భవన ప్రారంభోత్సవాలు

## తూర్పుగోదావరి జిల్లా

### కోరుకొండలో నూతన భవన ప్రారంభోత్సవము



యు.టి.ఎఫ్ కోరుకొండ మండలశాఖ నూతనముగా నిర్మించిన భవనాన్ని యు.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఐ.వెంకటేశ్వరరావు జనవరి 26న ప్రారంభించారు. కార్యాలయాన్ని స్థానిక ఎమ్మెల్యే శ్రీ పెందుర్తి వెంకటేష్, కంప్యూటర్‌ను ఉభయ గోదావరి జిల్లాల ఎమ్ఎల్‌సి శ్రీ రాము సూర్యారావు ప్రారంభించారు. అనంతరం జరిగిన సభకు మండలశాఖ గౌరవాధ్యక్షులు శ్రీ కె. రమేష్‌కుమార్ అధ్యక్షత వహించగా మండలశాఖ అధ్యక్షులు భాస్కర్ ఆహ్వానం పలికారు.

యు.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఐ. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ యు.టి.ఎఫ్. రాష్ట్ర అధ్యక్షునిగా, ఎమ్.ఎల్.సి.గా అహర్నిశలు పనిచేసి ఉపాధ్యాయ ఉద్యమానికి ఎనలేని సేవలు అందించిన "కా॥ దాచూరి రామిరెడ్డి" పేరు భవనానికి పెడుతున్నట్లు ప్రకటించారు. రాజ్యాంగములో వ్రాసుకున్న "సర్వసత్తాక, సార్వభౌమాధికార, లౌకిక, ప్రజాస్వామ్య" పదాలకు విలువలేకుండా నేటి పాలకులు వ్యవహరిస్తు న్నారు. కోరుకొండ భవనం నిర్మాణాత్మకమైన చర్చలకు, కార్యక్రమా లకు, ప్రజాస్వామ్య పోరాటాలకు వేదిక కావాలని ఆకాంక్షించారు.

రాజానగరం ఎమ్.ఎల్.ఎ. శ్రీ పెందుర్తి వెంకటేష్ మాట్లాడుతూ "కోరుకొండ మండల శాఖ ఒక మంచి భవనాన్ని నిర్మించి ఉపాధ్యా యులకు అందించిదన్నారు. విద్యారంగాన్ని కాపాడుకునే పోరాటాలకు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. యు.టి.ఎఫ్. సీనియర్ నాయకులు శ్రీ జి. చిట్టిబాబు మాట్లాడుతూ గతంలో కోరుకొండ సమితి ఒక బలమైన శాఖగా, జిల్లాలో ముఖ్యమైన శాఖగా ఉండేదన్నారు. దాని వారసత్వాన్ని కోరుకొండ మండలశాఖ కొనసాగిస్తున్నదన్నారు. సంఘ కార్యకలాపా లకు, ఉద్యమ పోరాటాలకు కోరుకొండ భవనం వేదిక కావాలన్నారు. అనంతరం సీనియర్ నాయకులు పి. పుల్లయ్య, ఎ. ఇజ్రా యేల్‌రాజు, జిల్లాశాఖ బాధ్యులు పలువురు ప్రసంగించారు. మండలశాఖ ప్రధాన కార్యదర్శి కె. మోహన్ వందన సమర్పణ చేసారు.

ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్.ఎస్. ప్రసాద్, యు.టి.ఎఫ్. జిల్లాశాఖ గౌరవాధ్య క్షులు జి. ప్రభాకరవర్మ, అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.వి. రాఘవులు, టి. కామేశ్వరరావు, జిల్లా కార్యదర్శులు ఎ.షరీఫ్, ఎన్. అరుణకుమారి, టి.జి. వాషింగ్టన్, ఎమ్. విజయగౌరి, ఎస్. జ్యోతిబసు, ఎమ్.ఆర్.సి. మోహన్, ఇ.చైతన్య కిరణ్, సి.హెచ్.వి. రమణ, యు.వి. రమణ, మండల శాఖ అధ్యక్షులు శ్రీ ఎమ్. భాస్కరరావు, జనరల్ సెక్రటరీ శ్రీ టి. మోహనరావు, గౌరవాధ్యక్షులు శ్రీ కె. రమేష్‌కుమార్, యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ డైరెక్టర్ శ్రీ జి.వి. శివబాబు మరియు రాజమండ్రి డివిజన్ మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గుంటూరు జిల్లా

### భటిప్రోలులో నూతన భవన ప్రారంభోత్సవం

యుటియఫ్ భట్టిప్రోలు మండలశాఖ నిర్మించిన యుటియఫ్ భవన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జనవరి 8న జరిగింది. యుటియఫ్ పతాకాన్ని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం సీనియర్ నాయకులు ఎం.వెంకటరత్నం యుటియఫ్ భవన్ నూతన కార్యాలయమును ప్రారంభించారు. భవన ప్రారంభోత్సవ శిలా ఫలాన్ని జిల్లా కార్యదర్శి కె.సాయి ప్రసాద్ ప్రారంబించారు.

అనతంరం విద్యా సదస్సు భట్రిప్రోలు మండల అధ్యక్షులు జివి సాంబశివరావు అధ్యక్షతన జరిగింది. యుటియఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఐ.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంఘం బలోపేతం అగుటకు కార్యాలయం ఎంతగానో తోడ్పడుతుందని ఇలాంటి కార్యాలయం ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. రాష్ట్రంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలలో ఒకటైన మున్సిపల్ స్కూళ్ళలో ఇంగ్లీషు మీడియం ప్రవేశ పెట్టడం అహేతకమని, మాతృభాషను విస్మరించడం దారుణమన్నారు. సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ యుటియఫ్-ఎస్‌టిఎఫ్ఐ సహకారంతో ఢిల్లీలో భారీ ఎత్తున ధర్నా చేయడం జరిగిందని, ఉపాధ్యాయుల సమస్యల పట్ల ఐక్యంగా ఎల్లప్పుడూ ఉద్యమాలు చేస్తుందని అన్నారు. మహిళా ఉపాధ్యాయులకు కూడా ఉద్యమంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగుల, కార్మిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించడంలో, ఉద్యమాలు చేయడంలో ప్రధాన పాత్ర పోషిస్తున్నాని తెలిపారు. పిడిఎఫ్ మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ఉద్యమం లేకుండా ఏమీ సాధించలేమని, ఉపాధ్యాయుల సమస్యలకే కాకుండా అన్ని ప్రజాసంఘాల సమస్యల సాధనకై ఈ కార్యాలయం వేదికగా ఉండాలన్నారు. యుటియఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం నుండి భట్టిప్రోలు ఉద్యమాలకు పేరు పొందింది. అలాంటి ప్రాంతంలో కార్యకర్తలు కార్యాలయం నిర్మించుకోవడం ఆనందనీయం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.నాగమల్లేశ్వరరావు, ప్రధానకార్యదర్శి ఎం. హనుమంత రావు, జిల్లా ఆఫీసు బేరర్లు, మండలశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం జిల్లా

**ఉరవకొండ :**

అనంతపురం జిల్లా ఉరవకొండ నందు జనవరి 28న యుటియఫ్ ఆఫీస్‌కు సొంత కంప్యూటర్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎం.సుధాకర్ కంప్యూటర్‌ను ప్రారంభించారు. జిల్లా కార్యదర్శి రామప్ప చౌదరి, ఉరవకొండ అధ్యక్షులు సంజీవకుమార్, ప్రధానకార్యదర్శి గోపాల్, కోశాధికారి లక్ష్మీనారాయణ, విడపనకల్లు గౌరవాధ్యక్షులు బండయ్య, ప్రధానకార్యదర్శి జయరాములు, అధ్యక్షులు రఘు, కోశాధికారి శ్రీధర్, సుభాకర్, జానకిరాములు, గోపాల్, నాగరాజు, ఓబన్న, రామచంద్ర, పోతప్ప, గౌరీ శంకర్, ఇస్లాం భాషా తదితరులు పాల్గొన్నారు.

# మైనేని వర్ధంతి సభలు

## తూర్పుగోదావరి జిల్లా

### ఉద్యమాలకు చోదకశక్తి సాహిత్యం



సాహిత్యం ప్రజా ఉద్యమాలకు చోదక శక్తిగా పనిచేస్తుందని సీనియర్ జర్నలిస్టు మలసాని శ్రీనివాసరావు అన్నారు. ఐక్య ఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకుడు మైనేని వెంకటరత్నం 27వ వర్ధంతి సభ యు.టి.ఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా గౌరవాధ్యక్షులు జి.ప్రభాకర వర్మ అధ్యక్షతన జనవరి 12న కాకినాడ యుటిఎఫ్ హోమ్ నందు జరిగింది. తొలుత మైనేని చిత్రపటానికి యు.టి. ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.వి. రాఘవులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా 'సాహిత్యం–ప్రజా ఉద్యమాలపై ప్రభావం' అనే అంశంపై సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ మలసాని శ్రీనివాసరావు ప్రధానోపాన్యాసం చేశారు. సమాజం ఎలా ఉండబోతుంది అనే అంశాన్ని సాహిత్యకారులు ముందుగానే ఆలోచిస్తారని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు సాహిత్యం చోదక శక్తిగా పనిచేసిన విషయాన్ని గుర్తు చేశారు. సాహిత్యంలో ప్రజాజీవితం ప్రతిబింబించాలన్నారు. ప్రజలను చైతన్యం చేసేదిగా సాహిత్యం ఉండాలన్నారు.

అనంతరం యు.టి.ఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.సత్తిరాజు ఉపాధ్యాయ ఉద్యమానికి మైనేని చేసిన సేవలను కొనియాడారు. మైనేని వర్ధంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయులకు కవితల పోటీ నిర్వహించారు. 'పెద్ద నోట్ల రద్దు – ప్రజల ఇబ్బందులు' అనే అంశంపై నిర్వహి ంచిన పోటీలో ప్రథమ బహుమతి గోకవరం మండలం కామరాజుపేటకు చెందిన పి. హెచ్. ఎస్.ఆర్.ప్రసాద్, ద్వితీయ బహుమతి సఖినేటిపల్లి మండలం వి.వి.మెరకకు చెందిన కె.మల్లికార్జున రావు, తృతీయ బహుమతిని పెద్దాపురం మండలం చంద్రమాంపల్లికి చెందిన వి.వి.వి.ఎస్.ఎన్.మూర్తి, ప్రత్యేక బహుమతులను కాకినాడ రూరల్ ఇంద్రపాలెంకు చెందిన కాకరపర్తి దుర్గా ప్రసాద్, తాళ్లరేవు మండలం కోరంగికి చెందిన డి.కాశీ విశ్వేశ్వరిలు కైవసం చేసుకున్నారు. న్యాయనిర్ణేతలుగా ప్రముఖ సాహితీ వేత్తలు జోశ్యుల కృష్ణబాబు, బి.బాబా, సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కవిత్వాన్ని రాయడం సమాజానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. యువజన దినోత్సవం సంద ర్భంగా స్వామివివేకానంద చిత్రపటానికి డి.వై.ఎఫ్.ఐ నాయకులు పలివెల వీరబాబు పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఐక్యఉపా ధ్యాయ పత్రిక జిల్లా బాధ్యులు పి.మురళీకృష్ణ, ఐ.ప్రసాదరావు, పెన్షనర్ సంఘం నాయకులు సి. హెచ్.సత్యనారా యణ రాజు, జె.వి.వి జిల్లా ప్రధానకార్యదర్శి కెవివి తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమగోదావరి జిల్లా

### ఉపాధ్యాయులను చైతన్యపరిచిన మైనేని



యుటియఫ్ వ్యవస్థాపక నాయకులు ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రధాన సంపాదకులు, రాష్ట్ర కార్యదర్శి అమరజీవి మైనేని వెంకటరత్నం 26వ వర్ధంతి సభ స్థానిక యుటియఫ్ జిల్లా కార్యాలయం నందు జనవరి 12న జిల్లా కార్యదర్శి ఈడే శివశంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మైనేని చిత్రపటానికి యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ పుష్పమాల వేసి నివాళులు అర్పించారు. సాబ్జీ మాట్లాడుతూ ఐక్యఉపాధ్యాయ పత్రిక ప్రారంభించిన నాటి నుండి 15 సం॥లు నిరంతరాయంగా ప్రధాన సంపాదకులుగా పనిచేసి ఉపాధ్యాయ సంఘాల మాస పత్రికలలో అత్యధిక సర్క్యులేషన్ కలిగిన మాస పత్రికగా నిర్వహించడంలో మైనేని కృషి ఎనలేనిదని తెలుగు అధ్యాపకునిగా తెలుగు సాహిత్యంలో ఉన్న విశేష అనుభవంతో అనేక శీర్షికలు, ప్రభుత్వ ఉత్తర్వుల వివరణ, అవినీతి అధికారుల చరిత్రలను బోధనా నైపుణ్యాలు, ఉపాధ్యాయుల సందేహాలు నివృత్తి, సమకాలిన అంశాలు అనేకమైన తాజా వార్తలతో ఉపాధ్యాయులను చైతన్య పరిచి వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేసారని తెలిపారు. మైనేని పత్రికా సంపాదకునిగా పనిచేస్తూనే తుది శ్వాస విడిచారని తెలిపారు. మైనేని జీవితం నేటి తరం ఉపాధ్యాయులకు అనుసరణీయం అని అన్నారు. సభలో యుటియఫ్ జిల్లా ఆడిట్ కన్వీనర్ జివి సూరపరాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు నంబూరి రాంబాబు, జి.సాయి శ్రీనివాస్, బి.మోహనరావు, కె.వి అప్పారావు, ఈ.శేఖర్ బాబు తదితరులు మాట్లాడారు.

## అనంతపురం జిల్లా

### ఉపాధ్యాయ ఉద్యమంలో మరుపురాని మనిషి మైనేని

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలకు అద్దంపడుతూ, ఉపాధ్యాయ ఉద్యమానికి పదునుపెట్టేలా ఐక్యఉపాధ్యాయ పత్రికను విద్యావిషయక మాసపత్రికల్లో సాటిలేని మేటి పత్రికగా తీర్చిదిద్దిన వ్యక్తి మేనేని వెంకట రత్నం అని యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.మహమ్మద్‌జిలాన్ అన్నారు.

మైనేని వర్ధంతి సందర్భంగా జనవరి 12న యుటియఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో వర్ధంతి సభ జరిగింది. రాష్ట్ర కార్యదర్శి జిలాన్ మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమంలో అలుపెరగని యోధుడిగా సాహితీవేత్తగా, క్రీడాకారుడిగా, కళాకారుడిగా, పత్రికా సంపాదకుడిగా జీవితం చరమాంకము వరకు సర్వస్వము త్యాగము చేసిన ధన్యజీవి మైనేని అని ఆయన సేవలను కొనియాడారు.

జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు సుధాకర్, రమణయ్యలు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ ఉద్యమ శిక్షణా తరగతులకు నోట్స్ తయారు చేసి, బోధించి రాష్ట్ర వ్యాప్తంగా కార్యకర్తలను, నాయకులను తయారు చేసిన ఘనాపాటి మైనేని అని, ఆయన చూపిన మార్గంలో యుటియఫ్ నడవడం వల్లనే రాష్ట్రంలో అతిపెద్ద సంఘంగా యుటియఫ్ ఎదిగిందని, రాబోవు కాలంలో ఉపాధ్యాయులంతా ఐక్యంగా, సంఘటిత శక్తిగా ఉద్యమించిన నాడే మన హక్కులు, సౌకర్యాలు మిగులుతాయని తెలియజేశారు.

జిల్లా గౌరవాధ్యక్షులు సికె నాగేంద్రబాబు మాట్లాడుతూ తన రచనలతో ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ, ఉపాధ్యాయులను ఆలోచించేటట్లుగా, పత్రికలో గుసగుసలు శీర్షికన అవినీతి అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తించిన వ్యక్తి మైనేని అని ఆయన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రంలో జిల్లా కార్యదర్శి కోటేశ్వరప్ప ప్రసంగించారు. జిల్లా కోశాధికారి జయచంద్రారెడ్డి, కార్యదర్శులు ఈశ్వరయ్య, రూత్, ఆడిట్ కన్వీనర్ సాయినాథ్‌బాబు, నాయకులు నాగేంద్ర, నల్లప్ప, కిష్టప్ప, ఓబులేసు తదితరులు పాల్గొని మైనేనికి నివాళులర్పించారు.

## శాలంటి చాంబర్లైన్ మృతికి సంతాపం

యుటియఫ్ సీనియర్ నాయకులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు శాలంటి చాంబర్లైన్ జనవరి 17న మరణించారు. కృష్ణా జిల్లా కలిదిండి మండలం గుర్వాయి పాలెం హరిజన వాడలో



శాలంటి మనోహరం, సుందరమ్మల ద్వితీయ పుత్రునిగా 1941న జన్మించారు. ఉపాధ్యాయునిగా చాంబర్లైన్ తన స్వగ్రామం గుర్వాయిపాలెం పాఠశాల లోనే చేరారు. ఆయన గుర్వాయి పాలెంతో పాటుగా కాళ్ళపాలెం, మట్టగుంట, అమరావతిలలో 36 సం॥లు పాటు ఉపాధ్యాయునిగా పని చేశారు. 1999లో ఉపాధ్యాయ వృత్తి నుండి రిటైరైన చాంబర్లైన్ తన స్వగ్రామంలోనే ఉండే వారు. ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పాటులో చాంబర్లైన్ కీలక పాత్ర పోషించారు. కైకలూరు సమితిలో యుటియఫ్ వ్యవస్థాపకుల్లో చాంబర్లైన్ ఒకరు. పిడి విక్టర్, కథాచారి, పిడితల అబ్రహాం తదితర ఉపాధ్యాయులతో కలిసి యుటియఫ్ అభివృద్ధికి విశేష సేవలందించారు. వీరికి నలుగురు కుమారు. శాలంటి మనోహర్‌కుమార్ తండ్రి బాటలోనే నడుస్తూ ఎంఎస్సీ, బిఇడి పూర్తిచేసి వెన్ననపూడి ఉన్నత పాఠశాలలో, మూడో కుమారుడు శాలంటి ప్రసాద్ మనోహర్ కుమార్, ఎంఎ, బిఇడి చేసి జడ్‌పిహెచ్‌ఎస్ నున్నలో ఉపాధ్యా యులుగా విధులు నిర్వర్తిస్తున్నారు. మనోహర్‌కుమార్ ప్రస్తుతం ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కృష్ణా జిల్లా అధ్యక్షులుగా తన సేవలను అందిస్తున్నారు. చాంబర్లైన మృతికి యుటియఫ్ కలిదిండి మండలశాఖ కృష్ణా జిల్లా శాఖ సంతాపం తెలిపింది.

## అమరజీవి ఎస్ఆర్ పోలిశెట్టికి ఘనమైన నివాళి



**భీమవరం :** యుటియఫ్ వ్యవస్థాపక నాయకులు, పశ్చిమగోదావరి జిల్లాలో యుటియఫ్ ఒక బలమైన సంఘంగా ఎదగడానికి ఎనలేని కృషి చేసిన అమరజీవి ఎస్ఆర్ పోలిశెట్టి 16వ వర్ధంతి భీమవరం డివిజన్‌లోని యుటియఫ్ శాఖల ఆధ్వర్యంలో స్థానిక యుటియఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎంఎ విజయకుమార్ అధ్యక్షతన జనవరి 6న జరిగింది. యుటియఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి బి.గోపీమూర్తి మాట్లాడుతూ గత తరం నాయకులు చేసిన త్యాగాల ఫలితంగానే నేటి ఉపాధ్యాయుల ఆర్థిక, సామాజిక స్థితిగతులు మెరుగుపడ్డాయని, వారి ఆశయాల సాధనకోసం కృషి చేయాలన్నారు. భీమవరం డివిజన్ పెన్షనర్స్ సంఘం అధ్యక్షులు జేమ్స్ మాట్లాడుతూ పోలిశెట్టి కుమారునికి ఆదర్శ వివాహం చేసి సమాజ సంస్కర్తగా నిలిచారన్నారు. జిల్లా కార్యదర్శి సిహెచ్.పట్టాభి రామయ్య మాట్లాడుతూ పోలిశెట్టి యుటియఫ్ అభివృద్ధికే కాకుండా సామాజిక స్పృహతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, పేద, మధ్య తరగతి ప్రజల ప్రగతికి తోడ్పడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.సీతారామరాజు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు పి.శ్రీనివాసరాజు, మండల నాయకులు సాయిరాం, సురేష్, రవికుమార్ రాజు, వామనమయూర్తి, బుచ్చిరాజు, శ్యామ్రావు, బ్రహ్మాజీ, గోపీనాథ్, సూర్యనారాయణ, భానుమహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కంబాల సత్యనారాయణ మృతికి సంతాపం

పశ్చిమగోదావరి జిల్లా కొయ్యలగూడెం మండల ప్రధానకార్యదర్శి కంబాల సత్య నారాయణ (48) ఫిబ్రవరి 5న ఆదివారం



అనారోగ్యంతో రాజమండ్రి ఆసుపత్రిలో మరణించారు. కంబాల సత్య నారాయణ 1997వ సం॥ ఎస్.జి.టి.గా ఉపాధ్యాయ వృత్తిలో చేరారు. 10 సంవత్సరాల నుండి మండల స్థాయి ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. స్వగ్రామం కొయ్యల గూడెం మండలం చొప్పరామన్నగూడెం పాఠశాలలోనే పనిచేస్తూ ఆదివారం మరణించారు. కంబాల సత్యనారాయణ మృత దేహాన్ని ఉపాధ్యాయ ఎం.ఎల్.సి శ్రీ రాము సూర్యారావు, యుటియఫ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ సాబ్జీ, జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.జయకర్, బి.గోపీమూర్తి, కోశాధికారి వి.కనక దుర్గ, జిల్లా కార్యదర్శులు ఎం.వి శ్యాంబాబు, ఆకుమర్తి విక్టర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.వి నరసింహారావు, జిల్లా ఆడిట్ కన్వీనర్ జివి సూరపరాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఫిబ్రవరి 6న ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. అనంతరం యుటియఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు.

# సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

## విజయనగరం జిల్లా

### ఉపాధ్యాయినుల స్ఫూర్తిప్రదాయిని సావిత్రిబాయిపూలే



విజయనగరం జిల్లాలో జిల్లా వ్యాప్తంగా 32 మండల కేంద్రాలలో 6 హైస్కూల్సులో సావిత్రిబాయిపూలే జయంతి సదస్సులు నిర్వహించారు. రాష్ట్ర, జిల్లా, మండల నాయకత్వాలు పాల్గొన్నారు. దాదాపు అన్ని మండల కేంద్రాలలో జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యా శాఖాధికారులు, జిల్లా ఎఎంఓలు పాల్గొని ప్రసంగించారు.

5 మండలాలైన రామభద్రపురం, సాలూరు, బొబ్బిలి, పార్వతీపురంలో టీచర్లకు వ్యాచసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యా కమీషన్‌ను బ్రిటిష్ ప్రభుత్వంతో వేయించడంలో, సాంఘిక దురాచారాలను ఎదుర్కోవడంలో, రచయితగా, సామాజిక కార్యకర్తగా విప్లవాత్మక సందేశాన్ని నాటి సమాజానికి అందించిందని, ఆమె ఆశించిన ఆశయాలను ఆచరణలో నిరూపించడమే నిజమైన నివాళులని రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జి.నిర్మల, జి.పార్వతి, టి.నిర్మల, మాధవీలత, జైనాబీ, శ్రీదేవి, రాధాభవానీ, సుగుణ, రాజామణి, లీల, ఇ.దేవి, జ్యోతి, గీత, ఉదయ్‌కుమారి, వెంకటలక్ష్మి, జిల్లా, రాష్ట్ర నాయకులు డి.రాము, ఎ.శివవర్మ, కె.శ్రీనివాస్, కె.శేషగిరి, ఎస్.మురళీమోహన్, జి.వెంకటరావు, రమేష్ పట్నాయక్, పి.మధు, పి.లక్ష్మణ్, ఎం.కృష్ణారావు, సత్యశ్రీనివాస్, ఎం.అప్పలనాయుడు, వై.స్వామి నాయుడు, టి.రమేష్, ఎన్.శ్రీరాములు, నాగరాజులు పాల్గొని మాట్లాడారు.

## తూర్పుగోదావరి జిల్లా

### ఆదర్శనీయ మహిళ సావిత్రీబాయి పూలే




తూర్పుగోదావరి జిల్లాశాఖ ఆధ్వర్యంలో తుని పట్టణంలో సావిత్రిబాయిపూలే జయంతి జిల్లా కార్యదర్శి శ్రీమతి ఎమ్. విజయగౌరి అధ్యక్షతన జనవరి 8న జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న న్యాయమూర్తి ఆర్.శాంతిశ్రీ మాట్లాడుతూ దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయినిగా సావిత్రిబాయి పూలే ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆమె స్ఫూర్తినిపొంది మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలన్నారు. జిల్లా సహాధ్యక్షురాలు ఎన్. అరుణకుమారి "సమసమాజ స్థాపన- మహిళా ఉపాధ్యాయుల పాత్ర" అనే అంశంపై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో యు.టి.ఎఫ్. జిల్లా బాధ్యులు జి. అప్పల నాయుడు, ఆర్.వి.రమణ మూర్తి, వి.సోనీ, రాష్ట్ర కౌన్సిలర్లు ఇ.శ్రీమణి, ఎన్.వి.రత్న కుమారి, ఎస్.సరోజిని దేవి, కె.ఎన్.సుధా రాణి, తుని పట్టణ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లలితమ్మ, రేవతి, అమ్మతల్లి తదితరులు పాల్గొన్నారు.

**మామిడికుదురు :**

### మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రీబాయిపూలే




జనవరి 4న సావిత్రీబాయిపూలే జయంతి ఉత్సవం మండల విద్యావనరుల కేంద్రంలో ఎన్.నాగదేవి అధ్యక్షతన జరిగింది. ఎం.భ్రరాంబ సావిత్రీ బాయిపూలే చిత్రపటానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఎన్.వరలక్ష్మి 'మానవత్వం పరిమళించే మంచి మనసుకు వందన", ఎం.భ్రమరాంబ "మానవజాతి మనుగడకు ప్రాణం పోసింది మగువ" గేయాలను ఆలాపిస్తూ సావిత్రిబాయి ఆశయాలను వివరించారు.

ప్రధానవక్తగా విచ్చేసిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మోకా ప్రకాష్ మాట్లాడుతూ క్రీస్తుపూర్వం నుంచి సావిత్రీబాయిపూలే కాలం వరకు భారతి జాతి ఔన్నత్యాన్ని, ఆ కాలంలో స్త్రీల మనుగడపై వచ్చిన మార్పులను వివరిస్తూ సామాజిక అననుకూల పరిస్థితులను ఎదుర్కొని మహిళా చైతన్యానికి అందించిన సేవలను, సాధించిన విజయాలను వివరిస్తూ నేటి తరానికి సావిత్రీబాయి ఆదర్శ జీవితాన్ని అందించారని కొనియాడుతూ నివాళులర్పించారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖాధికారి పివివి సత్యనారాయణ మాట్లాడుతూ సావిత్రీబాయిపూలే ఆదర్శాలను ముందుకు తీసుకెళ్ళటంలో మహిళా ఉపాధ్యాయుల పాత్ర పోషించాలన్నారు. కె. సత్యనారాయణ మాట్లాడుతూ సామాజిక రుగ్మతలు రూపుమాపటంలో సావిత్రీబాయిపూలే త్యాగాలను వివరించారు. వై.నాగేశ్వరరావు సావిత్రిబాయి త్యాగాలు నేటితరానికి దిక్సూచి అన్నారు.

ఆర్.నాగేశ్వరరావు మాటల్లో సావిత్రీబాయి త్యాగాలు, జ్యోతిరావు పూలే అందించిన సహకారం, సాహుమహరాజ్ మార్గదర్శకత్వం, డా॥ బిఆర్ అంబేద్కర్‌పై పూలే ప్రభావం భారతరాజ్యాంగం రచనలో అంబేద్కర్ ఆశయ సాధన గురించి వివరించారు.

సావిత్రిబాయిపూలే జయంతిని పురస్కరించుకొని సీనియర్ ఉపాధ్యాయిని ఎం.సరోజను మహిళా ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎవి శ్యామలావతి, బిహెచ్ భువనేశ్వరి, పివి రమాదేవి, ఎల్.కుసుమాదేవి, కెఎస్‌వి లక్ష్మి, కె.అరుణజ్యోతి, ఆర్ఎస్ఆర్ చెల్లమ్మ, సిహెచ్.కేశవరావు, ఎ.కొండయ్య, ఎం.శ్రీధర్, బి.పెద్దిరాజు, జి.మురళీ కృష్ణ, బిఎస్‌విఎస్ఎన్ ప్రసాద్, అలీనఖిలతో పాటు 45మంది హాజరైన ఈ సమావేశానికి ప్రధానకార్యదర్శి కె.శ్రీనివాసు ఆహ్వానం, వందన సమర్పణ చేశారు.

## పశ్చిమగోదావరి జిల్లా

**తణుకు :**

### ఘనంగా నిర్వహించిన సావిత్రిబాయిపూలే జయంతి

తణుకు యుటియఫ్ మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొమరవరంనందు ఈ సమావేశమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని శారదాజ్యోత్స్న అధ్యక్షత వహించగా, మండల మహిళ సహాధ్యక్షురాలు కె.మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని సందేశం ఇచ్చారు. సావిత్రీబాయిపూలే స్త్రీల మీద ఎన్ని ఆంక్షలు వున్నప్పటికి భర్త ప్రోత్సహంతో విద్యానభ్యసించటమే కాకుండా సమాజంలోని మూఢనమ్మకాల మీద పోరాటం, స్త్రీ విద్య కొరకు పాటు పడిందన్నారు. కాంప్లెక్స్ స్థాయిలోని అధ్యక్ష కార్యదర్శులు బి.రమాదేవి, టి.కుమారి, పి.అశ్వని కుమారి, ఎం. సూర్యకుమారి, ఎన్.అమ్మాజీ, వి.నిర్మల, కె.వరలక్ష్మి, ఎంవిఎస్ మాలతి సుమారుగా 60మంది మహిళలు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రచురణల కమిటీ మెంబర్ టిజె జయకుమార్, మండల కమిటీ బి.శ్రీనివాసరావు, ఎస్.గోకుల్‌కృష్ణ, ఎం.దేవదత్తం తదితరులు పాల్గొన్నారు.

**విఆర్ పురం :**



యుటియఫ్ విఆర్ పురం మండల కమిటీ ఆధ్వర్యంలో సావిత్రీ బాయిపూలే జయంతి వేడుకలు జనవరి 7న జరిగాయి. కార్యక్రమానికి ముందుగా మహిళా ఉపాధ్యాయులు సావిత్రీబాయిపూలే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కేఆర్ శాంతి పాప, సిహెచ్ శాంత కుమారిల అధ్యక్షతన సమావేశం మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో సమావేశం జరిగింది. రాష్ట్ర కౌన్సిలర్ యం.కవిత మాట్లాడుతూ నాడు ఉన్న స్త్రీ విద్య వ్యతిరేక విధానాలపై పోరాడాలని అనేక రూపాల్లో స్త్రీలను చైతన్యవంతం చేశారని గుర్తు చేశారు. ఎంపిపి కారం శిరమయ్య మాట్లాడుతూ నేటి మహిళా ఉపాధ్యాయులు సావిత్రీ బాయిపూలేని ఆదర్శకంగా తీసుకుని, బాలికల విద్య అభివృద్ధి చెందుటకు కృషి చేయాలని సూచించారు. దేశంలో అనేక ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యామని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సి. సింధూరి, తులసి, ఉమ, వీరవేణి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, అమ్మాజి, ఎస్.లక్ష్మి, అనురాధ, నాగమణి, శృతి, ఉషా, శశి, పింకీ తదితరులు హాజరయ్యారు. యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాజారావు, నాగేశ్వరరావు, రామకృష్ణ, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చిత్తూరు జిల్లా

**యాదమరి :**

### ఘనంగా సావిత్రీబాయిపూలే జయంతి ఉత్సవం



యాదమరి మండలం చిత్తూరు జిల్లాలో యుటియఫ్ శాఖ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే జయంతి జనవరి 3న ఘనంగా నిర్వహించడం జరిగింది. యుటియఫ్ జిల్లా కార్యదర్శి కనకాచారి, పద్మరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు ధనంజయరాజు, అధ్యక్షులు శివప్రసాద్, ఉపాధ్యక్షులు హిమబిందు, శేఖర్, కార్యదర్శి గోవిందస్వామి, నాయకులు మూర్తి, మణి, తులసి, ముని, ప్రభాకర్, ఆనంద్, విజయ ప్రభాదేవి, పాండియా, రెడ్డి, వాణి, సురేష్, మోహన్, షణ్మగం, వై.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## యుటియఫ్ కృషితో నూతన పాఠశాల ప్రారంభం



యుటియఫ్ గత 8 నెలలుగా చేసిన కృషి ఫలితంగా విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం గిరిజన గ్రామం బట్టివలసలో జిపిఎస్ పాఠశాలను మంజూరై జనవరి 9వ తేదీన తిరిగి ప్రారంభం అయింది. విద్యా వికాస ఉద్యమంలో భాగంగా 3 గిరిజన గ్రామాల్లో చేసిన సర్వేను ఆధారం చేసుకుని అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ఆ గ్రామ ప్రజలతో సమావేశాలు జరిపి, ఐటిడిఏ అధికారితో ప్రాతినిధ్యాలు చేసిన ఫలితంగా 23మంది బడిఈడు పిల్లలు ఉండటంతో పాఠశాలను ప్రారంభించారు. పాఠశాల ప్రారంభం అయిన వెంటనే యుటియఫ్ దత్తత తీసుకుంది. అదే రోజు విద్యార్థులకు అవసరం అయిన నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలు, కాపీరైటింగ్ పుస్తకాలను అందజేసింది. ప్రస్తుతం ఒక పూరి పాకలో పాఠశాల నిర్వహణ జరుగుతుంది. బోధన కూడా ఐటిడిఏ సిఆర్‌టితో జరుగుతుంది. ఇప్పటికే యుటియఫ్ శాశ్వత భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని పిఓకి ప్రాతినిధ్యం చేసింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు కె.విజయగౌరి, జిల్లా కార్యదర్శి వి.ప్రసన్న కుమార్, బొబ్బిలి మండల, పట్టణ నాయకులు కె.రామకృష్ణ, కె.సత్యనారాయణ, ఎం.రాధాకృష్ణలు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయాలి

కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జనవరి 21న విజయవాడ ధర్నా చౌక్‌లో ఏపిసిపిఎస్ ఉద్యోగ సంఘం పిలుపుమేరకు జరిగిన నిరాహారదీక్షకు యుటియఫ్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాల్గొని మద్దతు తెలియజేశారు. వామపక్ష పార్టీల మినహా కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ జాతీయ, ప్రాంతీయ పార్టీలన్నీ పిఎఫ్ఆర్‌డిఏ చట్టానికి మద్దతు పలికాయన్నారు. ప్రస్తుతం త్రిపుర, బెంగాల్ ప్రభుత్వాలు పాత పెన్షన్ కొనసాగించడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం దీన్ని ఆదర్శంగా తీసుకోవాలని, కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, ఉపాధ్యాయులు ఐక్యంగా కొత్త పెన్షన్ రద్దు అయ్యేవరకు పోరాడాలని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు దీక్షా శిబిరానికి హాజరయి పిడిఎఫ్ తరపున తమ మద్దతును ప్రకటించి శాసనమండలిలో తమవంతు కృషి చేస్తామని చెప్పారు.

## SMS Alert

**చందాదారులకు విజ్ఞప్తి :** ఐక్యఉపాధ్యాయ పత్రిక చందాదారులుగా వున్న వారు మీ చందా నంబర్, పేరు, జిల్లా, ఫోన్ నెంబర్ పోస్టుకార్డు / ఇ-మెయిల్ ద్వారా పంపగలరు. ప్రతి నెల పత్రిక 11,12 తేదీలలో పోస్టు అవుతుంది. వెంటనే మీకు మెసేజ్ ఆటో జనరేట్ అయి మీ మొబైల్‌కి మెసేజ్ వస్తుంది. పైన తెలిపిన వివరాలతో పాటు ఒక సంవత్సరం / 5 సం॥ / 10 సం॥ / ఏజెన్సీ ఏదనే వివరం కూడా తెలుపగలరు.

– సంపాదకవర్గం

### ఐక్య ఉపాధ్యాయ పత్రిక చందా రేట్లు

| | | |
|---|---|---|
| **విడి పత్రిక** | - | ₹ 15.00 |
| **సంవత్సరం చందా** | - | ₹ 150.00 |
| **అర్ధ దశాబ్ది (5 సం॥లు)** | - | ₹ 650.00 |
| **దశాబ్ది చందా (10 సం॥లు)** | - | ₹ 1250.00 |

### ఐక్య ఉపాధ్యాయలో ప్రకటనల రేట్లు

| | | |
|---|---|---|
| **4వ కవర్ పేజీ (కలర్)** | - | ₹ 30,000 |
| **2వ కవర్ పేజీ (కలర్)** | - | ₹ 20,000 |
| **3వ కవర్ పేజీ (కలర్)** | - | ₹ 20,000 |
| **లోపలి పేజీ (బ్లాక్ & వైట్)** | - | ₹ 10,000 |
| **లోపలి పేజీ (బ్లాక్ & వైట్)ఆప్షనల్** | - | ₹ 11,000 |

## ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్

**కరువుభత్యం పట్టిక, జిఓ నం.16; తేది.03.02.2017**

| వేతన స్కేళ్లు | డిఏ 18.34% | నూతన డిఏ 15.196% | తేడా 3.144% | వేతన స్కేళ్లు | డిఏ 18.34% | నూతన డిఏ 15.196% | తేడా 3.144% |
|---|---|---|---|---|---|---|---|
| 14170 | 2599 | 2153 | 446 | 41380 | 7589 | 6288 | 1301 |
| 14600 | 2678 | 2219 | 459 | 42490 | 7793 | 6457 | 1336 |
| 15030 | 2757 | 2284 | 473 | 43680 | 8011 | 6638 | 1373 |
| 15460 | 2835 | 2349 | 486 | 44870 | 8229 | 6818 | 1411 |
| 15930 | 2922 | 2421 | 501 | 46060 | 8447 | 6999 | 1448 |
| 16400 | 3008 | 2492 | 516 | 47330 | 8680 | 7192 | 1488 |
| 16870 | 3094 | 2564 | 530 | 48600 | 8913 | 7385 | 1528 |
| 17380 | 3187 | 2641 | 546 | 49870 | 9146 | 7578 | 1568 |
| 17890 | 3281 | 2719 | 562 | 51230 | 9396 | 7785 | 1611 |
| 18400 | 3375 | 2796 | 578 | 52590 | 9645 | 7992 | 1653 |
| 18950 | 3475 | 2880 | 596 | 53950 | 9894 | 8198 | 1696 |
| 19500 | 3576 | 2963 | 613 | 55410 | 10162 | 8420 | 1742 |
| 20050 | 3677 | 3047 | 630 | 56870 | 10430 | 8642 | 1788 |
| 20640 | 3785 | 3136 | 649 | 58330 | 10698 | 8864 | 1834 |
| 21230 | 3894 | 3226 | 667 | 59890 | 10984 | 9101 | 1883 |
| 21820 | 4002 | 3316 | 686 | 61450 | 11270 | 9338 | 1932 |
| 22460 | 4119 | 3413 | 706 | 63010 | 11556 | 9575 | 1981 |
| 23100 | 4237 | 3510 | 726 | 64670 | 11860 | 9827 | 2033 |
| 23740 | 4354 | 3608 | 746 | 66330 | 12165 | 10080 | 2085 |
| 24440 | 4482 | 3714 | 768 | 67990 | 12469 | 10332 | 2138 |
| 25140 | 4611 | 3820 | 790 | 69750 | 12792 | 10599 | 2193 |
| 25840 | 4739 | 3927 | 812 | 71510 | 13115 | 10867 | 2248 |
| 26600 | 4878 | 4042 | 836 | 73270 | 13438 | 11134 | 2304 |
| 27360 | 5018 | 4158 | 860 | 75150 | 13783 | 11420 | 2363 |
| 28120 | 5157 | 4273 | 884 | 77030 | 14127 | 11705 | 2422 |
| 28940 | 5308 | 4398 | 910 | 78910 | 14472 | 11991 | 2481 |
| 29760 | 5458 | 4522 | 936 | 80930 | 14843 | 12298 | 2544 |
| 30580 | 5608 | 4647 | 961 | 82950 | 15213 | 12605 | 2608 |
| 31460 | 5770 | 4781 | 989 | 84970 | 15583 | 12912 | 2671 |
| 32340 | 5931 | 4914 | 1017 | 87130 | 15980 | 13240 | 2739 |
| 33220 | 6093 | 5048 | 1044 | 89290 | 16376 | 13569 | 2807 |
| 34170 | 6267 | 5192 | 1074 | 91450 | 16772 | 13897 | 2875 |
| 35120 | 6441 | 5337 | 1104 | 93780 | 17199 | 14251 | 2948 |
| 36070 | 6615 | 5481 | 1134 | 96110 | 17627 | 14605 | 3022 |
| 37100 | 6804 | 5638 | 1166 | 98440 | 18054 | 14959 | 3095 |
| 38130 | 6993 | 5794 | 1199 | 100770 | 18481 | 15313 | 3168 |
| 39160 | 7182 | 5951 | 1231 | 103290 | 18943 | 15696 | 3247 |
| 40270 | 7386 | 6119 | 1266 | 105810 | 19406 | 16079 | 3327 |
| 38130 | 6993 | 5794 | 1199 | 108330 | 19868 | 16462 | 3406 |
| 39160 | 7182 | 5951 | 1231 | 110850 | 20330 | 16845 | 3485 |
| 40270 | 7386 | 6119 | 1266 | | | | |

# ప్రభుత్వ ఉత్తర్వులు

1. ఎయిడెడ్ విద్యా సంస్థలకు 4వ క్వార్టర్ నిధుల విడుదల
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.500/ఎ.III/ 2016-17,తేది.02.01.2017.**
2. ఎయిడెడ్ పోస్టుల భర్తీకి ఉత్తర్వులు
**పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు మెమో నం.18836/ ఎస్ఇపిఎస్/ ఎ1/2005; తేది.04.01.2017.**
3. అప్‌గ్రేడ్ చేసిన పండిత పోస్టులను కేటాయించిన పాఠశాలల జాబితా
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ప్రొసీడింగ్స్ ఆర్‌సి నం.882/ (డి1-4) ఇఎస్‌టిటి./IV/2011, తేది.20. 01.2017**
4. గ్రూప్ ఇన్సూరెన్స్ లెక్కింపు పట్టికలు
**జిఓ ఎంఎస్ నం.13 ఆర్థిక; తేది.24.01.2017**
5. సిపిఎస్ చందాదారులకు సౌకర్యాలపై అవగాహన కల్పిం చాలని ట్రెజరీ అధికారులకు ఆదేశాలు
**ఖజానా శాఖ సంచాలకుల వారి ఉత్తర్వులు సర్క్యులర్ మెమో నం.డి4/13188/2013; తేది.30.01.2017**
6. మండల విద్యాధికారుల పోస్టుకు ప్రత్యేక సర్వీస్ రూల్స్
**జిఓ ఎంఎస్ నం.10 విద్య; తేది.30.01.2017**
7. మండల విద్యాశాఖాధికారి (అర్బన్ మండలం) పోస్టుకు ప్రత్యేక సర్వీస్ రూల్స్
**జిఓ ఎంఎస్ నం.11; తేది.30.01.2017**
8. పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణకు నిధుల కేటాయింపు
**జిఓ ఎంఎస్ నం.17 విద్య; తేది.31.01.2017**
9. ఏపిజిఎల్ఐ రుణాల మంజూరు కొరకు నిధులు విడుదల
**జిఓ ఆర్‌టి నం.199 ఆర్థిక; తేది.31.01.2017**
10. మండల విద్యాశాఖాధికారుల పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని ఉత్తర్వు
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వు ఆర్‌సి నం.103/ ఇఎస్‌టిటి.2-1/2017; తేది.31.01. 2017.**
11. మెడికల్ రీయింబర్స్‌మెంట్ బిల్లులు ఆన్‌లైన్‌లోనే పంపించాలి.
**పాఠశాల విద్యాశాఖ కమీషనర్ ఉత్తర్వులు ఆర్‌సి నం. 222/ ఎంబి-3/ఆన్‌లైన్/2015; తేది.31.01.2017.**
12. ఎయిడెడ్ పాఠశాలలో ఉపాధ్యాయుల పదోన్నతులు / రేషనలైజేషన్‌పై డిఎస్ఇ రిపోర్టు కోరుట
**పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు మెమో నం.19375/ పిఎస్/ ఎ1/2012; తేది.01.02.2017.**
13. ఎయిడెడ్ సిబ్బందికి 010 పద్దు ద్వారా జీతాల చెల్లింపుకు వివరాలు కోరుట
**పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వు మెమో నం.440/ఎIII/ 2016; తేది.01.02.2017**
14. మున్సిపల్ ఉపాధ్యాయుల సెలవుల మంజూరు అధి కారం బదలాయింపు ఉత్తర్వు
**మున్సిపల్ శాఖ మెమో నం.456339/డి1/2017; తేది. 02.02.2017.**
15. ఉద్యోగులకు 01.01.2016 నుండి కరువు భత్యం ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.16 ఆర్థిక; తేది.03.02.2017**
16. పింఛనుదారులకు 01.01.2016 నుండి కరువు భత్యం ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.17 ఆర్థిక; తేది.03.02.2017**
17. మండల విద్యాశాఖాధికారుల పోస్టుల భర్తీ కౌన్సిలింగ్ వాయిదా ఉత్తర్వు
**ఆర్‌సి నం.103/ఇఎస్‌టిటి-2/1/2017; తేది.04.02. 2017.**
18. ఏపిఎస్ఇఎస్ఎస్-ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ పోస్టులకు సవరణ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.14 పాఠశాల విద్య; తేది.05.02.2017**
19. ఏపిఎస్ఇఎస్ఎస్-జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల ఉపాధ్యాయ పోస్టుల నిబంధనలకు సవరణ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.15 పాఠశాల విద్య; తేది.05.02.2017**
20. ఏపిఎస్ఇఎస్ఎస్-మండల విద్యాశాఖాధికారి (రెవెన్యూ మండల్) నిబంధనలకు సవరణ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.16 పాఠశాల విద్య; తేది.06.02.2017**
21. ఏపిఎస్ఇఎస్ఎస్-మండల విద్యాశాఖాధికారి, రెవెన్యూ మండల్ అర్బన్ - నిబంధనలకు సవరణ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.17 పాఠశాల విద్య; తేది.06.02.2017**
22. మున్సిపల్ పాఠశాలల్లో భాషా పండితులు, పిఇటి పోస్టుల అప్‌గ్రేడేషన్ ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.18 ఆర్థిక; తేది.06.02.2017**
23. మున్సిపల్ ప్రధానోపాధ్యాయులకు గెజిటెడ్ హోదా ఉత్తర్వు
**జిఓ ఎంఎస్ నం.54 మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్; తేది.06.02.2017**
24. మండల విద్యాశాఖాధికారి, రెవెన్యూ మండల మరియు అర్బన్ పోస్టుల నిబంధనలకు - క్లారిఫికేషన్ ఉత్తర్వు
**మెమో నం.72202/2015; తేది.06.02.2017.**

## పాఠకులకు గమనిక

తెలుగు మాస పత్రికలలో ఇంగ్లీషులో ప్రభుత్వ ఉత్తర్వులు, ఇంగ్లీషులో వ్యాసాలు వంటివి ప్రచురించ రాదని ఇటీవల పోస్టల్ శాఖ వారు అభ్యంతరం తెలిపారు. అందువలన ప్రభుత్వ ఉత్తర్వుల నంబరు, వివరాలు మాత్రమే ప్రచురించడం జరుగు తున్నది. ప్రభుత్వ ఉత్తర్వులు యధావిధిగా ప్రచురించ డానికి పోస్టల్ డిపార్టుమెంట్ వారికి, రిజిస్ట్రార్ ఆఫ్ న్యూస్ పేపర్స్ వారికి ప్రతిపాదనలు పంపడం జరిగింది. పోస్టల్ పర్మిషన్ కొరకు కృషి చేయడం జరుగుతున్నది. అసౌకర్యానికి చింతిస్తున్నాం. – సంపాదకవర్గం